

సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

సంపుటి 10 | సంచిక 291

ఆదివారం | 20 ఆగస్టు 2017 | విజయవాడ

| పేజీలు 12+12+16 | వెల: రూ. 6.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళ, తిథి : చతుర్దశి రా. 1.59, నక్షత్రం : పుష్యమి సా. 6.01, వర్జ్యం లేదు
రాహుకాలం: సా. 4.30 నుంచి 6.00 వరకు; దుర్ముహూర్తం: సా. 4.47 నుంచి 5.38 వరకు సూర్యోదయం: ఉ. 6.04 గం; సూర్యాస్తమయం: సా. 6.35 గం.

ఘోర రైలు ప్రమాదం

● ఉత్తర ప్రదేశ్‌లో ఘటన ● 23 మంది మృతి ● 40 మందికి తీవ్రగాయాలు



- పూరీ నుంచి హరిద్వార్ వెళుతుండగా ప్రమాదం
- ముజఫర్‌నగర్‌లోని ఖతౌలి వద్ద సంఘటన
- ప్రమాద స్థలిలో ముమ్మరంగా సహాయక చర్యలు
- బాధితులకు స్థానిక ఆసుపత్రిలో చికిత్స
- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి
- ఘటనా స్థలానికి ఇద్దరు మంత్రులను పంపిన సీఎం
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- రైలు ప్రమాదంలో 'కుట్ర' కోణం?

లఖ్‌నవూ: ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లోని ఖతౌలి వద్ద శనివారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. పూరీ- హరిద్వార్- కలింగా మధ్య నడిచే ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన 6 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో 23 మంది మృతిచెందగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారికి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాద స్థలిలో సహాయక చర్యలు

మిగతా 6లో





న్యూ ఇండియా అంటే ఇదేనా?

మోడీ పాలనపై రాహుల్ గాంధీ ఆగ్రహం

● గోరఖ్‌పూర్ బాధితులను పరామర్శించిన రాహుల్ ● విషాదంలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ యువరాజు భరోసా ● రాష్ట్ర ప్రభుత్వ తప్పిదం వల్లే ఇంతటి విషాదం ● ఘటనకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి ● రాహుల్ వెంట సీనియర్ నేతలు ఆజాద్, రాజ్‌బబ్బర్ ● రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన సీఎం యోగి ● స్వచ్ఛ్ భారత్ గురించి రాహుల్‌కు ఏం తెలుసు? ● గోరఖ్‌పూర్‌ను రాహుల్ పిక్నిక్ స్పాట్‌గా మార్చుకున్నాడు

గోరఖ్‌పూర్: ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ బీఆర్‌డీ ఆసుపత్రిలో 70 మంది చిన్నారులు కన్నుమూయడంతో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ శనివారంనాడు పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. విషాదంలో ఉన్న కుటుంబాలను ఓదార్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ తప్పిదం వల్లే ఇంతటి విషాదం జరిగినట్టు స్పష్టమవుతోందని అన్నారు. ప్రభుత్వం అసలు విషయాన్ని కప్పిపుచ్చే

మిగతా 6లో

ఒక్క నిజమూ చెప్పని సిఎం

నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో జగన్ ధ్వజం

● ఈ మూడేళ్లలో చంద్రబాబు ఒక్క హామీ అయినా అమలు చేశారా? ● రేషన్ షాపులో బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదు ● బెల్టు షాపులను రద్దుచేస్తామన్న ఈ పెద్ద మనిషీ గల్లీకో బెల్టుషాపు తెచ్చాడు ● హామీలు ఇచ్చి ప్రజలను వెన్నుపోటు పొడవటం న్యాయమేనా ● మీ జగన్ అబద్ధం ఆడడు ● మోసం చేయడు ● నాకున్నదల్లా వైఎస్ఆర్ ఇచ్చి పెద్ద కుటుంబమే నా ఆస్తి



నంద్యాల, మేజర్‌న్యూస్ : జీవితంలో నిజంచెప్పని వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. ఎవరినో ఎమ్మెల్యే చేయడానికి మనం ఓటు వేయడం లేదని మూడేళ్లుగా చంద్రబాబు చేసిన మోసాలకు వ్యతిరేకంగా ఓటు వేస్తున్నామని ఆయన చెప్పారు. చంద్రబాబు చేసిన దుర్మార్గం, అన్యాయానికి వ్యతిరేకంగా ఓటు వేస్తున్నామన్నారు. హామీలు ఇచ్చి ప్రజలను వెన్నుపోటు పొడవటం న్యాయమేనా అని చంద్రబాబును ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో

మిగతా 6లో

జగన్‌ది భస్మాసుర హస్తం

నంద్యాల ఓటర్లతో సీఎం చంద్రబాబు

- ప్రజలు జాగ్రత్తగా ఉండండి ● జగన్ వ్యాఖ్యలు నన్ను బాధించాయి
- అయినా మీ కోసం భరించా ● ఆయన వ్యాఖ్యలతో యువత ఏ బాట పడతారో
- జగన్‌ను కాల్చనక్కర్లేదు ఓటు అనే ఆయుధంతో ఖతం చేయండి
- శిల్పా మోహన్‌రెడ్డిపై సీఎం విమర్శ ● టీడీపీ హయాంలోనే నంద్యాల అభివృద్ధి
- చివరి రక్తపు బొట్టు దారపోస్తా ● శిల్పా భూకబ్జా దారుడు
- ప్రాజెక్టులు పూర్తిచేసి సీమను సస్యశ్యామలం చేస్తా ● పదేళ్లు అధికారంలో ఉండి చేయని అభివృద్ధి ఇప్పుడు గెలిచి చేస్తారా? కాంగ్రెస్‌పై విమర్శ



నంద్యాల,మేజర్‌న్యూస్ : ప్రతిపక్షనేత వై.ఎస్.జగన్‌ది భస్మాసుర అస్త్రం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. ఆయన ప్రచారానికి వచ్చి అందరి తలపై చెయ్యివేస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలంటూ నంద్యాల ఓటర్లకు సూచించారు. నంద్యాలలో టీడీపీ గెలుపును ఎప్పుడో ప్రజలు నిర్ణయించేశారని

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

నేడు, రేపు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు



- పలు జిల్లాలలో కురిసిన భారీ వర్షం
- ఉప్పొంగిన వాగులు, వంకలు
- భద్రాద్రి-కొత్తగూడెం, వరంగల్‌లో కుండపోత
- వాగులో చిక్కుకుపోయిన కానిస్టేబుల్

6లో

అంతే ఇంతే!



పట్టాలు తప్పని రైలుకు రెండు టిక్కెట్లివ్వండి

రసవత్తరంగా బీహార్ రాజకీయాలు

- మహాకూటమికి గుడ్‌బై చెప్పి బీజేపీతో చేతులు కలిపిన నితీశ్
- దీనిపై పార్టీ వ్యవస్థాపకుడు శరద్‌యాదవ్ అసంతృప్తి
- పార్టీ చీలిక దిశగా కదులుతోందని ఊహాగానాలు
- ఇద్దరూ ఒకే రోజు వేర్వేరుగా సమావేశాలు ఏర్పాటు
- జేడీయూ ఎప్పటికీ విడిపోదన్న పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ త్యాగి
- జేడీయూ గుర్తు కోసం శరద్ యాదవ్ పోరాటం!

11లో

పళని, పన్నీర్ ఒక్కటైపోనున్నారా?

- సెల్వం విధించిన షరతులకు సీఎం పళని ఓకే?
- జయలలిత మెమోరియల్ వద్ద కలుసుకోనున్న నేతలు
- ముందుగా ఇరువురు నేతలు తమ వర్గంతో భేటీ
- భవిష్యత్ రాజకీయ పరిణామాలపై చర్చ
- మాజీ మంత్రులు కేపీ మునుస్వామి, కే పాండ్యరాజన్ హాజరు
- సెల్వంకు 10 మంది ఎమ్మెల్యేలు, 12 మంది ఎంపీల మద్దతు

11లో

కేసీఆర్‌కు అవార్డు రావడం రైతులకు దక్కిన గౌరవం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు అగ్రికల్చర్ లీడర్‌షిప్ -2017 అవార్డు రావడం రైతులకు దక్కిన గౌరవమని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపు తున్నట్లు ఆయన చెప్పారు. కేసీఆర్‌కు ఈ అవార్డు రావడం ప్రతిపక్షాలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎంత విమర్శించినా, రైతుల సంక్షేమం పట్ల సీఎంకు గట్టి సంకల్పం ఉన్నారని చెప్పారు. తెలంగాణ రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు.

కేసీఆర్‌కు అభినందనలు తెలిపిన కర్నె ప్రభాకర్

కేసీఆర్‌కు అగ్రికల్చర్ లీడర్‌షిప్ -2017 అవార్డు రావడంతో పట్ల టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అభినందనలు తెలిపారు. వ్యవసాయంలో కేసీఆర్‌కు అపార అనుభవం ఉందన్నారు. స్వయంగా తానే రైతు కాబట్టి వ్యవసాయ రంగ అభివృద్ధికి చేస్తున్నారని చెప్పారు. రైతులు పడే కష్టాలు కేసీఆర్‌కు తెలుసన్నారు. ఈ క్రమంలోనే రైతుల సమస్యల పరిష్కారం కోసం కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారని కర్నె ప్రభాకర్ తెలిపారు.

ప్రభుత్వ ఖజానాపై భారం వద్దు

- కౌంటర్ అఫిడవిట్లను వేగంగా దాఖలు చేయాలి
- ప్రాజెక్టుల నిర్మాణానికి కేసులు అడ్డంకి కాకూడదు
- సకాలంలో ప్రాజెక్టులు పూర్తే లక్ష్యం
- న్యాయపరమైన చిక్కులను త్వరగా పరిష్కరించాలి
- కోర్టుల్లో బలమైన వాదన వినిపించాలి
- అన్ని కేసులలో ప్రభుత్వమే గెలవాలి
- ఇరిగేషన్ జి.పి.లతో మంత్రి హరీష్ రావు ప్రత్యేక సమీక్ష

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కోర్టు కేసులు ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉండడం వల్ల ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోందని, నిర్ణీత కాల వ్యవధిలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోతే రైతులకు న్యాయం చేయలేమని ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని అన్నారు. శనివారం జలసౌధలో ప్రభుత్వ ప్లీడర్లు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ రంగంలో ఇలాంటి సమన్వయ సమావేశం ఇదే తొలిసారి అని, ప్రాజెక్టుల నిర్మాణానికి కేసులు అడ్డంకి కాకూడదన్నారు. సకాలంలో ప్రాజెక్టులు పూర్తి కావాలన్నారు. న్యాయపరమైన చిక్కులను త్వరగా పరిష్కరించాలని కోరారు. కోర్టు తీర్పులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాకుండా బలమైన వాదన వినిపించాలని మంత్రి కోరారు. అన్నీ కేసులలో ప్రభుత్వమే గెలవాల్సిందేనని హరీష్ రావు స్పష్టం చేశారు. వివిధ ప్రాజెక్టులలో ఉన్న కోర్టు కేసులను మంత్రి సమీక్షించారు. ఆయా కేసులలో కౌంటర్ అఫిడవిట్లను సకాలంలో దాఖలు చేయకపోవడం, సమర్ధంగా వాదించకపోవడం వంటి కారణాలతో కోర్టులు కొన్ని సందర్భాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉత్తర్వులిస్తున్నాయని మంత్రి అన్నారు . సాగునీటి ప్రాజెక్టుల ప్రాముఖ్యం , రైతాంగం ప్రయోజనాలు, వ్యవసాయరంగంలో సంక్షోభానికి చరమగీతం పాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కోర్టులలో బలంగా వాదించాలని కోరారు. జిల్లాల్లోని వివిధ కోర్టు కేసులలో ప్రభుత్వ పక్షాన వాదనలు సమర్ధంగా చేయడానికి గాను అవసరమైతే హైదరాబాద్, ఢిల్లీ నుంచి సీనియర్ న్యాయవాదులు, నిష్ణాతులను ఎంగేజ్ చేయాలని మంత్రి సూచించారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలను నివారించడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ దీర్ఘకాలిక వ్యూహాలతో సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని అందుకు అనుగుణంగా ఇరిగేషన్, రెవెన్యూ, న్యాయ శాఖలు ,ఇతర ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని హరీశ్ రావు కోరారు. ఆయా శాఖల అధికారుల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూడాలన్నారు. దేవాదుల, ఏ.ఎం.ఆర్.పి,కల్వకుర్తి తదితర పలు ప్రాజెక్టులలో పలు చోట్ల పది, ఇరవై ఎకరాల భూసేకరణ సమస్యలు కోర్టు కేసులలో చిక్కుకున్న కారణంగా వేలాది ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించలేకపోతున్నట్టు హరీశ్ రావు ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా ఈ కేసులు అపరిష్కృతంగా ఉంటున్నాయని అన్నారు. ప్రాజెక్టులను అడ్డుకోవడానికి కొందరు వ్యక్తులు, కొన్ని శక్తులు అటు గ్రీన్ ట్రిబ్యునల్‌లో, హైకోర్టులో తప్పుడు కేసులు వేస్తున్నాయని తెలిపారు. ఈ కేసులను సమర్ధంగా ఎదుర్కోవాలని,ప్రజా ప్రయోజనాలను బలంగా వాదించాలని ఇరిగేషన్ 'లీగల్ టీమ్'ను ఆదేశించారు. కోర్టు కేసులు పరిష్కరించుకొని త్వరితగతిన ప్రాజెక్టులు పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. భూసేకరణ కు సంబంధించిన వ్యవహారంలో కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. కొన్ని సందర్భాలలో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం కన్నా భూ నిర్వాసితుల పరిహారం చెల్లింపులు అసాధారణంగా ఉన్నాయని మంత్రి హరీశ్ రావు గుర్తు చేశారు. మిడ్ మానేరు ప్రాజెక్టు వ్యయం 400 కోట్లు కాగా పరిహారం చెల్లింపుల కోసం 1400 కోట్లు ఖర్చు చేయవలసి వచ్చిందన్నారు. కోర్టులు కొన్ని కేసులలో స్టే ఇస్తున్న విషయాలను మంత్రి సమీక్షించారు. స్టే ఉత్తర్వుల మూలంగా ప్రాజెక్టులు, కాలువల నిర్మాణపు పనులు పెండింగ్లో పడుతున్నాయని హరీశ్ రావు తెలిపారు. స్టే వచ్చిన వెంటనే వాటిని వేకెట్ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. దీని వల్ల వేలకోట్ల భారం ప్రాజెక్టుల పై పడుతోందని చెప్పారు. ప్రభుత్వ ప్లీడర్లు, ఇరిగేషన్ అధికారయంత్రాంగం , రెవెన్యూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ప్రొ యాక్టివ్ గా పని చేయాలని మంత్రి కోరారు. జిల్లాల వారీగా , ప్రాజెక్టుల వారీగా భూసేకరణ, లేదా ఇతర అంశాలపై కోర్టులలో ఉన్న కేసుల



జాబితాలను సిద్ధం చేయాలని ఆ కేసుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు ఆదేశించారు. ఇరిగేషన్, రెవెన్యూ, ప్రభుత్వ ప్లీడర్ల మధ్య సమన్వయ లోపం వల్ల కేసుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్నట్టు కొందరు జిల్లా జీ.పి లు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు సూచించారు. కోర్టు కేసుల చిక్కుముడుల పరిష్కారానికి ప్రత్యేకంగా ఇరిగేషన్ శాఖ లో ఒక లీగల్ విభాగాన్ని నెలకొల్పామని హరీష్ రావు గుర్తు చేశారు. ఇకపై లీగల్ టీం తో పాటు జిల్లాల ప్రభుత్వ న్యాయవాదులు , ఇరిగేషన్ అధికారులతో వెంటనే వాట్సఅప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవాలని మంత్రి కోరారు. ఇరిగేషన్ లీగల్ టీం కు చెందిన నూతన్ మల్లేపల్లి వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన కోర్టు కేసులు, వాటి పరిస్థితిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎస్.కె. జోషి, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్‌రాజ్, టి.ఎస్. లా సెక్రెటరీ నిరంజన్ రావు, ఈ.ఎన్.సి. మురళిధర రావు, ఈ. ఎన్. సి. (అడ్మిన్) నాగేంద్రరావు , కాళేశ్వరం సి.ఈ. ఎన్. వెంకటేశ్వర్లు , జిల్లా ప్రభుత్వ ప్లీడర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు. .

సర్వేల పేరిట సర్కార్ కాలయాపన



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సర్వేల పేరిట ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీమంత్రి జీవన్‌రెడ్డి విమర్శించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఎంతో హడావుడి చేశారన్న ఆయన, సమగ్ర కుటుంబసర్వేకు అతిగతి లేకుండాపోయిందన్నారు. సమగ్రకుటుంబ సర్వే తరువాత తాజాగా రెవిన్యూసర్వే అంటూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నాన్ని చేస్తున్నారని ధ్వజమెత్తారు. వ్యవసాయ ఉత్పత్తులకు పొరుగు రాష్ట్రాలు బోనస్ ఇస్తున్నాయని చెప్పారు. ఎకరానికి రూ.4 వేలిస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్, ఈ ఖరీఫ్ సీజన్ నుంచే రైతలకు అందజేయాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పసుపుపై ఏపీ రూ.1500 బోనస్ ఇచ్చిందని, మిర్చీకి బోనస్ ఇచ్చారన్న ఆయన, తెలంగాణ ప్రభుత్వం మాత్రం రైతుల్ని ఆదుకునేదిశగా ఒక్క అడుగు ముందుకువేయలేదన్నారు. తెలంగాణలో ధరల స్థిరీకరణకు ఒక్క రూపాయి కేటాయించలేదని జీవన్‌రెడ్డి దుయ్యబట్టారు.

టీడీపీ, వైసీపీలపై ఈసీకి ఫిర్యాదు చేయనున్న కాంగ్రెస్



విజయవాడ, మేజర్‌న్యూస్ః తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారిన నంద్యాల ఉప ఎన్నిక వ్యవహారంపై ఏపీ కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేయనుంది. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు అడ్డదారులు తొక్కుతున్నాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇరు పార్టీలు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు కోట్ల రూపాయలను పంచుతున్నాయని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ అక్రమాలకు పాల్పడుతున్నాయనేది కాంగ్రెస్ ప్రధాన ఆరోపణ. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలనే నినాదంతో హస్తం పార్టీ నంద్యాలలో ప్రచారం చేస్తోంది.

ఓటమి భయంతోనే బాబు కుట్ర ప్రచారం



నంద్యాల, మేజర్‌న్యూస్ః ఇంటెలిజెన్స్ వర్గాలు, పార్టీ శ్రేణుల రిపోర్టుల ప్రకారం టీడీపీ ఓటమి తప్పదని సీఎం చంద్రబాబు గుర్తించారని, అందుకే నంద్యాల ఉప ఎన్నిక లో దౌర్జన్యాలు, కుట్ర సిద్ధాంతాలకు తెరలే పారని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. ఎన్నికలు వాయిదా పడేలా ప్రతి పక్షం కుట్ర చేస్తోందంటూ సీఎం మాట్లాడటం ఆయన బేలతనాన్ని బయటపెట్టుకున్నట్లుం దని బొత్స ఎద్దేవా చేశారు. శనివారం నంద్యాలలో ఆయన మీడియాతో మాట్లాడారు. "వైసీపీ నేతలు, ఆర్యవైశ్యులు, రజకుల ఇళ్లపై పోలీసులు ఏకపక్షంగా దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అటు ముఖ్యమంత్రి మాత్రం డబ్బు పంపకం గురించి బహిరంగంగా మాట్లాడుతున్నారు. ఒక్కో ఓటుకు రూ.5వేలు ఇస్తానన్నారు. నిజంగా దేశంలో ఏ ముఖ్యమంత్రీ చంద్రబాబులా దిగజారి మాట్లాడి ఉండరు. ఆయన కుట్రలను అడ్డుకోవడానికి వైసీపీ సిద్ధంగా ఉంది. చంద్రబాబు ఆటలను సాగనివ్వబోము. నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీని గెలిపించాలని ప్రజలు ఎప్పుడో డిసైడ్ అయిపోయారు." అని బొత్స సత్యనారాయణ అన్నారు.

అవినీతి, అక్రమాలకు కేరాఫ్‌గా కేసీఆర్ పాలన



- మూడున్నర ఏళ్లలో ఇంటికో ఉద్యోగం కాదు
- ఊరికో ఉద్యోగాన్ని కూడా కేసీఆర్ ఇవ్వలేదు
- యూపీఏ ప్రభుత్వం మంజూరు చేసిన ఐటీఐఆర్‌పై నిర్లక్ష్యం
- నిధులు లేక నీరసించిన ఐటీఐఆర్ ప్రాజెక్టు
- టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ మూడేళ్ళ కేసీఆర్ పాలనలో తెలంగాణ అవినీతికి, అక్రమాలకు, మాఫియాలకు అడ్డగా మారిపోయిందని టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. నిరుద్యగులు ఉద్యోగాల కోసం ఉద్యమం చేశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమకు ఉద్యోగాలు వస్తాయని ఆశించారన్నారు. తెలంగాణ వచ్చి మూడున్నర ఏళ్ళు అవుతున్నా, ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న పెద్ద మనిషి కేసిఆర్ కనీసం ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాల జాడ లేదు, ప్రైవేట్ ఉద్యోగాల అడ్రస్ లేకుండా పోయిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన శంషాబాద్ మండలంలోని మదన పల్లి లోని శనేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన శంషాబాద్‌లో విలేకరులమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అడ్రసన్నది లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. అవినీతి, అక్రమాలు, కుటుంబ పాలన మాత్రమే తెలంగాణలో కనిపిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మియాపూర్ భూముల కుంభకోణం, భూ మాఫియా, ఇసుక కుంభకోణం, డ్రగ్స్ మాఫియా, ఎంసెట్ కుంభకోణ, పేపర్ల లీకులు, నీటి పారుదల ప్రాజెక్టుల అవినీతి, కమీషన్ భగీరథ, కాంట్రాక్టులో కమీషన్లు, ఇలా రాష్ట్రంలో అన్ని అవినీతి, అక్రమాలు, కుంభకోణాలు, మాఫియాల రాజ్యాంగా మారిపోయిందని ఉత్తమ్ అన్నారు.

అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐ.టి.ఐ.ఆర్‌గురించి 2014 -2015 అసెంబ్లీ సమావేశాలలో గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించిందన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టుకు రెండున్నర లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని, 50 లక్షల మంది ఉద్యోగాలు కల్పించవచ్చునని చెప్పారని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్య మంత్రి కేసిఆర్ ఇద్దరి మధ్య చక్కటి సంబంధాలున్నాయన్న ఆయన,ఐ.టి.ఐ.ఆర్‌కు నిధులు తీసుకురావడంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారంటూ ఎద్దేవా చేశారు. 2013 లో యూపీఏ ప్రభుత్వం ఐ.టి.ఐ.ఆర్ ప్రాజెక్టు మంజూరు చేసిందన్న ఉత్తమ్. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ కృషి ఫలితంగానే అన్ని రకాల అనుమతులు వచ్చాయన్నారు. భూసేకరణ , ఇతర సాంకేతిక పనులు కూడా ప్రారంభం అయ్యాయని చెప్పారు. తెలంగాణ వచ్చి మూడున్నర ఏళ్ళుఐ.టి.ఐ.ఆర్ గురించి ఎందుకు శ్రద్ధ తీసుకోలేదని ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు లక్షల్లో ఉద్యోగాలు కల్పించే ఐటీఐఆర్ పట్ల ఎందుకంత నిర్లక్ష్యమని ప్రశ్నించారు.

నంద్యాల ఎన్నికలు మాకు రెఫరెండం కాదు



విశాఖపట్టణం, మేజర్‌న్యూస్ః నంద్యాల ఉప ఎన్నికలను రిఫరెండంగా తీసుకోవాల్సిన అవసరం లేదని కేంద్ర మంత్రి సుజనా చౌదరి పేర్కొన్నారు. శనివారం విశాఖకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ఆరోపణలు దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉందన్నారు. అలాగే ప్రతిపక్షం ఆరోపణలు చేయడం సహజమని, వాటిని ఎలక్షన్ కమి షన్ చూసుకుంటుందని ఆయన అన్నారు. ఇదిలావుంటే నంద్యాలలో అవసరాన్ని బట్టి అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేశామని మంత్రి అన్నారు.

హరితహారం కోసం బైక్‌పై వికలాంగుడి విస్తృత ప్రచారం



హైదరాబాద్,సూర్యప్రధానప్రతినిధిః హరితహారంతోనే మానవ మనుగడ సాధ్యం అనే నినాదంతో వికలాంగుడైన మహేష్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై రాష్ట్రమంతా తిరుగుతూ మొక్కలు నాటడంపై విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. హరితహారం ప్రారం భమైన నాటి నుంచి 37 రోజులుగా తెలంగాణలోని అన్ని జిల్లాలను చుట్టి శనివారం అటవీ శాఖ మంత్రి జోగు రామన్నను బంజారాహిల్స్‌లోని నివాసం లో కలుసుకున్నారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం లింగాపూర్ తండాకు చెందిన మహేష్‌ను మంత్రి జోగు రామన్న అభినందించారు. రానున్న రోజుల్లో మహేష్‌కు తగిన రీతిన గౌరవించనున్నట్లు మంత్రి ప్రకటించారు. మొక్కలు నాటడం ద్వారా తెలంగాణలో 33 శాతం గ్రీనరీని సాధించడం వల్ల కలిగే మేలును వికలాంగుడైన మహేష్ గ్రామ గ్రామాన ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బైక్‌పై హరితహారం బ్యానర్, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు ఫొటోను పెట్టుకుని మహేష్ హరితహారంపై ప్రచార పర్వాన్ని కొనసాగస్తున్నారు.

కేసీఆర్‌ను ప్రశ్నించే శక్తి వారికుందా



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః నేరెళ్లలో విపక్షాల సభ నిర్వహణకు ప్రభుత్వం ఎందుకు అనుమతించడం లేదో చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ వస్తే ఈలాంటి సభలు, సమావేశాలు జరుపోకోలేని పరిస్థితి వస్తుందని ఏ తెలంగాణ వాదీ ఊహించలేదన్నారు. శనివారం మీడియాతో మాట్లాడిన సంపత్.. టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను తూర్పారపట్టారు. తెలంగాణ సమాజం ఇప్పటికీ పోరాటాలకు సిద్ధమని పోరాటాలు చేస్తుండటం సంతోషకరమన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిదులు.. సీఎం కేసీఆర్‌ను ఏ సమస్యపైనైనా ప్రశ్నించిన వారున్నారా..? అని ప్రశ్నించారు. ప్రజలకోసం పోరాటం చేసేవారిపైనే దాడులు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఎవర్నీ కలవడం లేదని, ఇలా అయితే.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తుంగలో తొక్కిపెట్టి.. కేసీఆర్ పాలిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ అప్రజాస్వామిక పాలన మరెంతకాలమో సాగదన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశంలో నేరెళ్ల ఘటనను చర్చకు తీసుకెళ్లి సభను అతలాకుతలం చేస్తామన్నారు.

'కారు' దిగి 'కమలం' గూటికి

ఆరుగు ఎంపీలు?

- రాజకీయ వర్గాల్లో ఊపందుకున్న ప్రచారం
- ఎవరా ఆరుగురు అన్నదానిపై స్పష్టత కరువు
- హాట్ టాఫిక్‌గా మారిన డీఎస్ తనయుడి వ్యాపార ప్రకటన
- అమిత్ షా మంత్రాంగం ఫలించేనా?
- నిజంగానే ఆరుగురు కాషాయదళంలో చేరేనా??

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : అధికారపార్టీకి చెందిన ఆరుగురు ఎంపీలు కారుదిగి, కమలం గూటికి చేరుకునేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారా? అంటే అవుననే రాజకీయవర్గాల్లో ఊహగహానాలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్‌లో కొనసాగడం కంటే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలో చేరడమే బెటరన్న నిర్ణయానికొచ్చిన ఆరుమంది ఎంపీలతో బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అంతా అనుకున్నట్లు జరిగి, అమిత్ షా మంత్రాగం ఫలిస్తే, త్వరలోనేఆరు మంది టీఆర్ఎస్ ఎంపీలు కమలం గూటికి చేరడం ఖాయమనేనన్న ప్రచారం ఇటీవల ఊపందుకుంది. అమిత్ షా పక్కా ప్లాన్‌తో త్వరలోనే రాష్ట్రానికి వస్తున్నారని, అధికారపార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులతోపాటు, ఇతర ప్రతిపక్షపార్టీలకు చెందిన కీలకనేతల్ని కాషాయ దళంలో కలుపుకునేందుకు పథకరచన చేస్తున్నారంటున్నారు. అధికారటీఆర్ఎస్‌కు చెందిన ఆరు మంది ఎంపీలు త్వరలోనే కమలం గూటికి చేరనున్నారన్న ఊహగహానాలు ఊపందు కోవడంతో, ఎవరా ఆరు మంది ఎంపీలు అన్న అంశం అధికారపార్టీ వర్గాల్లో హాట్ టాఫిక్‌గా మారింది. రాజ్యసభ సభ్యుడుడి.శ్రీనివాస్ రెండవ తనయుడు అరవింద్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీకి మద్దతుగా జాతీయపత్రికలో భారీ వాణిజ్య ప్రకటననివడం కూడా టీఆర్ఎస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజకీయ వర్గాల్లో ఇప్పుడు హాట్ టాఫిక్‌గా మారిన ఎంపీల వలసల ఊహగహానాలపై ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. తమపార్టీ నుంచి ఎంపీలెవరు బీజేపీలో చేరడం లేదనిపైకి అధికారపార్టీ నేతలు చెబుతోన్న, ఎక్కడో వారికి కూడా ఎంపీల వలసల ప్రచారం ఆందోళన కలిగిస్తోంది. 2019 ఎన్నికల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న బీజేపీ నాయకత్వం,అధికారపార్టీని లక్ష్యంగా చేసుకుని పావులు కదుపుతున్నట్లు సమాచారం. దానిలో భాగంగానే ఆరుమంది టిఆర్ఎస్ ఎంపీలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాల్నొ ఆపార్టీ నేతలు చేస్తున్నట్లు రాజకీయవర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారని ఆపార్టీ నేతలు చెబుతున్నారు.

వైసీపీ తీరుపై సీఈసీకి టీడీపీ ఫిర్యాదు

నంద్యాల, మేజర్‌న్యూస్ః నంద్యాల ఉప ఎన్నిక వేళ నంద్యాలలో చోటుచేసుకున్న నాటకీయ ఘటనపై టీడీపీ తీవ్రంగా పరిగణించింది. నంద్యాలలో రెండు రోజుల ప్రచారం నిమిత్తం చంద్రబాబు అక్కడికి వచ్చిన సందర్భంగా ఆయన ఆహార వాహనంలో రూ.100 కోట్లు తరలిస్తున్నారంటూ వైసీపీ చేసిన తప్పుడు ప్రచారంపై సీఈసీకి టీడీపీ ఫిర్యాదు చేసింది. అందరి సమక్షంలో వాహన తనిఖీ జరిగిందని, వాహనంలో ఎలాంటి నగదు లేదని నిర్ధారణ అయిందని టీడీపీ నేత టీడీ జనార్దన్ సీఈసీకి తెలిపారు. సీఎం ఆహార పదార్థాల వాహనంపై నిఘా పెట్టడం ఆయన భద్రతకే ముప్పు అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి భద్రతకు ముప్పు వాటిల్లేలా వ్యవహరిస్తోన్న వైసీపీ తీరును తీవ్రంగా పరిగణిస్తూ టీడీ జనార్దన్ ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి రెండు పేజీల లేఖ రాశారు. తక్షణమే వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై కుట్రకోణంలో దర్యాప్తు జరపాలని కోరారు.

అర్ధరాత్రి పోలీసు దాడులా?

- సర్చ్ వారెంట్లు లేకుండానే తనిఖీలా ?
- మోసకారి చంద్రబాబుకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది
- నంద్యాలలో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో వైసీపీ అధినేత జగన్ పిలుపు



నంద్యాల, మేజర్‌న్యూస్ః అర్ధరాత్రి ఇళ్లపై దాడులు చేస్తోన్న పోలీసులు కుటుంబాల్లోని మహిళలు, చిన్నపిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి మండిపడ్డారు. నంద్యాల పట్టణంలో కొందరి ఇళ్లను టార్గెట్ చేసుకుని సెర్చ్ వారెంట్లు లేకుండా సోదాలు జరిపే అధికారం పోలీసులకు ఎవరిచ్చారని ఆగ్రహించారు. శనివారం నంద్యాల టౌన్ హాలులో జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశానికి వైసీపీ అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాలకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, నంద్యాల వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, ఇతర కీలక నేతలంతా పాల్గొన్నారు. సత్యనారాయణ, రమేశ్ లాంటి వాళ్ల ఇళ్లపై పోలీసులు రాత్రి వేళల్లో దాడులు జరపాల్సిన అవసరమేముందని ప్రశ్నించారు. పోనీ సోదాల్లో చివరికి ఏమైనా దొరికాయా అంటే, అదీ లేదని పేర్కొన్నారు. "ఇంట్లో ఏది దొరికితే దానిని సీజ్ చేస్తారు. అమృత్‌రాజ్, నాగిరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, రామలింగారెడ్డి, లక్ష్మీనారాయణ, బాల హుస్సేన్, భువనేశ్వర్‌ల ఇళ్లపైనా దాడులు చేసి రూ.10 వేలు, రూ.20 వేలు సీజ్ చేశారు. ఈ దాడులకు సంబంధించి ఒక వారెంట్ ఉండదు, ఒకేసారి 40,50 మంది పోలీసులు బిలబిలా ఇళ్లలోకి వచ్చేస్తారు. వాళ్లను చూసి మహిళలు, పిల్లలు భయపడి పోతున్నారు. మోసం చేస్తోన్న చంద్రబాబుకు బుద్ధి చెప్పాలి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క దానినీ నెరవేర్చకుండా గడిచిన మూడున్నర సంవత్సరాలుగా చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారు.



మహిళా కండక్టర్లకు కరాటేలో మెలుకువలు నేర్పుతున్న సీనియర్‌మేనేజర్, ప్రిన్సిపల్ కిరణ్.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
20 ఆగస్టు 2017

మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181ని ప్రారంభించిన తుమ్మల



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీశిశు సంక్షేమశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. శనివారం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో తుమ్మల 181 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించిన అనంతరం ప్రసంగిస్తూ మహిళల భద్రత, రక్షణకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇప్పటికే మహిళా భద్రత కోసం షీ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గృహ హింస, వరకట్న వేధింపులపై మహిళా హెల్ప్ లైన్ నెంబర్ పనిచేయనుందని చెప్పారు. పని చేసే చోట వేధింపులు, మహిళల సమస్యలపై ఈ హెల్ప్ లైన్ నెంబర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 24 గంటలు, 365 రోజులు మహిళా హెల్ప్ లైన్ 181 పనిచేస్తుందన్నారు.రాష్ట్రంలో ఏక్కడి నుంచైనా ఉచితంగా ఈ హెల్ప్ లైన్ కు కాల్ చేయవచ్చునని తెలిపారు. హింసకు, లైంగిక వేధింపులకు గురవుతోన్న మహిళలకు సాయం అందించడమే లక్ష్యంగా మహిళా హెల్ప్ లైన్ 181 పనిచేస్తుందని తెలిపారు . కేంద్ర సాయంతో నడిచే ఈ హెల్ప్ లైన్ కు జీవీకే ఎమ్మార్ ఐ సాంకేతిక సహకారం అందిస్తోన్నదని తెలిపారు.

పేదలకు ఉచితంగా డయాలసిస్

- దేశంలో మొదటిసారిగా ప్రభుత్వ రంగంలో సింగిల్ యూజ్డ్ ఫిల్టర్లు
- సర్కార్ దవాఖానాల్లో 39 సెంటర్లు, 73 యూనిట్లు
- పిపిపి మోడల్లో ప్రారంభమైన సిద్దిపేట డయాలసిస్ కేంద్రం
- మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః నిరుపేద కిడ్నీ రోగులకు ప్రభుత్వం అభయహస్తం అందించబోతున్నది. కిడ్నీలు దెబ్బతిని బాధపడుతున్న వారికి కేసీఆర్ సర్కార్ ఉచితంగా డయాలసిస్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. త్వరలోనే ఉచిత డయాలసిస్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే చాలు నయా పైసా లేకుండా ప్రభుత్వ దవాఖానాల్లో డయాలసిస్ చేసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా 39 డయాలసిస్ కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేయడానికి తలపెట్టి, అందులో మొదటి సెంటర్‌ను సిద్దిపేటలో మంత్రులు హరీశ్‌రావు, లక్ష్మారెడ్డిల చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు.. మరికొద్ది రోజుల్లోనే మిగతా డయాలసిస్ సెంటర్లు సింగ్ యూజ్డ్ ఫిల్టర్ పద్ధతిలో దేశంలోనే మొదటి సారిగా ప్రభుత్వ హాస్పిటల్స్ లో అందుబాటులోకి రానున్నాయి. కాగా ఈ అన్ని సెంటర్లలోనూ మొత్తం 73 యూనిట్లు పని చేస్తాయి. రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న కిడ్నీ బాధితులకు ఉచితంగా సమీప దవాఖానాల్లోనే డయాలసిస్ కేంద్రాలను అందుబాటులోకి రానున్నాయి. కిడ్నీ బారిన పడ్డ నిరుపేదలు డయాలసిస్ చేసుకునేందుకు ఆర్థిక స్తోమత లేక తనువు చాలిస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన సీఎం కెసిఆర్ ఉచితంగా డయాలసిస్ చేయాలని నిర్ణయించారు.

డయాలసిస్ కేంద్రాలు...

కరీంనగర్ ఏరియా హాస్పిటల్, గోదావరిఖని ఏరియా హాస్పిటల్, జనగామ ఏరియా హాస్పిటల్, నర్సంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్, కొత్తగూడెం ఏరియా హాస్పిటల్, సత్తుపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మిర్యాల గూడ ఏరియా హాస్పిటల్, హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్, వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మహేశ్వర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మలక్పేట ఏరియా హాస్పిటల్, జహీరాబాద్ ఏరియా హాస్పిటల్, బాన్సువాడ ఏరియా హాస్పిటల్, బోధన్ ఏరియా హాస్పిటల్చ తాండూరు జిల్లా హాస్పిటల్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్, సంగారెడ్డి జిల్లా హాస్పిటల్, సిద్దిపేట ఏరియా హాస్పిటల్, మెదక్ ఏరియా హాస్పిటల్, మంచిర్యాల ఏరియా హాస్పిటల్, నిర్మల్ ఏరియా హాస్పిటల్, రిమ్స్ ఆదిలాబాద్, ఉట్నూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నల్గొండ జిల్లా హాస్పిటల్, సూర్యాపేట ఏరియా హాస్పిటల్, భద్రాచలం ఏరియా హాస్పిటల్, ఏటూరునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మహబూబ్‌నగర్ ఏరియా హాస్పిటల్, కరీంనగర్ జిల్లా హాస్పిటల్, జగిత్యాల ఏరియా హాస్పిటల్, గద్వాల ఏరియా హాస్పిటల్, నాగర్‌కర్నూల్ ఏరియా హాస్పిటల్, వనపర్తి ఏరియా హాస్పిటల్, కామారెడ్డి ఏరియా హాస్పిటల్. కాగా, గతంలో నిమ్స్, నిజామాబాద్, గాంధీ, ఉస్మానియా, మహబూబ్‌నగర్ హాస్పిటల్స్ లో ఐదు డయాలసిస్ కేంద్రాలు పని చేస్తున్నాయి.

పిపిపి మాడ ల్‌లో...

ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో మొదటిసారిగా రాష్ట్రంలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటవుతున్నాయి. ఈ పద్ధతిలో ప్రభుత్వ దవాఖానాల్లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన నీరు, విద్యుత్, రూము వంటి వసతులు ప్రభుత్వం కల్పిస్తుంది. మిషనరీ మాత్రం స్థానికంగా ఆయా హాస్పిటల్స్ తో ఒప్పందం కుదుర్చుకున్న ప్రైవేట్ సంస్థలు ఏర్పాటు చేస్తాయి. అందుకు అవసరమైన సాంకేతిక, ఇతర సిబ్బందిని సైతం ఆ సంస్థలే నియమించుకుంటాయి.



అయితే, ఒక్కో డయాలసిస్ కి. రూ. 1325లను ప్రభుత్వం ఒప్పందానికి వచ్చిన ప్రైవేట్ సంస్థకు చెల్లిస్తుంది. దాని రిపేర్లు, ఇతర అన్ని అంశాలను ఆ ప్రైవేట్ సంస్థలే చూసుకుంటాయి.

సద్వినియోగం చేసుకోండి : మంత్రి లక్ష్మారెడ్డి

కిడ్నీ బాధితుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని అదనంగా డయాలసిస్ కేంద్రాలను రాష్ట్ర వ్యాప్తంగా నెలకొల్పుతున్నామని, వాటిని నిరుపేదలకు ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డున్న అందరికీ ఉచితంగా డయాలసిస్ అందిస్తామన్నారు.

వేతన పెంపునకు అంగీకరించిన సింగరేణి యజమాన్యం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుకు సింగరేణి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు ఉత్తర్వులు చేసింది. జనవరి 2017 నుంచి పెరిగిన వేతనాలు అమల వుతాయని తెలిపింది. సింగరేణిలో వివిధ విభా గాలకు అనుబంధంగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సవరించిన కేంద్ర కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు చెల్లించేందుకు యాజమాన్యం సంసిద్ధతను వ్యక్తం చేసింది. నైపుణ్యంలేని కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనంకింద ప్రస్తుతం రోజుకు రూ.313.25 చెల్లిస్తుండగా, ఇది రూ.350కి పెంచాలని నిర్ణయించారు. ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు రూ.330.64 నుంచి 494కు పెంచారు. జనవరి 19, 2017 నుంచి దీన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ పేర్కొంటూ, ఉత్తర్వులు జారీచేశారు. తాజా నిర్ణయంతో సింగరేణి సంస్థలో పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 14,921 మంది కార్మికులు లబ్ధిపొందనున్నారు. తాజా నిర్ణయంతో కంపెనీపై నెలకు రూ.2.07 కోట్ల అదనపు భారం పడుతుందని శ్రీధర్ తెలిపారు. త్వరలో దీనిపై పూర్తి మార్గదర్శకాలను జారీ చేస్తామని తెలిపారు. సంస్థ నిర్ణయంపట్ల ఔట్‌సోర్సింగ్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 12 వారాల మెటర్నిటీ సెలవును 26 వారాలకు పెంచు తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. డెలివరీ అంచనా సమయానికి ఎనిమిది వారాల ముందు నుంచి ఈ సెలవును వినియోగించుకోవాల్సి ఉంటు ఒదన్నారు. మూడో ప్రెగ్నెన్సీకి మాత్రం 12వారాల సెలవు కొనసాగుతుందన్నారు.

మృత్యు శకటాలను మరిపిస్తున్న రైళ్లు



- బెంబేలెత్తిస్తున్న రైలు ప్రమాదాలు
- ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో ఉగ్ర కోణం
- మిస్టరీ వీడని రైలు ప్రమాదాలు
- అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్న రైల్వే శాఖ

(హైదరాబాద్,న్యూస్ నెట్‌వర్క్)ః రైళ్లలో దోపిడి దొంగల బీభత్సం, విధ్వంసాలు, వరుస ప్రమాదాలు వెరసి రైలు ప్రయాణీకులు బెంబేలెత్తుతున్నారు. రైల్వే శాఖ నిర్లక్ష్యం, ఆపై భద్రతపట్ల అలక్ష్యం వెరసి ప్రయాణీకులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లోని ఖతౌలి వద్ద ఘోర రైలు ప్రమాదం జరిగింది. పూరీ– హరిద్వార్– కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన 10 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో 10 మంది మృతిచెందారు. మరో 150 మంది పైగా గాయపడినట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. రైలు బోగీలు పట్టాలు పక్కనే ఉన్న ఇళ్లల్లోకి దూసుకెళ్లడంతో ఇంట్లో ఉన్న వారు గాయపడినట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పూరీ నుంచి హరిద్వార్ వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.ప్రమాద సంఘటనపై రైల్వే శాఖ మంత్రి సురేశ్ ప్రభు వెంటనే స్పందించారు. ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించారు. ఘటనా స్థలికి రైల్వే సహాయ మంత్రి మనోజ్ సిన్హా వెళుతున్నారని సురేశ్ ప్రభు తెలిపారు. ప్రమాద స్థలికి అంబులెన్సులు చేరుకున్నాయని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రైల్వే బోర్డు ఛైర్మన్‌కు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. అక్కడి పరిస్థితిని ఆయన ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఆదాయంలో ముందున్న భారత రైల్వేశాఖ ప్రమాదాల్లోనూ ముందజలో ఉందన్నది అక్షరసత్యం. ఇదివరలో ఇండోర్ – పాట్నా ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం పెను విషాధాన్ని మిగిల్చింది. ఈ ప్రమాదంలో 100మందికి పైగా మృత్యువాత పడ్డారు. గతంలోను పలుమార్లు రైలు ప్రమాదాలు జరిగాయి. గత మూడేళ్లలోరైలు ప్రమాదాలు... భువనేశ్వర్ రైలు ప్రమాదం – భువవేశ్వర్ –భద్రక్ రైలు గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ ఘటన 30 సెప్టెంబర్ 2016లో కటక్ వద్ద జరిగింది. ఈ ఘటనలో 2 మృతి చెందగా, 28 మంది గాయపడ్డారు. సికిందరాబాద్ – ముంబై దురంతో – 12 సెప్టెంబర్ 2015లో సికింద్రాబాద్ – ముంబై దురంతో రైలుకు చెందిన తొమ్మిది కోచ్‌లకు ప్రమాదం జరిగింది. మార్టూర్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఏడుగురు గాయపడ్డారు. 3 డెహ్రాడూన్ – వారణాసి జనతా ఎక్స్‌ప్రెస్ – 20 మార్చి 2015న డెహ్రాడూన్ – వారణాసి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో 39 మంది మృతి చెందారు. ఈ విషాధ సంఘటన ఉత్తర ప్రదేశ్‌లోని రాయబరేలిలో చోటు చేసుకుంది. బెంగళూరు – ఫలక్ నుమా ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ – 13 ఫిబ్రవరి 2015లో బెంగళూరులోని అనేకల్‌లో జరిగిన రైలు ప్రమాదంలో 12 మంది మృతి చెందారు. దిబ్రూగర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ – 25 జూన్ 2014లో జరిగిన రాజధాని ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో నలుగురు మృాఎతి చెందారు. ఈ సంఘటన బీహార్‌లోని చాప్రా సమీపంలో జరిగింది. గోరక్‌ధామ్ ఎక్స్‌ప్రెస్ – 26 మే 2014లో గోరక్‌పురకు వెళ్లే రైలు వెళ్లి గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ ఘటన యూపీలోని ఖలీలాబాద్ స్టేషన్ సమీపంలో జరిగింది. 25 మంది దాకా మృత్యువాత పడ్డారు. 3 దివా – సావంత్‌వాది పాసెంజర్ రైలు – 4 మే 2014లో నాగోథానే, రోష్ స్టేషన్ మధ్య రైలు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇరవై మంది ఎమృతి చెందారు. యూపీలోను.. రైలు ప్రమాదాలకు ఉత్తర్‌ప్రదేశ్ నిలయంగా మారుతోంది. 2014, మే 26 – యూపీలోని ఖైలిలాబాద్ సమీపంలో గోరఖ్‌ధామ్ ఎక్స్‌ప్రెస్.. స్టేషనరీని తరలిస్తున్న గూడ్స్‌రైలును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 25 మంది మృతి చెందగా, 100 మందికి పైగా గాయపడ్డారు. అక్టోబర్ 1, 2014 – గోరఖ్‌పూర్‌లో రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో12 మృాఎతిచెందగా, 45 మంది గాయపడ్డారు. మార్చి 20, 2015 – రాయ్‌బరేలి సమీపంలో ఘోర రైలు ప్రమాదం సంభవించింది. డెహ్రాడూన్–వారణాసి జనతా ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో 39 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. జులై 7, 2011 – కస్‌గంజ్ జిల్లాలో అర్ధరాత్రి సమయంలో రైల్వే క్రాసింగ్ వద్ద పటాలు దాటుతున్న బస్సును ఛప్రా–మధుర ఎక్స్‌ప్రెస్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 69 మంది మరణించారు. అలాగే కర్ణాటక–తమిళనాడు సరిహద్దులోని అనేకల్ తాలూకా బిజర్‌గర్ వద్ద బెంగళూరు–ఎర్నాకులం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెక్స్ రైలు పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో 10మందికిపైగా మృతి చెందగా, 100 మంది ప్రయాణీకులు గాయాలపాలయ్యారు. ప్రమాదంలో గాయపడిన క్షతగ్రాతులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. బిజర్‌గర్ వ్ద నిన్న కొండరాళ్లు విరిగిపడి రైలు పట్టాలు దెబ్బతినడంతో సిబ్బంది మరమ్మతులు చేశారు. అదే ప్రాంతంలో 7.30గంటలకు ఇంటర్‌సిటి రైలు పట్టాలు తప్పింది. రెండు భోగీలు ఒకదాంట్లో మరొకటి ఇరుక్కుపోవడంతో ప్రయాణీకులు మృత్యువాత పడ్డారు. ఈక్రమంలో రైలు ప్రమాదంతో బెంగళూరు–ఎర్నాకుల మార్గంలో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇటీవల కాలంలో రాజధాని ఎక్స్‌ప్రెక్స్ ప్రమాదానికి గురైన విషయం విధితమే. ఢిల్లీ నుంచి డ్రిబుగడ్ వెళ్తున్న రైలు బీహార్‌లోని చాప్రా గోల్డెన్‌గంజ్ వ ద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాద ఘటనలో 12భోగీలు పట్టాలు తప్పడంతో 8మంది ప్రయాణీకులు మృత్యువాత పడ్డారు. అలాగే బెంగళూరు నుంచి గౌహతి వెళుతున్న రైలు స్టేషన్‌లోని 9వ నంబరు ఫ్లాట్‌ఫాం వద్ద ఆగివున్న రైలులోని ఎస్–భోగీలు బాంబు పేలుడు ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన స్వాతి అనే యువతి మృతి చెందగా మరో 30మంది తీవ్రగాయాల పాలయ్యారు. అలాగే మహారాష్ట్రలో జరిగిన దివా–సవంత్వాడి ప్యాసింజర్ రైలు ఇంజన్‌తో సహా పట్టాలు తప్పడంతో నాలుభోగీలలో ప్రయాణిస్తున్న 18మంది మృత్యువాత పడ్డారు. కాగా 2008గౌతమి ఎక్స్‌ప్రెక్స్ ప్రమాదానికి సంబంధించి నిపుణులు ఎటువంటి ఆధారాలు సేకరించలేక పోయారు. హైదరాబాద్ నుంచి 2008జూలై31 రాత్రి 9గంటలకు బయలు దేరిన గౌతమి ఎక్స్‌ప్రెక్స్ వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ సమీపంలో అగ్ని ప్రమాదానికి గురైంది. ఎస్–9 నుంచి 5భోగీలకు మంటలు వ్యాపించడంతో నిద్రలో ఉన్న 32మంది మృతి చెందారు. రైళ్లలో భద్రత కోసం ఏటా వేలాది కోట్లు వెచ్చిస్తున్నప్పటికీ ఏమాత్రం ఫలితం కనిపించడం లేదు. మానవ తప్పిదాల వల్ల రైలు పట్టాలు తప్పడం, ఒకే మార్గంలో నిలిచి ఉన్న మరో రైలును వెనుక నుంచి గుద్దుకోవడం వంటి అనేక కారణాల వల్ల ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటనే ఉన్నాయి. 1987 జూలై 8న అదిలాబాద్ జిల్లా మంచిర్యాల వద్ద హజరత్ నిజాముద్దీన్ దక్షిణ్ ఎక్స్‌ప్రెక్స్ పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో 53మంది ప్రయాణీకులు మృతి చెందారు. ఈ ప్రమాద ఘటనపై సైతం అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. దండగులు పట్టాల క్లిప్పింగ్‌లను తొలగించడంతో వేగంగా వస్తున్న రైలు అదుపుతప్పిన కారణంగా ప్రమాదం సంభవించిందని రైల్వే అధికారులు పేర్కొంటున్నారు. అలాగే 1989 ఆగస్టులో కాకతీయ ఎక్స్‌ప్రెక్స్‌ను ఉద్యమ సంఘం కార్యకర్తలు తగులబెట్టారు. ఈ దుర్ఘటనలో 40మందికి పైగా మృతి చెందారు. అదేవిధంగా 1990 జూన్ 6వ తేదీన గోల్కొండ రైలు ప్రమాదంలో 36మంది చనిపోయారు. గోరఖ్‌పూర్ రైలు ప్రమాదంనూ 40మృతి చెందారు. ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ సమీపంలో గోరఖ్‌ధాం ఎక్స్‌ప్రెక్స్ ఎదురుగా వస్తున్న గూడ్స్‌రైలును ఢికొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. భద్రత నిల్ః తరచూ రైలు ప్రమాదాలు జరుగుతున్నా రైల్వే శాఖలో ఏమాత్రం చలనం రావడం లేదు. ప్రపమాదాలు నివారణకు సరైన చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వె ల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా రైల్వే స్టేషన్లలోనూ మెటల్ డిటెక్టర్ల ఏర్పాటులో అలక్ష్యం వహిస్తున్నారన్న ముంబై, ఢిల్లీ తరువాత ఉగ్రవాదుల ప్రభావిత జాబితాలో హైదరాబాద్ చేరింది. అయితే రైల్వే స్టేషన్‌లో మెటల్ డిటెక్టర్లు సక్రమంగా పనిచేయడం లేదు. అలాగే నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి సుదూర ప్రాంతాలకు రైళ్లు బయలు దేరుతుంటాయి. ఈ స్టేషన్‌లో ఒకటవ నంబరు ఫ్లాట్‌ఫారంపైకి చేరకునే గేటు వద్ద మెటల్‌డిటెకర్స్,తనిఖీ సిబ్బంది లేవకపోవడం విచారకరం. నిత్యం వేలాది మంది ప్రయాణీకులు, వారి సంబంధీకులు రాకపోకలు సాగిస్తుంటారు. అరకొర మెటల్‌డిటెక్టర్లు, సిసి కెమెరాలు ఉన్నా ప్రయాణీకలు వాటి పక్క నుంచి వెళ్లే ప్రయాణీకుల సంఖ్య అధికంగ ఉంటోంది. వారు, రైల్లోని ప్రయాణీకులకు భద్రత కల్పించడంలోనూ విఫలమవుతున్నారు. పైపెచ్చు రైలు ప్రమాదాలు, విధ్వంసాల ఘటనల్లో ఇటు రైల్వే పోలీసులు,అటు రైల్వే అధికారులు పరస్పరం పొంతనలేని ప్రకటనలు చేస్తుండటం గమనార్హం.

రెబల్స్ తప్పుకోవాలి మాట వినకుంటే వేటు తప్పదు



తూర్పుగోదావరి, మేజర్‌న్యూస్ః కాకినాడ మున్సిపల్ ఎన్నికలలో ఉన్న రెబల్స్ తప్పుకోవాలి మాట వినకుంటే వేటు తప్పదంటూ డిప్యూటీ సీఎం చినరాజప్ప నిమ్మకాయల చినరాజప్ప హెచ్చరించారు. శనివారంనాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు కాపులను బీసీల్లో చేరుస్తారని తెలిసే క్రెడిట్ కోసం ముద్రగడ ఎత్తుగడలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు. అభివృద్ధి ఫలాలు అందాలంటే కాకినాడ మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఓటర్లను చినరాజప్ప అభ్యర్థించారు. పొత్తులో భాగంగా బీజేపీకి ఇచ్చిన తొమ్మిది వార్డుల్లో రెబల్స్ తప్పుకోవాలి మాట వినకుంటే వేటు తప్పదని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం హెచ్చరించారు.

రాజీనామాకు సిద్ధమే



నంద్యాల, మేజర్‌న్యూస్ః పార్టీ ఫిరాయించిన నేతలంతా రాజీనామా చేయాలని వైసీపీ నేతలు గత కొన్నిరోజులుగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఫిరాయింపుల వ్యవహారంపై ఇటీవల వైసీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీ గూటికి చేరిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాజీనామా, ఎన్నికలకూ ఎప్పుడూ సిద్ధవే. ఇవాళేమీ కొత్తగా ఎన్నికలు చూడట్లేదంటూ చెప్పుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు మా నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించి టీడీపీలోకి వచ్చామని, పదవుల కోసం రాలేదని బుడ్డా పేర్కొన్నారు. ఇప్పటికే దాదాపు సుమారు ఎనిమిది సార్లు ఎలక్షన్లు చూశామన్నారు. మా ప్రజలు ఏ నియోజకవర్గం నుంచి అయినా సరే స్పష్టమైన మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఈసీని తప్పుదోవపట్టిస్తున్న జగన్


ఎంపీ కేశినేని నాని



విజయవాడ, మేజర్‌న్యూస్ః జగన్ ఈసీని తప్పుదోవ పట్టిస్తున్నారని టీడీపీ ఎంపీ కేశినేని నాని ఆరోపించారు. సీఎంకు ఆహారం తెచ్చే వాహనం పై తప్పుడు ఆరోపణలు చేశారని, వైసీపీ దొంగల ముఠా నంద్యాలలో తిష్టవేసి విమర్శలు చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ మౌత్ పీస్‌లా మారిన సాక్షి పేపర్, సాక్షి టీవీని బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని, నంద్యాలలో వైసీపీ ఓటమి ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. జగన్ కుయుక్తులు నంద్యాలలో పనిచేయవని కేశినేని నాని అన్నారు. ఓటమి భయంతో వైసీపీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని ఎంపీ కొనకళ్ల నారాయణ మండిపడ్డారు. చంద్రబాబు వ్యక్తిగత వాహనంపై ఆరోపణలు చేసి అభాసు పాలయ్యారని ఎద్దేవా చేశారు. జగన్‌ది హత్యా రాజకీయాల చరిత్ర అని జగన్‌పై 16 కేసులున్నాయని, జైలుకెళ్లడం ఖాయమని నారాయణ జోస్యం చెప్పారు.

సింగిల్ చపాతి చంద్రబాబుకు ప్యాంట్రీ కారా?

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నంద్యాల, మేజర్‌న్యూస్ః ఎన్నికల వేళ నోట్ల కట్టలతో రోడ్లపై తిరుగుతూ తెలుగుదేశం పార్టీ నేతలు, ముఖ్యమంత్రి చంద్రాబునాయుడు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మండిపడ్డారు. అనుమానమున్న వాహనాలను తనిఖీ చేయిస్తే టీడీపీ నేతలకు ఉలుకెందుకని ప్రశ్నించారు. నంద్యాలలో శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన గాజుల పల్లెమెట్ట ఘటనలో చంద్రబాబు ప్యాంట్రీ కారును మాత్రమే తనిఖీ చేసి, కారు, బస్సులను చెక్ చేయకుండా వదిలేశారని తెలిపారు. తినేది సింగిల్ చపాతి నేకదా, రోజుకు ఒక్క చపాతి మాత్రమే తినే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా ప్యాంట్రీకారు అవసరమా అని శ్రీధర్‌రెడ్డి ప్రశ్నించారు. మూడున్నరేళ్లుగా నంద్యాలవైపునకు కన్నెత్తి చూడని చంద్రబాబు ఎన్నికల సమయంలో మళ్లీ ప్రజల ముందుకు వచ్చి అవే మాయ మాటలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్‌లోకి ఒక్క ముస్లింను కూడా తీసుకోని ఆయన నంద్యాలలో ముస్లింలకు ఏదో చేస్తానని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మూడున్నరేళ్లుగా చంద్రబాబు చేస్తోన్న మోసాలకు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని, కాపులు, ముస్లింలు, మిగతావారంతా ఒక్కటై టీడీపీని ఓడించాలని పిలుపునిచ్చారు. వీళ్ల(టీడీపీ) అక్రమాలను కళ్లారా చూసిన ఓటర్లు రేపు తలవంచుకుని పోలింగ్ బూత్‌లోకి వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తారన్నారు. చంద్రబాబుకు బుద్ధిచెబుతారు. వైసీపీ గెలుపే ప్రపంచానికి నిజమైన వార్త అవుతుంది అని వ్యాఖ్యానించారు.


అధికార పార్టీ నేతలతో అమిత్‌షా మైండ్‌గేమ్

- టీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరికలు?
- మీడియాకు లీకులిస్తున్న కమలనాథులు
- అరవింద్ ఇచ్చిన ప్రకటనతో డీఎస్‌కు తంటా
- బీజేపీలో చేరనున్న డీఎస్‌తనయుడు అరవింద్?

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణలో బీజేపీ బలోపేతానికి ఆపార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా యాక్షన్‌ప్లాన్ రెడీ చేస్తున్నారు. దానిలో భాగంగానే అధికారపార్టీ నేతలతో ఆయన మైండ్‌గేమ్ ఆడుతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ ఆరుమంది ఎంపీలు, కాంగ్రెస్ నుంచి పలువురు ఎమ్మెల్యేలు, త్వరలో బీజేపీలో చేరే అవకాశాలున్నాయన్న అమిత్‌షా వ్యూహంలో భాగంగా కమలనాథులే మీడియాకు లీక్‌లిస్తున్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన నేతలు బీజేపీలో చేరనున్నారన్న లీక్‌లకు కొన్ని మీడియా ఛానెళ్లు అధికప్రాధాన్యతనిస్తూ, ప్రత్యేక కథనాలు వండివారుస్తున్నాయి. టీఆర్ఎస్‌లో తనకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని భావిస్తోన్న రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ తిరిగి కాంగ్రెస్‌లో చేరనున్నారన్న ప్రచారం జరుగుతున్న తరుణంలో ఆయన రెండవ తనయుడు ధర్మపురి అరవింద్, ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ ఇచ్చిన వ్యాపార ప్రకటనిప్పుడు హాట్ టాఫిక్‌గా మారింది. తాను కాంగ్రెస్‌లో చేరేది లేదంటూ డీఎస్ వివరణ ఇచ్చుకున్నప్పటికీ, ఫలితం లేకుండా పోయింది. పనిగట్టుకుని కొంతమంది అదేపనిగా ప్రచారాన్ని చేస్తున్నారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ డీఎస్ రెండవ తనయుడు అరవింద్ ఒక ఇంగ్లీష్ దినపత్రికకు ఇచ్చిన ప్రకటన ఆయన్ని మరింత ఇబ్బందుల్లోకి నెట్టింది. ఆ ప్రకటన తనకు సంబంధం లేదని డీఎస్ చెప్పిన ఎవరు వినిపించుకునేవారే లేకుండాపోయారు. దాంతో అరవింద్ రంగంలోకి దిగి కేవలం దేశభక్తి అంశంపైనే సదరు వ్యాపార ప్రకటనను ఇచ్చినట్లుగా వివరణ ఇచ్చుకున్నారు. దీంతో కేవలం అరవింద్ ఒక్కరే బీజేపీకి దగ్గరవుతున్నారా? లేక డీఎస్ కుటుంబం మొత్తం బీజేపీలో చేరనుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ధర్మపురి అరవింద్ బీజేపీలో చేరి నిజామాబాద్ ఎంపీగా పోటీ చేస్తారని కొందరు ఏకంగా ప్రచారం చేసేస్తున్నారు. అరవింద్ గత కొన్ని రోజులుగా అమిత్ షాకి టచ్‌లో ఉన్నారని, పార్టీలో చేరికలో భాగంగానే పేపర్లలో భారీ యాడ్స్ ఇచ్చారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇక అరవింద్ యాడ్ చూసి జిల్లా బిజెపి నేతలు పెద్ద ఎత్తున ఆయన చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.



ప్రజలను ఆలోచింపచేసిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



(నంద్యాల నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : నంద్యాల ప్రచారంలో సీఎం చంద్రబాబు నవ్వుతూ ప్రతిపక్షనేత జగన్ నరాలు తెంచారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటలు యుద్ధం సహజంగా జరుగుతూ ఉంటుంది. అయితే ఈ విమర్శలు ఒక్కోసారి శతి మించి పోతుంటాయి. అసెంబ్లీలో అయితే కుర్చీలు విరుసుకునేంత పని చేస్తారు. కొన్ని సందరాల్లో గల్లాలు పట్టుకునేందుకు కూడా వెనుకాడని రోజులున్నాయి. అయితే నంద్యాల ఎన్నికల ప్రచారంలో జగన్ రాజకీయ ఆరోపణలు దాటి చంపండి, ఉరివేయండి, బట్టలు లూడదీయండి అని పరుషపదజాలంతో చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. జగన్ తీరును జాతీయ మీడియాలు సైతం ఎండగట్టాయి. అయితే ఇదే నంద్యాల ఎన్నికల ప్రచారం చంద్రబాబు తన ప్రచారంలో జగన్‌పై నవ్వుతూ సెటైర్లు విసిరారు. "జగన్ వచ్చి ఏం చెబుతున్నారు.. ప్రజలకు మంచి చేస్తున్న తనను నడిరోడ్డుపై కాల్చేయాలంటున్నాడు.. ఉరివేయాలంటున్నాడు.. బట్టలూడదీస్తా అంటున్నాడు.. తమ్ముళ్లూ.. మీరే ఆలోచించండి" అంటూ సీఎం సభికులను ఆలోచింపజేశారు. జగన్ అసెంబ్లీకి తప్ప ఒక్క రోజైనా అమరావతికి రాలేదని, నంద్యాలలో జగన్ 11 రోజులుగా వీధి వీధి తిరుగుతున్నారని ఆరోపించారు. వైఎస్ కుటుంబం పులివెందులలో శాంతి లేకుండా చేసిందని, నంద్యాలను నెం.1 చేయడమే లక్ష్యమని చంద్రబాబు భరోసా ఇచ్చారు. నంద్యాలకు శిల్పా మోహన్‌రెడ్డి ఏమీ చేయలేదని, కౌన్సిల్ ఛైర్మన్ పదవి ముస్లింలకు కేటాయిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత అనారోగ్యంతో చెన్నై ఆసుపత్రిలో మరణించిన పరిస్థితులపై నెలకొన్న వివాదం సమసిపోయేలా కనిపించడం లేదు. డిసెంబర్‌లో ఆమె మరణానంతరం అఖిల భారత అణ్ణా ద్రావిడ మున్నేట్ర కళగం (ఎఐఎడిఎంకె)లో అధికారం కోసం కుమ్ములాటలు మొదలైన తరువాత ఆ వివాదం వెనుకపట్టు పట్టిన సూచనలు కనిపించాయి. జయలలిత సజీవంగా ఉన్నప్పుడు ఆమెకు నమ్మిన బంటుగా గణుతికెక్కిన మాజీ ముఖ్యమంత్రి ఒ పన్నీర్‌సెల్వం ఆమె మృతిపై న్యాయ విచారణకు పట్టుబట్టారు. కాని రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎడప్పాడి కె పళనిస్వామి అందుకు ససేమిరా అంటూ వచ్చారు. ఆ ఇద్దరు నేతలు మరొక వైపు ఎవరికి వారు పట్టు కోసం పాకులాడుతూనే కేంద్రంలో ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీని మంచి చేసుకోవడానికి ప్రయత్నాలు సాగించారు. వేర్వేరు సందర్భాలలో రెండు వర్గాల నేతలు పళనిస్వామి, పన్నీర్‌సెల్వం అటు ప్రధాని నరేంద్ర మోడీతోను, బిజెపి అధ్యక్షుడు అమిత్ షాతోను, మరి కొందరు అగ్ర నేతలతోను భేటీలు జరిపారు."

జయ మృతిపై దర్యాప్తు రాజకీయం

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత అనారోగ్యంతో చెన్నై ఆసుపత్రిలో మరణించిన పరిస్థితులపై నెలకొన్న వివాదం సమసిపోయేలా కనిపించడం లేదు. డిసెంబర్‌లో ఆమె మరణానంతరం అఖిల భారత అణ్ణా ద్రావిడ మున్నేట్ర కళగం (ఎఐఎడిఎంకె)లో అధికారం కోసం కుమ్ములాటలు మొదలైన తరువాత ఆ వివాదం వెనుకపట్టు పట్టిన సూచనలు కనిపించాయి. జయలలిత సజీవంగా ఉన్నప్పుడు ఆమెకు నమ్మిన బంటుగా గణుతికెక్కిన మాజీ ముఖ్యమంత్రి ఒ పన్నీర్‌సెల్వం ఆమె మృతిపై న్యాయ విచారణకు పట్టుబట్టారు. కాని రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎడప్పాడి కె పళనిస్వామి అందుకు ససేమిరా అంటూ వచ్చారు. ఆ ఇద్దరు నేతలు మరొక వైపు ఎవరికి వారు పట్టు కోసం పాకులాడుతూనే కేంద్రంలో ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న భారతీయ జనతా పార్టీని మంచి చేసుకోవడానికి ప్రయత్నాలు సాగించారు. వేర్వేరు సందర్భాలలో రెండు వర్గాల నేతలు పళనిస్వామి, పన్నీర్‌సెల్వం అటు ప్రధాని నరేంద్ర మోడీతోను, బిజెపి అధ్యక్షుడు అమిత్ షాతోను, మరి కొందరు అగ్ర నేతలతోను భేటీలు జరిపారు. ఆ రెండు వర్గాలతో విడివిడిగా సంబంధాలు కొనసాగించడం కన్నా వాటిని ఏకం చేస్తేనే తమకు మరింత ప్రయోజనమని భావించిన బిజెపి అందు కోసం వారిపై పరోక్షంగా ఒత్తిడి తీసుకువచ్చింది. పళనిస్వామి వర్గంతో విలీనానికి పన్నీర్ సెల్వం వర్గం మూడు షరతులు విధించింది. ఆ షరతులకు తొలుత అంగీకరించని పళనిస్వామి తరువాత మెత్తపడనారంభించారు. ఈ నేపథ్యంలోనే ఆయన గురువారం కీలక నిర్ణయం తీసుకున్నారు. జయలలిత మృతికి దారి తీసిన పరిస్థితులపై న్యాయ విచారణకు ముఖ్యమంత్రి పళనిస్వామి ఆదేశించారు. ఇందు కోసం ఏక సభ్య కమిషన్‌ను నియమించనున్నట్లు ఆయన ప్రకటించారు. రిటైర్డ్ న్యాయమూర్తి కమిషన్‌కు సారథిగా ఉంటారని ఆయన తెలిపారు. ఒక రాజకీయ డిమాండ్‌కు రాజకీయ స్పందనగా సిఎం చర్య కనిపిస్తోంది. జయలలితను చెన్నైలో కార్పొరేట్ ఆసుపత్రికి తరలించినప్పటి పరిస్థితుల గురించి, 75 రోజుల చికిత్స అనంతరం ఆమె మరణం గురించి రకరకాల వార్తలు వచ్చాయి. కాని, జయలలితను ఆసుపత్రిలో చేర్చినప్పుడు ఆమెకు సాధ్యమైనంతగా ఉత్తమ వైద్య చికిత్స లభించిందనడంలో లేశమైనా సందేహం లేదు. అయితే, జయలలిత మృతిపై దర్యాప్తు గురించి భయపడేది ఎవరంటే ఆమెను ఆసుపత్రికి హుటాహుటిని తరలించవలసిన పరిస్థితి రావడానికి బాధ్యులు. 2016 డిసెంబర్ 5న గుండె పోటుకు గురయ్యేంత వరకు జయలలిత ఆరోగ్య పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని వార్తలు వచ్చాయి. జయ నివాసం 'వేద నిలయం' వాసిగా శశికళ ఆమె చికిత్స విషయమై మరింత శ్రద్ధ వహించి ఉండవలసిందని అభిప్రాయం తొలగడం కష్టమే. దర్యాప్తు కమిషన్ కూడా ఆ సంగతి నిర్ధారించే అవకాశం లేకపోలేదు. అయితే, న్యాయ విచారణకు ఆదేశించడం వెనుక ప్రధాన ఉద్దేశం పన్నీర్‌సెల్వం నేతృత్వంలోని వర్గం ఎఐఎడిఎంకె (పిటిఎ) తమ రెండు వర్గాల విలీనానికి విధించిన మూడు షరతులలో ఒకదానిని నెరవేర్చడం. వికె శశికళ సోదరి కుమారుడు టిటివి దినకరన్‌ను పార్టీ ఉప ప్రధాన కార్యదర్శి పదవిలో నుంచి మొదట తొలగించిన పళనిస్వామి ఆ తరువాత మరొక షరతును కూడా నెరవేర్చారు. జయలలిత నివాసం 'వేద నిలయం'ను సార్వత్రిక స్మారక కేంద్రంగా చేస్తున్నట్లు సిఎం ప్రకటించారు. మంత్రి పదవులు, పార్టీ పదవులపై బేరసారాలు ఆడేందుకు ముందుగా ఈ డిమాండ్లు తెరపైకి తెచ్చారు. అయితే, వీటిని అంగీకరించడం ద్వారా విలీనం దిశగా కదిలేందుకు పన్నీర్‌సెల్వంపైకి పళనిస్వామి తిరిగి ఒత్తిడి తీసుకువచ్చారని అనిపిస్తోంది. శశికళ కుటుంబానికి దూరంగా జరగడం అధికార ఎఐఎడిఎంకె వర్గానికి తప్పనిసరి చేయడం ఎఐఎడిఎంకె (పిటిఎ) డిమాండ్ల ప్రధాన లక్ష్యం. ఇప్పుడు విలీనం ప్రయోజనాల దృష్ట్యాను, కేంద్రంలో బిజెపి సారథ్యంలోని ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించడం కోసం ఎఐఎడిఎంకె (అమ్మ) వర్గం అలా చేసినట్లుగా కనీసం ప్రజల దృష్టికి తెచ్చినట్లయింది. రెండు వర్గాల విలీనం పార్టీ ఎన్నికల చిహ్నం రెండు ఆకుల గుర్తు పునరుద్ధరణకు మార్గం సుగమం చేస్తుందని ఆశిస్తున్నారు. పళనిస్వామి శిబిరంతో తమ వర్గం విలీనం విషయమై పన్నీర్‌సెల్వం వర్గం ఎంఎల్‌ఎలు రాజీలేని వైఖరి ప్రదర్శించారు. అధికారంలో కొనసాగడానికి ఇది అవసరమని వారి వాదన. ఎందుకంటే సిఎం పళనిస్వామికి విధేయులైన శాసనసభ్యులు అధిక సంఖ్యలో ఉన్నారు.

మరొక వైపు ఎఐఎడిఎంకెలోని రెండు వర్గాలు విలీనం కావాలని బిజెపి కోరుకుంటోంది. అలా విలీనం జరిగేలా పన్నీర్‌సెల్వం వర్గంపై బిజెపి మరింత ఒత్తిడి తీసుకువస్తుండవచ్చు. ఏమైనా, జయలలితకు ఏకైక రాజకీయ వారసునిగా గుర్తింపు సాధించాలని పన్నీర్‌సెల్వం ఇక ఎంత మాత్రం ఆశించజాలరు. అధికారంలో ఉంటే లభించే ప్రయోజనాలు లేకుండా అదే పనిగా ఎదురుతెన్నులు చూస్తుండడం పన్నీర్‌సెల్వం శిబిరంలోని ఎంఎల్‌ఎలకు విసుగు తెప్పిస్తోంది. జయలలిత మృతిపై న్యాయ విచారణకు పన్నీర్‌సెల్వం డిమాండ్ చేయడం వల్ల అసలైన రాజకీయ లాభాలు దక్కాలంటే జయలలితను ఆసుపత్రిలో చేర్పించడానికి ముందు రోజులలో ఆమె పట్ల శశికళ శ్రద్ధ తీసుకోవడంలో కొన్ని లోపాలను విచారణ బహిర్గతం చేయవలసి ఉంటుంది. పన్నీర్‌సెల్వం వర్గంలోని నాయకులు కొంత మంది సిబిఐ దర్యాప్తును కోరుతున్నారు. కేంద్రం పనుపున సిబిఐ ఆ పని చేస్తుందని వారు ఆశిస్తున్నట్లున్నారు. అయితే, సమైక్య ఎఐఎడిఎంకెతో వ్యవహారాలు సాగించడానికి వీలు కలిగించే వ్యూహాన్ని బిజెపి అనుసరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఎఐఎడిఎంకెలోని రెండు వర్గాలు ఒకటైతే మిత్ర పక్షంగా లొంగదీసుకోవచ్చని బిజెపి ఆలోచన. ఆ రెండు వర్గాలు వేటికి అవి పంతానికి పోయి తమను తాము నాశనం చేసుకోకుండా చూడడం బిజెపి వ్యూహం కూడా. అలా కాకుండా వేరే ఏది జరిగినా రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షం ద్రావిడ మున్నేట్ర కళగం (డిఎంకె) రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చడమే అవుతుంది. డిఎంకె క్రితం సంవత్సరం శాసన సభ ఎన్నికలలో స్వల్ప తేడాతో ఓడిపోయిన విషయం విదితమే. దీర్ఘ కాలిక లక్ష్యం అమలులో తమిళనాడులో స్వల్ప కాలిక రాజకీయ ప్రయోజనాలు వదులుకోవడానికి బిజెపి సుముఖంగా లేదన్నది సుస్పష్టం. ఏమైనా తమిళనాడు అవినీతి పంకిలం నుంచి బయటపడి పురోగతి దిశగా సాగాలంటే శశికళను, ఆమె సన్నిహిత బంధువులను అధికారానికి దూరంగా ఉంచడం ప్రధానం.

ఇంకెన్నాళ్లు ఈ అధ్వాన స్థితి ?

నర్సింహ్మ ప్రసాద్ గొర్రెపాటి

- హీరోషిమా, నాగసాకిల్లో 3.5 లక్షల మంది మరణం
- సమస్యలను అధిగమించి అభివృద్ధి చెందిన సింగపూర్
- భారత్‌లో తాగునీటి నాణ్యత అధ్వానం
- ఫేస్‌బుక్ వినియోగంలో ప్రథమ స్థానం
- అత్యధికంగా ఆత్మహత్యలు జరిగే దేశం మనదే

70 ఏళ్ళ నుంచి చెప్పుకుంటూనేవున్నాం ఎంత కష్టపడి స్వతంత్రం తెచ్చుకు న్నామో. నేటికి చెబుతూనే ఉన్నాం మన సర్వ రోగాలకు కూలబడ్డ వ్యవస్థలకు, కులపిచ్చికి, మత విద్వేషాలకు, ప్రాంతాల పైత్యానికి నాటి బ్రిటిష్ పాలన, వారి ఎత్తుగడలు, శాసనాలే కారణమని. మరో వందేళ్ళు కూడా ఇలానే నెట్టుకురాగల నమ్మించగల నైపుణ్యం ఈ దేశ నాయకులకు, నమ్మే బుద్ధిమాంద్యం ఈ దేశ ప్రజలకు పుష్కలంగా ఉంది. వాస్తవాలను జీర్ణించుకోలేని అజీర్ణ దేశభక్తులకు, భ్రమలలో బ్రతకడమే భారతీయతగా భావించేవారికి వాస్తవాలను తెలిపేవారు దేశద్రోహులుగాను, ఆత్మవిమర్శ చేసుకోమనేవారు విదేశీతొత్తులుగాను కనబడుతున్నారు.

మన దేశానికి స్వతంత్రం రావడానికి సరిగ్గా రెండేళ్ల ముందు అంటే 1945 ఆగష్టు 6న జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అమెరికన్ దళాల వారు 2వ ప్రపంచ యుద్ధం (193945) చివరలో ప్రపంచంలోనే మొదటి సారిగా అణుబాంబులు వేసారు. దానితో 90 శాతం నగరం భస్మీపటలమై 80 వేల మంది వెంటనే చనిపోయారు. పదుల వేలల్లో గాయాల పాలైనవారు, రేడియేషన్ ప్రభావానికి గురైనవారు, ఆ తరువాత చనిపోయారు. మొత్తం 3 లక్షల యాభైవేల మంది హిరోషిమా నగర జనాభాలో లక్ష నలభై వేల మంది చనిపోవడంతో శవాల దిబ్బగా మారింది నాటి హిరోషిమా. అంచనా వేసుకోవటానికి వచ్చిన విపత్తుని ఎలా ఎదుర్కోవాలి, ఏం చేయాలో కూడా తెలియని అగమ్య స్థితిలో ఏడవటానికి కళ్ళలో నీళ్ళు కూడా రాని అత్యంత దయనీయ స్థితిలో ఉన్న నాటి జపాన్ నేడు, ప్రపంచంలోనే తిరుగులేని ఆర్థిక స్థితికి చేరుకుంది. కారణం క్రమశిక్షణ, కఠోర పరిశ్రమ, కొత్త ఆలోచనలు.

ఆగస్టు 9, 1965 అంటే మనం స్వతంత్ర్యం తెచ్చుకున్న 18 ఏళ్ళకి మలేసియా నుంచి వేరుపడి స్వతంత్ర్యం దేశంగా సింగపూర్ అవతరించింది. దేశాన్నైతే తెచ్చుకున్నారు గాని, అనేక రకాల సమస్యలు వాళ్ళను వెంటాడాయి. నిరుద్యోగం, నివాస గృహలేమి, ముఖ్యంగా సహజ వనరుల లేమి, దాని కన్నా మించి భూమి కొరత. అపరిశుభ్రత, ఆకలితో అలమటించిన సింగపూర్‌ని అత్యంత చిన్నదైన భూభాగం కలిగిన సింగపూర్‌ని అద్వితీయ ఆర్థికశక్తిగా, అవినీతి రహిత దేశంగా పరిశుభ్రతకు మారుపేరుగా, ప్రపంచ పటంలో నిలబెట్టిన ఖ్యాతి లీకువాన్ ది, ఆయన వెన్నంటి ఉన్న సింగపూర్ ప్రజలది. 700 చ॥కి॥మీ॥ విస్తీర్ణంలో ఉన్న ఒక చిన్న దీవి నేటికి మంచినీటి కోసం మలేషియాపై ఆధారపడ్డ దేశం, సాగుచేసుకోవడానికి అరెకరం విస్తీర్ణం కూడా లేని సింగపూర్, ఆసియాలో అభివృద్ధి చెందిన దేశంగా నిలిచింది.

1960ల్లోను అంతంత మాత్రంగా ఉన్న దుబాయ్ నేడు అభివృద్ధికి చిరునామా. నిన్న మొన్నటి వరకు తమిళ ఈలం తీవ్రవాద సమస్యతో నిత్యం సతమతమైన శ్రీలంక సైతం నేడు పరిశుభ్రత నియమాలు పాటించడం, అక్షరాస్యత లాంటి విషయాల్లో మనకన్నా చాలా మెరుగ్గా ఉంది. మనం ఏం సాధించామంటే క్రికెట్ లో ఎన్ని ఆటలు గెలిచాం? సచిన్ ఎంత గొప్ప క్రికెటర్? అతని ఆదాయమెంత? రిలయన్స్ అంబానీలు ఆసియాలోనే అత్యంత సంపన్నులు, మన సినిమా వాళ్ళు, నాయకులు కూడా ప్రపంచ కుబేరుల్లో ఉంటారు కదా అని అమాయకంగా అనకండి. సాధించడమంటే వ్యక్తులుగా కాదు, దేశంగా మనం ఈ రంగంలో ముందున్నామని ప్రపంచానికి సగర్వంగా చెప్పటం. వివిధ అంశాలలో ప్రపంచంలో మనం ఏ స్థానాల్లో ఉన్నామో మనమేం సాధించామో కూడా తెలుసుకుందాం. త్రాగునీరు నాణ్యత గురించి ప్రపంచంలోని 122 దేశాలలో సర్వే నిర్వహిస్తే భారత్ స్థానం అట్టడుగున 120.అలాగే త్రాగునీరు సౌలభ్యంలో 180 దేశాల్లో 133వ స్థానంలో ఉన్న భారత్ ఫేస్‌బుక్ వినియోగంలో మాత్రం మొదటి స్థానంలో ఉంది. అక్షరాస్యత పాకిస్తాన్ 56.4, భారత్ 72.1, ఇరాక్ 79.7, శ్రీలంక 92.6, చైనా 96.4.

హారన్‌లు మోగించడంలో మొదటి స్థానంలో ఉన్న భారత్ రోడ్డు ప్రమాదాలలోను చైనాను వెనక్కి నెట్టి మొదటి స్థానంలో ఉంది. ప్రపంచంలో



జరిగే ప్రమాదాల్లో 10% భారత్‌లోనే జరుగుతున్నాయి. ఏటా 1,35,000 మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడం, మద్యం త్రాగి వాహనాలు నడపడం ముఖ్యంగా రహదారి నియమ నిబంధనలు పట్టించుకోకపోవడం ముఖ్య కారణాలు. అత్యధికంగా ఆత్మహత్యలు జరుగుతున్న దేశం కూడా భారతదేశమే. ఏటా సగటున 2,58,000 మంది వివిధ కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

మహిళలకు అత్యంత అనుకూలంగా ఉన్న దేశాల్లో కెనడా ప్రథమ స్థానంలో ఉండగా అత్యంత అననుకూల దేశాల్లో భారత్ ప్రథమ స్థానంలో ఉంది. బాల్య వివాహాలు, భ్రూణహత్యలు, మహిళలు, ఆడపిల్లల అక్రమ రవాణా దీనికి కారణం. ప్రపంచంలో సంతోషంగా ఉండే దేశాల్లో సోమాలియా 76, చైనా 83, పాకిస్తాన్ 92, ఇరాన్ 105 ర్యాంకుల్లో ఉండగా భారత్ 108 వ ర్యాంకులో ఉంది. ఇక చివరగా మహిళలకు అత్యంత ప్రమాద భరితమైన దేశాల్లో భారత్ స్థానం 4. భూలోక స్వర్గంగా భావిస్తూ, ఈ గాలి, ఈ నేల, ఈ నీరు అని పరవశించి పాడుకునే దేశంలో పరిస్థితులు, వాస్తవాలు పైన చెప్పిన విధంగా ఉన్నాయి. యత్రనార్యంతు పూజ్యయంతే అని పుస్తకాల్లో ఎవరో రాసిన దాన్ని బట్టి పట్టి అప్పజెప్పే చోట మహిళల వాస్తవ స్థితి ఇంత అధ్వాన్నంగా ఉంది. జపాన్ వాళ్ళు ఆటంబాంబు ద్వారా వచ్చిన వినాశనాన్ని జయించగలిగారు కాని, మకిలి పట్టిన మన భావజాలం నుంచి మనం బయటపడలేకపోతున్నాం. స్వోత్కర్ష, పరనింద మన మందగమనానికి, వినాశనానికి ముఖ్య కారణాలు. మూఢ నమ్మకాలు, సంప్రదాయాలు, ఆచారాలు అనాచారాలు కలగలిసిపోయిన ఆలోచనలు, పద్ధతులు ఏవీ విడగొట్టలేని దైన్యస్థితి. ప్రభుత్వాలు బాణామతి, చేతబడి లాంటివి నమ్మరాదని ఓ వైపు ప్రచారం చేస్తూ, మరో వైపు ప్రభుత్వాధినేతలు యాగాలు, హోమాలు, పూజలు చేయించే చిత్రమైన పరిస్థితి. యాగాలు, హోమాల వల్ల ఉపయోగం ఉంటుందని నమ్మే వాళ్ళు బాణామతి, చేతబడుల వల్ల ఉపయోగం ఉండదని ఎలా చెప్పగలరు? యథా రాజా! తథా ప్రజా! అందుకే ఈ మధ్యన హైదరాబాద్‌లోని ఓ ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు అపమృత్యు యాగమో ఏదో చేశారట. ఇక అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెపకుంటున్నా వాస్తవానికి ప్రజాస్వామ్యం కులం అనే పంజరంలో బందీ అయింది. వ్యక్తి విలువల కన్నా సేవా భావం కన్నా కులం ఆర్థిక అంగ బలాలే చాలా వరకు గెలుపోటములు నిర్ణయిస్తున్నాయి. ఈ మధ్య ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో అత్యాచారం కేసులో నిందితుడిగా ఉండి, పరారీలో ఉన్న అప్పటి మంత్రి గాయత్రి ప్రజాపతి 59 వేల ఓట్లు సాధించగా ప్రపంచమే ఉక్కు మహిళగా గుర్తించిన మణిపూర్ మహిళ ఇరోమ్ షర్మిళ కు 90 ఓట్లు మాత్రమే రావటం భారత ప్రజాస్వామ్యంలోని ప్రజల ఆలోచనా విధానాన్ని ప్రతిబింబిస్తోంది. ఇక చట్టాలు, న్యాయాలు వగైరా వ్యవహారాలు సామాన్యులు అందుకోలేనంత ఎత్తులో అత్యంత విలువైన వ్యవహారాలుగా మారి, విలువలు పోగొట్టుకుంటున్నాయి. దేశంలోని వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు దాదావు 3 కోట్లు. ఓ జీవిత కాలానికి కూడా తీరేవా ఇవి? ఇక అవినీతి ఓ నేరం అనే స్థాయిని దాటి ఎపడోనే ఓ హక్కుగా మారిపోయింది. నైతికత అనే ప్రస్తావన లేదిపడు. ఒకపడు అవినీతి పరుణ్ణి వెలివేసినట్టు చూసే స్థితి నుంచి అభిమానంతో కౌగిలించుకొని హారతి పట్టి ఆహ్వానించే స్థితికి ఎదిగింది భారత సమాజం. స్వతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్ళు అయినా మన ప్రాధాన్యతలు ఇంకా అప్పటి కాలంలోని ఆకలి, అపరిశుభ్రత, పేదరికం, నిరుద్యోగం, వగైరాల దగ్గరే ఉన్నాం. స్వతంత్ర్యం రావడానికి ముందే గాంధీ ఓ సందర్భంలో దేశానికి స్వత్రంత్యం ఎంత ముఖ్యమైనదో పరిశుభ్రత దాని కన్నా ముఖ్యమైనదని ప్రకటించి కాశీలోని ఆలయ ప్రాంగణంలో పేరుకున్న అపరిశుభ్రతని చూసి ఆలయ పూజారిని వివరణ కోరినందుకు ఆ పూజారే గాంధీని దూషించారట. ఇప్పటికీ అదే పరిస్థితి. ఎవరూ ఎవరి మాటా వినరు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన దేశంలో మెజారిటీ ప్రజలకు స్వతంత్రతకు విశృంఖలానికి తేడా తెలియని పరిస్థితి రాంగ్ రూట్‌లో వెళ్తూ ప్రమాదాలు చేసే వాళ్ళతో మొదలుపెడితే అవినీతి పరులు, దోపిడీ దొంగలు, అసాంఘిక శక్తులు కూడా తమ హక్కుల గురించి వాదించుకోగలిగినంతగా మన ఆలోచనలు దిగజారాయి. దేశభక్తి అంటే దేశాన్ని పొగడటం, అతిశయాలు చెప్పటం, ఇతర దేశాలను దూషించడం, వారి ప్రతిభను గుర్తించక పోవడం, వారు సాధించినవి మనం ఏనాడో చేసేసామని వేదాల్లో ఉన్నాయని వాగ్వివాదం చేయడం ఆగస్టు 15, జనవరి 26 న జెండా ఎగరవేయడం, క్రికెట్ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే టపాకాయలు కాల్చడం లాంటివే అయితే సంతేషమే. కాని పైన చెప్పినవి మాత్రమే చేయడం వల్ల దేశానికి ఏ మాత్రమైనా ఉపయోగం ఉంటుందా? ప్రపంచ పటంలో ఎక్కడున్నాయో కూడా తెలియని దేశాలు సరిగ్గా పేరు కూడా మిగతా ప్రపంచానికి తెలియని దేశాలు, ఒలింపిక్స్‌లో మెడల్స్ సాధిస్తుంటే వంద కోట్ల జనాభా ఒకటో అరో మెడల్స్ సాధిస్తే, సాధించినవాళ్ళు ఏ కులానికి చెందిన వాళ్ళు? ఏ ప్రాంతానికి చెందిన వాళ్ళు అని వెతకడం, సాధించిన వాళ్ళ సామాజిక కోణాలను బట్టి ప్రభుత్వాలు బహుమతులను అందచేయడం నాగరికత అవుతుందా? మా తాతలు నేతులు తాగారు, త్రేతాయుగంలోనే మా దగ్గర విమానాలున్నాయి అన్నీ వేదాల్లోనే ఉన్నాయి అనే అసంబద్ధ అసమర్థ ఆలోచనలను నర నరాల్లో జీర్ణించుకున్న నేను అనే అహం, అహంకారం, అహంభావం మాకే అన్నీ తెలుసు మిగతా ప్రపంచానికి నాగరికత నేర్పిందే మేము లాంటి ఆలోచనలను పాతిపెట్టి వాటి మీదే నవ భారతానికి పునాదులు వేయాలి.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 20

జననాలు

1858: ఒమర్‌ముఖ్తార్, లిబియా తిరుగుబాటునేత

1935: సి. ఆనందారామం, కథా, నవలా రచయిత్రి

1935: గౌరు తిరుపతిరెడ్డి, ప్రముఖ వాస్తునిపుణుడు

మరణాలు

1923: నారదగిరి లక్ష్మణదాసు, పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి మరియు వాగ్గేయకారుడు.

1930: చార్లెస్ బాన్నర్‌మన్, ఆస్ట్రేలియా క్రికెటర్

2012: కావు రాజయ్య, తెలంగాణ చిత్రకారుడు

సి.ఆనందరామమ్


సి.ఆనందారామం ఆగస్టు 20వ తేదీ 1935వ సంవత్సరం పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు పట్టణంలో జన్మించింది. 60 నవలలు, 100కు పైగా కథలు, కొన్ని విమర్శ గ్రంథాలు వ్రాసింది. ఈమె వ్రాసిన నవల ఆత్మబలి సంసార బంధం సినిమాగా, అదే నవల జీవనతరంగాలు టీవీ సీరియల్‌గా వచ్చింది. జాగృతి నవలను త్రిశూలం సినిమాగా, మమతల కోవెల నవలను జ్యోతి సినిమాగా తీశారు. 1958-60లో ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.ఏ. తెలుగు చదివింది. సి.నారాయణ రెడ్డి గైడుగా పి.హెచ్.డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సంపాదించింది. హోం సైన్స్ కాలేజీలోను, నవజీవన్ కాలేజీలోను కొంతకాలం పనిచేశాక 1972లో కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చేరి ప్రొఫెసర్‌గా పనిచేసింది. సుమారు 30 మంది విద్యార్థులు ఈమె ఆధ్వర్యంలో పి.హెచ్.డి చేశారు.

గౌరు తిరుపతిరెడ్డి



గౌరు తిరుపతిరెడ్డి ప్రముఖ వాస్తునిపుణుడు. గౌరు తిరుపతిరెడ్డి 1935, ఆగస్టు 20వ తేదీన కడప జిల్లా, ప్రొద్దుటూరు మండలం, బొల్లవరం గ్రామంలో గౌరు నాగిరెడ్డి వెంకటమ్మ దంపతులకు జన్మించాడు. ఇతడు వ్యాపార నిమిత్తం విజయవాడకు రైలులో వెళు తుండగా రామబ్రహ్మం అనే వాస్తు పండితుడు పరిచయమయ్యాడు. రామబ్రహ్మం బొల్లవరంలోని ఇతడి ఇంటిని పరిశీలించి వాస్తు సరిగా లేదని చెప్పడంతో ఆ ఇంటిని పడగొట్టించి రామబ్రహ్మం చెప్పిన ప్రకారం తిరిగి నిర్మించాడు. ఆసందర్భంలో ఇతడికి వాస్తు శాస్త్రం పట్ల ఆసక్తి ఏర్పడి రామబ్రహ్మం వద్ద వాస్తు మెళకువలు తెలుసుకున్నాడు. అనంతరం ఉత్తర కాశీ రాష్ట్రాలకు యాత్రలకు వెళ్లి ఆలయాలను, భవంతులను పూర్తి స్థాయిలో అధ్యయనం చేశాడు. అప్పటి నుండి వాస్తు పండితుడిగా ఎనలేని ఖ్యాతిని గడించాడు.

ఒమర్ ముఖ్తార్



ఒమర్ ముఖ్తార్ (1858 ఆగస్టు 20- సెప్టెంబర్ 16 1931) లిబియా దేశానికి చెందిన తిరుగుబాటు వీరుడు. 1912 నుండి సుమారు 20 సంవత్సరాలపాటు ఇటలీ వలసవాదానికి వ్యతిరేకంగా తిరగబాటు సలిపాడు. 1931లో ఇటలీ సైన్యానికి పట్టుబడి ఉరితీయబడ్డాడు. 1899లో ఇతర సెనుస్సీలతో కూడి, ఫ్రెంచివారికి వ్యతిరేకంగా చాడ్లో జరుగుతున్న తిరుగుబాటులో పాల్గొంటున్న రబీహ్- అజ్-జుబాౖర్ కి సహాయ కునిగా వెళ్లాడు. ఇటలీ టర్కీ 1911 యుద్ధకాలంలో, అడ్మిరల్ లూగీ ఫారవెల్లీ నాయకత్వంలోని ఇటలీ నౌకాదళవిభాగం లిబియా తీరానికి చేరింది. ఆ సమయానికి లిబియా భూభాగం టర్కీ ఒట్టోమాన్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉండేది. టర్కీ యంత్రాంగాన్నీ, బలగాలనీ లొంగిపోవలసిందిగా ఫారవెల్లీ ఆజ్ఞాపించాడు. లేనిపక్షంలో లిబియా నగరాలలో తీవ్ర విధ్వంసం సృష్టించగలనని హెచ్చరించాడు. అయితే టర్కీ బలగాలు, వారి తోడునున్న లిబియాదళాలు లొంగిపోలేదు. ఫారెవెల్లీ ఆధ్వర్యంలో దాడి జరిగిన తర్వాత, ట్రిపోలియన్లు ఇటలీకి కట్టుబడినట్టు ప్రకటించాడు. లిబియా దేశవు పది దినార్ల నోటు మీద ఒమర్ ముఖ్తార్ ముఖం ముద్రించబడి ఉంటుంది.

బీసీలలో పెరిగిన ఆత్మ గౌరవం



డా॥ చలమల్ల వెంకటేశ్వర్లు

- తెలంగాణ రాకతో కుల వృత్తులకు చేయూత
- బలహీన వర్గాలకు ప్రభుత్వం అండ
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి
- సంక్షేమ పథకాలతో బడుగులకు సహకారం
- సత్ఫలితాలనిస్తున్న నేతన్నకు చేయూత

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బడుగు బలహీన వర్గాల్లో ముఖ్యంగా బీసీలలో ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం పెరిగిందనడంలో సందేహం లేదు. ఆంధ్ర పరాయి పాలన నుండి తెలంగాణ విముక్తి ఒక ఆత్మ గౌరవం, అస్థిత్వం, స్వయంపాలన ఈ నేలకు ఆ లక్షణాలు ఉన్నాయనడంలో అతిశయోక్తి కాదు. వివిధ కులవృత్తులకు తెలంగాణ ప్రాంతం మాగాణం. నేత, గీత, గొర్ల, చేపల పెంపకం కానుండి మొదలు పెడితే గ్రామీణ ప్రాంతం మొత్తంగా వివిధ వృత్తులతో ఉండేది. కాని ప్రపంచీకరణ వచ్చాక వృత్తులన్ని ధ్వంసం అయి ఆకలి చావులు, ఆత్మహత్యలతో ఉండే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక పథకాలు తెలంగాణ సబ్బండ సమాజానికి ఒక దిక్సూచయ్యాయి. అది మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, హరితహారం, డబుల్ బెడ్రూమ్, టి.హబ్, గ్రామ జ్యోతి, నిరంతర విద్యుత్తు, ఆసరా, సన్న బియ్యం ఆహారం, రూ॥ కె.జి బియ్యం, టి.ఎస్.ఐ.పాస్, షీటీమ్, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు ఋణ మాఫీ, కెజి టు పిజి. స్వచ్ఛ తెలంగాణ మొ॥ దేశానికి ఆదర్శం. బిసి వృత్తి కులాల్లో ప్రత్యేకంగం ఆత్మ విశ్వాసం నింపే ప్రయత్నం జరుగుతున్నది. ఇది ఉమ్మడి రాష్ట్రంలో విధ్వంసమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో ప్రభుత్వం కుల వృత్తులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలనే 4 వేల కోట్లతో 86 లక్షల మంది గొల్లకుర్మలకు గొర్రెల పంపిణీ చేపడుతున్నారు. ముదిరాజ్‌ల తెలగ / గంగ పురుషులకు 70 కోట్ల చేప పిల్లలను అందిస్తున్నారు. చేనేతకు 1200 కోట్లు కేటాయించారు. ఇటీవలనే నేతన్నకు చేయూత పథకాన్ని పోచంపల్లిలో ప్రారంభించారు. గీత వృత్తిదారు / కార్మికులకు హరితహారంతో తాటి, ఈత, ఖర్జూర మొక్కలను పెంచడం గత రెండు సంవత్సరాల నుండి ప్రారంభించారు. ఎక్స్‌గ్రేషియా 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచారు. హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరిపించడం, ఇటీవలనే ఎక్సైజ్‌శృఖ మంత్రి పద్మారావు గారు ఆధునిక యంత్రాలను కేరళ మాదిరిగా తెప్పించడం జరిగింది. ఇవి ఇంకా పూర్తిగా వినియోగంలోకి రావాల్సిన పరిస్థితి వుంది. ఎంబిసిలకై కమీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తంగా బిసి కమీషన్‌ను నియమించడం జరిగింది. వృత్తులను కాపాడుకుంటూనే ఆధునికీకరణ వైపు మళ్ళుతూ విద్యను ఒక ఆయుధంగా చేసుకోవాలనే ఆశయంతో రాష్ట్రంలో బిసిలకై 119 రెసిడెన్షి



యల్ పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. ఐతే ఈ నేపథ్యంలో అనేక రకాలుగా ప్రతి పక్షపార్టీలు, విమర్శకులు విమర్శలు చేయడం కాకుండా ఎలా చేయాలో సూచించి తాత్కాలికంగా, మధ్యామిక, దూరదృష్టి, ప్రణాళికలను రూపొందించే ప్రయత్నం చేయాలి. ఇపడిపడే యూనివర్సిటీలలో దీనికై పరిశోధనలు మొదలయ్యాయి. ఈ పరిశోధనలు పూర్తి రూపం రావా లంటే ఇంకా సమయం పడుతుంది. రాష్ట్రంలో ఏ పథకాలు ప్రారంభించినా మొత్తంగా రాష్ట్రంలో మెజారిటీగా వున్న వెనుకబడిన తరగతికి చెందుతాయి అనే భావన ప్రజల్లో ఉంది. అవి కళ్యాణ లక్ష్మీ, ఒంటరి మహిళ పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ కావచ్చు. షాది ముబారక్, విద్యకై అనేక పథకాలు మొ॥ స్త్రీల అభివృద్ధికి వారిలో ఆత్మ విశ్వాసం నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఏది ప్రవే శపెట్టినా అత్యధిక సంఖ్య వున్న 50 శాతం బిసిలకి అనేది గుర్తెరగాలి. ఏ ప్రభు త్వాలు ప్రవేశపెట్టినా క్రింది స్థాయికి అందాలంటే చిత్తశుద్ధి ఉన్న పరిపాలన దిశగా అధికారులు కూడా వుండాలి. కేవలం ప్రభుత్వాలు ప్రారంభించి దీనికై క్రమశిక్షణతో సుపరిపాలన దిశగా తీసుకెళ్ళాలంటే అధికారులు అలసత్వం వీడాలి. అవినీతికి తావులేకుండా ఆయా పథకాలను ముందుకు తీసుకెళ్ళాలి. అంతేకాని ప్రతిదానికి విమర్శ చేయకుండా సరైన ప్రణాళికలతో సలహాలు, సూచనలు చేయాలి. దీనికై ప్రభుత్వంలో ఉన్న బిసి మంత్రులు ఈటెల రాజేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తీగుళ్ళ పద్మారావు గౌడ్ మరియు జోగు రామన్నలు నిరంతరం సమీక్షలు, సమావేశాలు పెట్టి బిసిల బాగుకై అభివృద్ధి పనులను సియం సహకారంతో చేస్తున్నారు. బిసి సబ్ ప్లాన్‌కై ప్రభుత్వం కూడా సానుకూలంగా వుందనేది పలు సందర్భాల్లో మనకు మంత్రుల మాటలతో తెలుస్తున్నది. ఈ సమీక్ష సమావేశాల్లో రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో పరిపాలనీ వికేంద్రీకరణ ఆయా సామాజిక వర్గాలు (బిసిలు) పొందుతున్న లబ్ధి, జీవన ప్రమాణాలు, నైపుణ్యాలు, ప్రజలు కూడా ఏం కోరుకుంటున్నారు అంశాలపై బిసి కమీషన్ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ మొదలు పెట్టింది. మహిళల రాజకీయ రిజర్వేషన్లకై చట్టసభల్లో ప్రభుత్వం మొదటి సంవత్సరంలో 33% రిజర్వేషన్లకై ప్రదానికి ఉత్తరం రాసి తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. దీనికై ప్రభుత్వం ఇంకా చొరవ తీసుకోవాల్సిన అవసరం వుంది. బిసిల రిజర్వేషన్ శాతాన్ని తమిళనాడు ంతఎరహాలో పెంచే యోచనలో ప్రభుత్వం వుందనేది ఇటీవలి ప్రభుత్వ నిర్ణయాల్లో తెలుస్తున్నది. దీనికి అనుగుణంగానే మున్సిపాలిటి, మార్కెట్ కమిటీలలో బిసిలకు రిజర్వ్ చేయడం జరిగింది. ఇది చారిత్రాత్మక మలుపు మరియు బిసిల ఎదుగుదలకు ప్రోత్సాహం. గత ప్రభుత్వాలు బిసిలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసాయి. నేడు వీరికి అధికారంలో భాగస్వామ్యం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు బిసిలలో ఆత్మగౌరవం పెంచుతున్నాయి.



పితృత్వ సెలవు తీసుకుంటున్న జుకర్‌బర్గ్

శాన్ ఫ్రాన్సిస్కో : సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ మరొక సారి పితృత్వ సెలవు తీసుకోనున్నారు. తన భార్య ప్రిస్కిల్లా రెండవ సారి బిడ్డను ప్రసవించబోతున్న సందర్భంగా తాను రెండు నెలల సెలవు తీసుకుంటున్నట్లు ఫేస్‌బుక్ ద్వారా జుకర్‌బర్గ్ ప్రకటించారు. 2015లో మొదటి కుమార్తె మాక్స్ పుట్టినపుడు కూడా రెండు నెలలు సెలవు తీసుకున్నట్లు గుర్తు చేసుకున్న జుకర్‌బర్గ్ తన జీవితంలో మొదటి నెలల్లో పాపతో చాలా సమయాన్ని వెచ్చించి, ఎంజాయ్ చేశానని పేర్కొన్నారు. మరొక కుమార్తె త్వరలో వస్తోందని, అందుకే తాను మళ్లీ రెండు నెలల పితృత్వ సెలవు తీసుకుంటున్నానని జుకర్‌బర్గ్ తన పోస్ట్‌లో తెలియజేశారు. ప్రస్తుతం ఒక నెల, అనంతరం డిసెంబర్‌లో మరొక నెల ఈ లీవ్‌ను వెచ్చించనున్నట్లు ఆయన తెలిపారు. తమ సంస్థలో నాలుగు నెలల పితృత్వ సెలవును ఉద్యోగులకు ఆఫర్ చేస్తున్నట్లు జుకర్‌బర్గ్ తెలియజేశారు. ఎందుకంటే పని చేసే తల్లిదండ్రులు వారి శిశువులతో కలసి ఉండడానికి సమయాన్ని వెచ్చించడానికి ఇష్టపడతారని ఒక అధ్యయనంలో తేలిందనీ, ఇది మొత్తం కుటుంబానికి మంచిదనీ ఆయన అన్నారు.

కాగా, ఈ నాలుగు నెలల సెలవును తండ్రులు బిడ్డ పుట్టిన మొదటి సంవత్సరంలో ఎప్పుడైనా వాడుకునే అవకాశాన్ని సంస్థ కల్పిస్తోంది. తమ జీవితాల్లోకి మరొక పాప రాబోతోందని జుకర్‌బర్గ్ ఈ ఏడాది మార్చి నెలలో ఫేస్‌బుక్ ఖాతాలో వెల్లడించిన సంగతి తెలిసిందే.



జిఎస్‌టి వెబ్‌సైట్‌లో అంతరాయం



న్యూఢిల్లీ : జిఎస్‌టి ఫైలింగ్‌కు ఒక్క రోజు గడువు ఉందనగా సంబంధిత వెబ్‌సైట్‌లో అంతరాయం ఏర్పడడంతో దేశవ్యాప్తంగా వ్యాపారులు గందరగోళానికి గురయ్యారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి వెబ్‌సైట్ వచ్చీ పోవడంతో చాలా మంది వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. జిఎస్‌టి ఫైలింగ్ చేయలేకపోయారు. ఇదే కొనసాగితే ఫైలింగ్ గడువును ప్రభుత్వం మరి రెండు రోజులు పెంచవలసి ఉంటుందని అసోచామ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ చైర్మన్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం మధ్యాహ్నం 2 నుంచి 2.45 గంటల మధ్య కూడా మరొక సారి వెబ్‌సైట్‌లో అంతరాయం ఏర్పడింది. దీనితో వ్యాపారులు జూలై నెలకు సంబంధించి జిఎస్‌టిఆర్–3బి ఫైలింగ్‌ను చేయలేకపోయారు. కాగా, ఇందుకు ఆగస్టు 20ని కేంద్రం గడువుగా నిర్దేశించిన సంగతి విదితమే. ఆగస్టు నెలకు సంబంధించి రిటర్న్‌లకు గడువు సెప్టెంబర్ 20గా కేంద్రం నిర్దేశించింది.

పొదుపు ఖాతాలపై ఐసిఐసిఐ బ్యాంక్ వడ్డీ కోత



న్యూఢిల్లీ : ఇటీవల ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) సహా పలు బ్యాంకులు పొదుపు ఖాతాల నిల్వలపై వడ్డీ రేట్లను తగ్గిస్తూ వస్తున్నాయి. తాజాగా ప్రైవేట్ రంగంలోని ఐసిఐసిఐ బ్యాంక్ కూడా ఈ జాబితాలో చేరింది. రూ. 50 లక్షల కంటే తక్కువ నగదు ఉన్న పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ 3.5 శాతానికి బ్యాంక్ పరిమితం చేసింది. పొదుపు ఖాతాలో రూ. 50 లక్షలు అంత కంటే ఎక్కువ నగదు నిల్వలు ఉంటే మాత్రం యథా ప్రకారం 4 శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు బిఎస్ఇ ఫైలింగ్ సందర్భంగా ఐసిఐసిఐ బ్యాంక్ తెలియజేసింది. మార్పులు చేసిన వడ్డీ రేట్లు శనివారం నుంచి అమలులోకి వస్తున్నాయి. పొదుపు ఖాతాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తూ జూలై 31న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. రూ. కోటి అంత కంటే తక్కువ ఉన్న నగదు నిల్వలపై వడ్డీ రేటును 4 నుంచి 3.5 శాతానికి తగ్గించింది. ఎస్‌బిఐ దారిలో బ్యాంక్ ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్ బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తూ వచ్చాయి.

వన్ ట్యాప్ బిల్లు పేమెంట్

బిఎస్ఎన్ఎల్ వాలెట్‌తో ఫీచర్ ఫోన్లలోనూ సులభతరంగా నగదు చెల్లింపులు



న్యూఢిల్లీ : తన చందాదారులకు వన్ ట్యాప్ బిల్లు పేమెంట్ పద్ధతిని అందుబాటులోకి తీసుకురానున్నామని, దేశవ్యాప్తంగా 1.5 మిలియన్ల కేంద్రాల ద్వారా ఈ సౌకర్యాన్ని తమ కస్టమర్లు వినియోగించుకోవచ్చని ప్రభుత్వ రంగ టెలికమ్ సంస్థ బిఎస్ఎన్ఎల్ ప్రకటించింది. ఇందు కోసం ఒక మొబైల్ వాలెట్‌ను సంస్థ ప్రారంభించింది. నగదు బదలీలను సులభతరం చేసేందుకు మొబిక్విక్‌తో కలసి ఈ వాలెట్‌ను ప్రారంభించామని సంస్థ తెలియజేసింది. ఈ వాలెట్ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చక్కగా ఉపయోగపడుతుందని బిఎస్ఎన్ఎల్ తెలిపింది. దీని ద్వారా వినియోగదారులు ఆన్‌లైన్ రీచార్జ్, బిల్లు చెల్లింపులు, బస్సు, రైలు టిక్కెట్, షాపింగ్ చేసుకోవచ్చని సంస్థ సూచించింది. ఈ వాలెట్ స్మార్ట్ ఫోన్‌ల్లోనే కాకుండా ఫీచర్ ఫోన్‌ల్లో కూడా పని చేస్తుందని సంస్థ తెలియజేసింది. ఈ సులభతర చెల్లింపుల పద్ధతి డిజిటల్ ఇండియాకు ఎంతో సాయపడుతుందని బిఎస్ఎన్ఎల్ సూచించింది.

ఇక కారు శుభ్రం చేయడానికి నీళ్లు అవసరం లేదు

నిస్సాన్ ఇండియా కొత్త విధానం



న్యూఢిల్లీ: నీళ్లు అవసరం లేకుండానే కారును సర్వీసింగ్ చేసే విధానాన్ని నిస్సాన్ ఇండియా గుర్గావ్లో ప్రవేశపెట్టింది. 'హ్యాపీ విత్ నిస్సాన్' కార్యక్రమంలో భాగంగా నిస్సాన్ బ్రాండ్ అంబాసిడర్, బాలీవుడ్ నటుడు సుషాంత్ సింగ్ రాజ్‌పుత్ ఈ విధానాన్ని ఆవిష్కరించారు. ఈ సర్వీస్ను దేశవ్యాప్తంగా ఉన్న నిస్సాన్ సర్వీస్ సెంటర్లలో కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు నిస్సాన్ ఎండీ అరుణ్ మల్హోత్రా ప్రకటించారు. ఈ కొత్త కార్ వాష్ విధానం వల్ల ఏడాదికి 130 మిలియన్ లీటర్ల నీటిని ఆదా చేసే అవకాశం కలుగుతుందని ఆయన వివరించారు. అంతే కాకుండా ఈ 'హ్యాపీ విత్ నిస్సాన్' ప్రచార కార్యక్రమంలో భాగంగా వినియోగదారులకు ఉచిత వెహికల్ చెకప్, ఉచిత టాప్ వాష్ వంటి సౌకర్యాలను కూడా కల్పిస్తున్నట్లు అరుణ్ చెప్పారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిస్సాన్ సర్వీస్ సెంటర్లలో ఆగస్టు 17 నుంచి 24 వరకు జరుగనుంది.

మరో షాక్: ఇన్ఫీపై న్యాయ విచారణ



న్యూయార్క్ : టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు మరొక షాక్ తగిలింది. శుక్రవారమే ఆ కంపెనీ సిఇఒ, ఎండి పదవికి విశాల్ సిక్కా అనూహ్యంగా రాజీనామా చేయగా ఒక్క రోజు వ్యవధిలోనే అమెరికా న్యాయ సంస్థలు ఆ కంపెనీపై న్యాయ విచారణకు దిగాయి. ఫెడరల్ సెక్యూరిటీస్ చట్టాలను ఈ కంపెనీ, దాని అధికారులు, డైరెక్టర్లు ఉల్లంఘించిన ఆరోపణల నేపథ్యంలో ఇన్వెస్టర్ల తరఫున నాలుగు అమెరికా న్యాయ సంస్థలు విచారణ ప్రారంభించాయి. బ్రోన్‌స్టెయిన్, జివెర్జ్ అండ్ గ్రాస్మాన్, రోసెన్ న్యాయ సంస్థ, పోమెరాంట్జ్ న్యాయ సంస్థ, గోల్డ్ బర్గ్ లా పిసిలు ఈ విచారణ చేపట్టాయి. అమెరికా స్టాక్ మార్కెట్‌లో ఇన్ఫోసిస్ లిస్టు అయి ఉంది. సంస్థపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఇన్ఫోసిస్ పెట్టుబడిదారుల తరఫున పొటెన్షియల్ సెక్యూరిటీ క్లయిమ్స్‌పై విచారణ జరుపుతున్నామని రోసెన్ తెలియజేసింది. ప్రజలు పెట్టుబడులు పెట్టడానికి భౌతికంగా తప్పు దోవ పట్టించే వ్యాపార సమాచారాన్ని ఆ సంస్థ జారీ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయని రోసెన్ తెలిపింది. ఇన్వెస్టర్లు పోగొట్టుకున్న మొత్తాలను రికవరీ చేయడానికి కంపెనీ క్లాస్ యాక్షన్ దావాకు కూడా సిద్ధమై ఉండాలని సంస్థ హెచ్చరించింది. ఇన్ఫోసిస్ లేదా కొందరు ఆఫీసర్లు, డైరెక్టర్లు ఫెడరల్ సెక్యూరిటీ చట్టాలకు అనుగుణంగా పని చేశారా లేదా అన్నది విచారిస్తున్నామని బ్రోన్‌స్టెయిన్ వెల్లడించింది. సెక్యూరిటీస్ మోసానికి లేదా చట్టవిరుద్ధమైన వ్యాపార విధానాలకు వారు పాల్పడారా? లేదా? అన్నది తేలుస్తామని పోమెరాంట్జ్ తెలిపింది. సిక్కా రాజీనామా అనంతరం ఇన్ఫీకి మరింత షాక్‌గా ఈ విచారణలు ప్రారంభమయ్యాయి. సిక్కా రాజీనామాతోనే ఇప్పటికే ఇన్ఫీ షేరు కనీసం 9 శాతం మేర నష్టపోయింది.

సిఇఒ రాజీనామా చేసిన మరునాడే రోజే షేర్ల బైబ్యాక్ ప్రకటించిన ఇన్ఫోసిస్

బెంగళూరు : దేశీయ రెండవ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ నుంచి సిఇఒ విశాల్ సిక్కా రాజీనామా చేసిన మరునాడే అంటే శనివారం రూ. 13 వేల కోట్లు విలువ చేసే షేర్ల బైబ్యాక్ చేపడుతున్నట్లుగా కంపెనీ ప్రకటించింది. ఇన్ఫోసిస్ ముప్ఫై ఆరేళ్ల చరిత్రలో షేర్ల బైబ్యాక్ ప్రకటించడం ఇదే తొలిసారి. ఈ షేర్లల్లో ఒక్కొక్క షేరును రూ. 1,150 ధరకు కొనుగోలు చేస్తామని సంస్థ తెలియజేసింది. శనివారం మార్కెట్‌లో ఇన్ఫోసిస్ షేర్ ముగింపు ధర రూ. 932కు 25 శాతం ప్రీమియం కలుపుతూ షేర్ల బైబ్యాక్ చేస్తామని సంస్థ తెలిపింది. వాటాదారులకు ఇచ్చిన షేర్లను తిరిగి వారి నుంచే కంపెనీ కొనుగోలు చేయడాన్ని బైబ్యాక్ అంటారు. ఇటీవలే ఇతర ఐటి కంపెనీలైన టిసిఎస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ కూడా తమ షేర్ల బైబ్యాక్ విలువను వెల్లడించాయి. వీటిలో ఎక్కువగా టిసిఎస్ రూ. 16 వేల కోట్ల మెగా బైబ్యాక్‌ను ఆఫర్ చేసింది. అలాగే విప్రో రూ. 2500 కోట్లతో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ రూ. 3,500 కోట్లతో షేర్ల బైబ్యాక్ ప్రకటించాయి.

ఈ స్మార్ట్ ఫోన్లకు గ్లోబల్‌గా భారీ గిరాకీ!



న్యూఢిల్లీ : ప్రతి వారం ఓ కొత్త స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లోకి విడుదలవుతూ వినియోగదారులను అలరిస్తూనే ఉంది. కొత్త కొత్త స్మార్ట్ ఫోన్ల లాంచింగ్‌లతో రోజురోజుకు స్మార్ట్ ఫోన్ మార్కెట్ కూడా విపరీతంగా విస్తరిస్తోంది. అయితే, వాటిలో ఏయే స్మార్ట్ ఫోన్లు వినియోగదారులను ఎక్కువగా ఆకట్టుకుంటున్నాయి? బెస్ట్ సెల్లింగ్ స్మార్ట్ ఫోన్లుగా ఏవి నిలుస్తున్నాయి? అంటే ఈ క్వార్టర్‌లో ఎక్కువగా ప్రపంచవ్యాప్తంగా గిరాకీ వచ్చిన స్మార్ట్ ఫోన్ల జాబితాను రీసెర్చ్ కంపెనీ స్ట్రాటజీ అనాలిటిక్స్ తన త్రైమాసిక నివేదికలో వెల్లడించింది.

2017 క్యూ 2 ఎక్కువగా సేల్ అయిన స్మార్ట్ ఫోన్లు:

ఆపిల్ ఐఫోన్ 7... ప్రారంభ ధర రూ. 56,200... ఆపిల్ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్ ఫోన్ ఐఫోన్ 7, ఈ క్వార్టర్‌లో ఎక్కువగా మార్కెట్ షేరును సంపాదించుకుంది. 4.7 శాతం మార్కెట్ షేరుతో 16.9 మిలియన్ యూనిట్లు ఈ క్వార్టర్‌లో అమ్ముడుపోయాయి.

ఆపిల్ ఐఫోన్ 7 ప్లస్.. ప్రారంభ ధర రూ. 76,300... ఐఫోన్ 7లో అతిపెద్ద వేరియంట్ ఈ ఐఫోన్ 7 ప్లస్. ఈ స్మార్ట్ ఫోన్ ఐఫోన్ 7 తరువాత రెండవ స్థానంలో నిలుస్తోంది. ఈ క్వార్టర్‌లో 4.2 శాతం మార్కెట్ షేరును సంపాదించుకున్న ఐఫోన్ 7 ప్లస్ స్మార్ట్ ఫోన్, 15.1 మిలియన్ యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది.

శాంసంగ్ గెలాక్సీ ఎస్ 8... ధర రూ. 57,900... దక్షిణ కొరియా టెక్ దిగ్గజం శాంసంగ్ లేటెస్ట్ ఫ్లాగ్‌షిప్ ఈ జాబితాలో మూడవ స్థానంలో నిలిచింది. 10.2 మిలియన్ హ్యాండ్‌సెట్ల షిప్‌మెంట్లతో ఇది 2.8 శాతం మార్కెట్ షేరును దక్కించుకుంది.

శాంసంగ్ గెలాక్సీ ఎస్8 ప్లస్... ప్రారంభ ధర రూ. 64,900... గ్లోబల్‌గా ఈ స్మార్ట్ ఫోన్ ఈ క్వార్టర్‌లో 2.5 శాతం మార్కెట్ షేరును సంపాదించింది. ఈ క్వార్టర్‌లో 9 మిలియన్ యూనిట్లు రవాణా అయ్యాయి. దీనితో ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ విక్రయాలను నమోదు చేసిన స్మార్ట్ ఫోన్లలో గెలాక్సీ ఎస్8 ప్లస్ నాలుగవ స్థానంలో నిలిచింది.

షావోమి రెడ్‌మి 4ఎ... ధర రూ. 5,999... ఫ్లాగ్‌షిప్ స్మార్ట్ ఫోన్ మధ్యలో బడ్జెట్ స్మార్ట్ ఫోన్ రెడ్‌మి 4ఎ ఐదవ స్థానంలో నిలిచింది. ఈ స్మార్ట్ ఫోన్ ద్వితీయ త్రైమాసికంలో 5.5 మిలియన్ యూనిట్ల సరకు రవాణాను నమోదు చేసింది. గ్లోబల్‌గా ప్రస్తుతం దీని మార్కెట్ షేరు 1.5 శాతం.

జియో ఫోన్ నుంచి మరో శుభవార్త

మీ ఆధార్ కార్డు చెల్లుబాటా? కాదా?... చెక్ చేసుకోండిలా!




న్యూఢిల్లీ: యునీక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) ఇప్పటివరకూ పలు కారణాలతో 81 లక్షల ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసింది. ఆధార్ లైఫ్ సైకిల్ మేనేజ్ మెంట్ లోని నిబంధనల కింద వీటిని చెల్లుబాటు కాకుండా చేసినట్టు తెలిపింది. ఇక ఈ జాబితాలో మీ ఆధార్ కార్డు ఉందా? అన్న విషయాన్ని తెలుసుకోవాలనుకుంటే, మీరు యూఐడీఏఐ వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి వుంటుంది. సైట్‌కు వెళ్లి, అక్కడ 12 అంకెల ఆధార్ సంఖ్యను, ఆపై సెక్యూరిటీ కోడ్ ను టైప్ చేయాలి. ఆ తరువాత వెరిఫై బటన్ ను నొక్కితే, మీ కార్డు యాక్టివ్ గా ఉందా? లేక డీయాక్టివేట్ అయిందా? అన్న విషయం తెలుస్తుంది. యాక్టివ్ గా ఉంటే, మీ వయసు, రాష్ట్రం, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ లోని చివరి మూడు అంకెలు కనిపిస్తాయి. ఒకవేళ మీ ఆధార్ చెల్లుబాటులో లేకుంటే, స్క్రీన్ పై ఎటువంటి వివరాలూ కనిపించవు.

స్మార్ట్‌ఫోన్‌ను అధికంగా ఉపయోగిస్తే జ్ఞానశక్తి తగ్గుదల : తేల్చి చెప్పిన పరిశోధకులు



స్మార్ట్‌ఫోన్‌ను అధికంగా ఉపయోగించే వారి జ్ఞానశక్తి తగ్గుతుందని యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్లోని మ్యాక్కోంబ్స్ బిజినెస్ స్కూల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆండ్రియన్ పరిశోధన ద్వారా తేల్చి చెప్పారు. మొత్తం 800 మందిపై జరిపిన పరిశోధన ఫలితంగా ఈ అంశాన్ని కనుగొన్నట్లు తెలిపారు. 800 మందిని మూడు గ్రూపులుగా విభజించి ఒక గ్రూప్ వారి సెల్ఫోన్లను వారి దగ్గరగా ఉంచకుండా పక్క రూములో ఉంచారు. రెండో గ్రూపులోని వారి సెల్ఫోన్లను టేబుల్పైన ఉంచారు. ఇక మూడో గ్రూపులో ఉన్నవారి సెల్‌పోన్లను వారి జేబుల్లో లేక బ్యాగుల్లో ఉంచారు. వారందికీ ఓ కంప్యూటర్ పరీక్షను నిర్వహించగా, పక్క రూములో ఫోన్లను భద్రపర్చినవారు టేబుళ్లపై ఫోన్లను పెట్టుకున్న వారికన్నా బాగా ఫలితాలు సాధించారని సదరు ప్రొఫెసర్ తెలిపారు. అలాగే టేబుళ్లపై సెల్‌ఫోన్లు పెట్టుకున్న బృందంలోని వారు జేబుల్లో ఫోన్లు పెట్టుకున్నవారికన్నా మంచి ఫలితాలు రాబట్టారని చెప్పారు. సెల్‌ఫోన్లు ఆఫ్ ఉన్నాయా? లేవా ? అన్న సంబంధం లేకుండా అధికంగా ఫోన్ను ఉపయోగించేవారు రాణించలేకపోయారని, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉన్నవారే మంచి ఫలితాలను రాబట్టారని తెలిపారు.

మంత్రుల కోసం 1000 ఎలక్ట్రిక్ కార్లు నవంబరులో అందుబాటులోకి



న్యూఢిల్లీ: కేంద్రమంత్రులు, సీనియర్ బ్యూరోక్రాట్ల కోసం ఎలక్ట్రి కల్ కార్లు వచ్చేస్తున్నాయి. వచ్చే నవంబరు నాటికి వెయ్యి ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ)ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో 4వేల చార్జింగ్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఒకసారి చార్జింగ్ చేస్తే 120–150 కిలోమీటర్లు ప్రయాణించే వెయ్యి కార్లను కొనుగోలు చేయనున్నట్టు ఎనర్జీ ఎఫిషియెన్స్ సర్వీస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) ఎండీ సౌరభ్ కుమార్ తెలిపారు. వచ్చే ఆరు నెలల్లో వీటిని అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు.

నవంబరు నాటికి మంత్రులు, ఇతర ప్రభుత్వ అధికారుల కోసం మొత్తం 400 వరకు ఈవీలు కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్టు తెలిపారు. ఈవీలు, డ్రైవర్లు, ఇతర నిర్వహణ బాధ్యతలను తామే తీసుకునేలా ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు వివరించారు. ఈ కార్లతో ప్రభుత్వ ధనం ఆదా అవడంతోపాటు కాలుష్యం కూడా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు.

ట్రంప్ ట్విట్టర్‌ను వీడితే ట్విట్టర్‌కు ఎన్ని వేల కోట్ల నష్టమో తెలుసా?



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ట్విట్టర్‌లో భారీ ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. ట్విట్టర్‌లో ఆయనకు సుమారు 36 మిలియన్ల (3 కోట్ల 60 లక్షల) మంది ఫాలోయర్లు ఉన్నారు. దీనితో ఆయన ఏది చెప్పాలనుకున్నా, ఎవరిని విమర్శించాలనుకున్నా తన ట్విట్టర్ ఖాతాను మాధ్యమంగా చేసుకుంటారు. ఈ నేపథ్యంలో 2009లో ట్విట్టర్‌లో చేరిన ఆయన ఇప్పటి వరకు దాదాపు 35 వేల ట్వీట్లు చేశారు. ఈ క్రమంలో ట్రంప్ ట్విట్టర్‌ను వాడడం మానివేస్తే ఆయనకు వచ్చే వ్యక్తిగత నష్టం సంగతి అలా ఉంచితే, ట్విట్టర్‌కు మాత్రం భారీ నష్టం సంభవించనుందని మాన్సేస్ క్రిస్పీ హార్డ్ అండ్ కో విశ్లేషకుడు జేమ్స్ కేక్‌మాన్ అన్నారు. ట్రంప్ ట్విట్టర్ వినియోగించడం మానివేస్తే ట్విట్టర్ 12800 కోట్ల రూపాయలను షేర్ మార్కెట్లలో కోల్పోగలదని ఆయన సూచించారు. దీనిని బట్టి ట్విట్టర్‌లో ట్రంప్ ఫాలోయింగ్, దానితో పాటు ముడిపడిన వ్యాపారం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు.

బడ్జెట్ ధరలో డ్యూయల్ కెమెరా ఫోన్



న్యూఢిల్లీ : చైనాకు చెందిన జోపో బడ్జెట్ ధరలో డ్యూయల్ కెమెరా స్మార్ట్ ఫోన్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. జోపో స్పీడ్ ఎక్స్ పేరుతో విడుదలైన ఈ ఫోన్ ధర రూ. 9,499 మాత్రమే. అందరికీ అందుబాటు ధరలో ఉండేలా తీసుకువచ్చిన మొట్టమొదటి డ్యూయల్ కెమెరా స్మార్ట్ ఫోన్ ఇదేనని జోపో తెలియజేసింది. 5 అంగుళాల డిస్‌ప్లే, 3జిబి ర్యామ్, 32 జిబి స్టోరేజీ, అవసరమైతే మైక్రో ఎస్డీ కార్డు ద్వారా పెంచుకునే వెసులుబాటు, 13 ఎంపి+2 ఎంపి డ్యూయల్ రియర్ కెమెరా, 13 ఎంపి సెల్ఫీ కెమెరా, ఫింగర్‌ప్రింట్ స్కానర్, ఆండ్రాయిడ్ 7.0, 2680 ఎంఏహెచ్ బ్యాటరీ తదితర ఫీచర్లు ఉన్న ఈ ఫోన్ బరువు 131 గ్రాములు.

నేడు కూల్‌ప్యాడ్ కూల్ ప్లే 6 స్మార్ట్ ఫోన్ విడుదల



న్యూఢిల్లీ : కూల్‌ప్యాడ్ మరో ఫ్లాగ్‌షిప్ స్మార్ట్ ఫోన్ 'కూల్ ప్లే 6'ను లాంచ్ చేయనుంది. ఆదివారం దుబాయిలో జరిగే ఒక ప్రత్యేక కార్యక్రమంలో దీనిని సంస్థ విడుదల చేయనుంది. ఈ మేరకు ఇప్పటికే మీడియాకు సంస్థ ఆహ్వానాన్ని పంపింది. అదే విధంగా ట్విట్టర్ ద్వారా కూడా కూల్‌ప్యాడ్ కస్టమర్లను ఊరిస్తోంది. గేమింగ్ ఫోన్‌గా చెబుతున్న కంపెనీ ధర, ఫీచర్స్‌పై అధికారిక ప్రకటన లేనప్పటికీ రూ. 14,420 ధరకు ఈ ఫోన్ వినియోగదారులకు లభ్యం కానుందని అంచనా. కూల్‌ప్యాడ్ కూల్ ప్లే 6 ఫీచర్లు : 5.5 అంగుళాల పూర్తి హెచ్‌డి, 2.5డి కర్వ్‌డ్ గ్లాస్ డిస్‌ప్లే, 1920/1080 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్, 2 గిగాహెడ్జ్ ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 625 ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 7.1 నూగట్, 6జిబి ర్యామ్, 64 జిబి స్టోరేజ్, 13 మెగాపిక్సల్ డ్యుయల్ రియర్ కెమెరాలు, 8 మెగాపిక్సల్ సెల్ఫీ కెమెరా, 4000 ఎంఏహెచ్ బ్యాటరీ.

వినియోగదారులకు మరో సదుపాయం కల్పించనున్న వాట్సాప్

న్యూఢిల్లీ: ఈ రోజుల్లో వాట్సాప్‌తో అనుసంధానం కాని వ్యక్తి లేడంటే అతిశయోక్తి కాదు. అంతలా జనాలకు దగ్గరైంది వాట్సాప్. తన వినియోగదారులను నిరంతరం ఏదో ఒక కొత్త ఫీచర్ ను అందించడానికి వాట్సాప్ ప్రయత్నిస్తూనే ఉంటుంది.

తాజాగా, తన కస్టమర్లకు మరో అద్భుతమైన సదుపాయాన్ని అందించడానికి సిద్ధమవుతోంది. త్వరలోనే, 'ఇన్ స్టంట్ మనీ ట్రాన్స్ ఫర్' ఫీచర్ ను ప్రవేశపెట్టబోతోంది. దీని ద్వారా వినియోగదారులు డబ్బును పంపుకునే వీలు కలుగుతుంది. ఈ ఫీచర్ ద్వారా ఒక బ్యాంక్ అకౌంట్ నుంచి మరో బ్యాంక్ అకౌంట్ కు డబ్బును ట్రాన్స్ ఫర్ చేయవచ్చు. వాట్సాప్ పేమెంట్స్ ను ఉపయోగించుకోవాలంటే... 'వాట్స్ యాప్ పేమెంట్స్ అండ్ బ్యాంక్ టర్మ్స్ అండ్ ప్రైవసీ పాలసీ'ని యాక్సెప్ట్ చేయాల్సి ఉంటుంది.

దేశీయ ఐటీకి మరో గట్టి షాక్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గద్దెనెక్కిన తర్వాత దేశీయ ఐటీ తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇప్పటికే వర్క్ వీసా నిబంధనల్లో కఠినతరమైన నిబంధనలు తీసుకొచ్చి దేశీయ ఐటీ కంపెనీలకు గట్టిషాకివ్వగా.. తాజాగా అమెరికా ప్రభుత్వం స్టార్టప్ వీసాల అమలును వాయిదావేస్తున్నట్టు ప్రకటించింది. ఈ ప్రకటన దేశీయ ఐటీ, ఇతర ఎంటర్‌ప్రీన్యూర్లపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ స్టార్టప్ వీసాలను బరాక్ ఒబామా మరికొన్ని రోజుల్లో అధ్యక్షుడిగా పదవి విరమణ చేయబోతున్నారన్న సమయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ ఆమోదించింది. ఈ వీసాల ద్వారా విదేశీ ఎంటర్‌ప్రీన్యూర్లు అమెరికాలో కంపెనీలు ఏర్పాటుచేసి, అక్కడ నివసించేందుకు అనుమతి ఉంటుంది. సిలికాన్ వ్యాలీ సుదీర్ఘకాల డిమాండ్ అనంతరం ఈ వీసాలకు అమెరికా ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ వీసా నిబంధనలు జూలై 17 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది. కానీ వీటి అమలును జాప్యం చేస్తున్నట్టు అమెరికా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం దేశీయ ఐటీ ఎంటర్‌ప్రీన్యూర్లకు తీవ్ర ఆటంకంగా కనిపిస్తోంది. "ఒకవేళ కంపెనీలని ప్రారంభించి, పెద్ద మొత్తంలో ఉద్యోగాలు కల్పించాలంటే ఇదే ఉత్తమమైన వీసా"అని ఓ ఎంటర్‌ప్రీన్యూర్ చెప్పారు.



ఈ వీసా నిబంధనలను మార్చి 14కు వాయిదావేస్తున్నట్టు ట్రంప్ కార్యాలయం పేర్కొంది. నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ 2016 ప్రకారం, అమెరికాకు శరణార్థులుగా వచ్చిన వారే, సగానికి పైగా అమెరికా స్టార్టప్‌లలో వ్యవస్థాపకులుగా ఉన్నారు. ఈ కంపెనీల్లో 70 శాతానికి మేనేజ్‌మెంట్ లేదా ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ టీమ్‌లలో ఇమ్మిగ్రెంట్లే కీలకవ్యక్తులుగా ఉన్నారు. వీరిలో భారతీయ సంతతికి చెందిన వారు దాదాపు 30 శాతం మంది ఉన్నారు. స్టార్టప్‌వీసాల అమలును జాప్యం చేస్తున్నట్టు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించిన వెంటనే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇది ఓ బ్రెయిన్ డెడ్ పాలసీగా, అమెరికాకు లాస్–లాస్‌గా ఇండియన్–అమెరికన్ టెక్నాలజీ ఎంటర్‌ప్రీన్యూర్ వివేక్ వాద్వా చెప్పారు. ఈ వీసాల వల్ల భారత్‌తో పాటు మిగతా దేశాలు లబ్దిచెందుతున్నాయని పేర్కొన్నారు. అంతేకాక అమెరికా ఆర్థిక వ్యవస్థను విస్తరించవచ్చని చెప్పారు. కానీ ట్రంప్ ప్రభుత్వం అమెరికాలో పోటీతత్వం, ఆర్థికవృాఎద్ధిపై దృాఎష్టికేంద్రీకరించకుండా వలస–వ్యతిరేక గ్రూప్‌లపై ఎక్కువగా ఫోకస్ చేసినట్టు వాద్వా తెలిపారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏఓఎల్ సహవ్యవస్థాపకుడు స్టీవ్ కేసు కూడా ట్వీట్‌చేశారు. స్టార్టప్ వీసా విధానాన్ని వాయిదావేయడం ట్రంప్ ప్రభుత్వం అతిపెద్ద తప్పుఅని, ఇమ్మిగ్రెంట్ ఎంటర్‌ప్రీన్యూర్స్ ఉద్యోగాలను దొంగలించేవారు కాదని, ఉద్యోగాలను సృష్టించేవారని పేర్కొన్నారు.

విండోస్ స్మార్ట్ ఫోన్లు ఇక కనుమరుగేనా?



న్యూఢిల్లీ: విండోస్ స్మార్ట్ ఫోన్లు భవిష్యత్తులో కనిపించకపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా విండో ఫోన్లను వాడే వారి సంఖ్య చాలా వరకు తగ్గిపోయింది. పైగా విండోస్ 8.1 సాఫ్ట్ వేర్ పరంగా అప్ డేట్స్, సపోర్ట్ సేవలను మైక్రోసాఫ్ట్ నిలిపివేసింది. ప్రస్తుతం మార్కెట్లో వాడుకలో ఉన్న మొత్తం విండోస్ ఆధారిత ఫోన్లలో 80 శాతం 8.1 వెర్షన్ పై పనిచేస్తున్నవే. తాజాగా మైక్రోసాఫ్ట్ తన సేవలను నిలిపివేసినందున సాఫ్ట్ వేర్ అప్ డేట్ కు వీలు పడదు. సెక్యూరిటీ ప్యాచెస్, బగ్ ఫిక్సేషన్ ఇతర సేవలు కూడా అందవు. అయితే, మైక్రోసాఫ్ట్ మాత్రం లుమియా 1520, 930, 830, 735 ఫోన్లకు 10 వెర్షన్ అప్ డేషన్ కు అవకాశం ఇచ్చినట్టు చెబుతుండగా, చాలా వరకు ఫోన్లు కొత్త వెర్షన్ అందుకోకపోవడం లేదా అప్ డేట్ చేసుకోకపోవడం నెలకొందని అంచనా. నిజానికి ఇటీవలి కాలంలో ఎక్కువగా ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఆధారిత యాప్స్ విడుదలవుతున్నాయి గానీ విండోస్ యాప్స్ విడుదల కావడం లేదు. మైక్రోసాఫ్ట్ కూడా ఈ దిశగా అంత శ్రద్ధ కూడా చూపించడం లేదు

జగన్‌పై విరుచుకుపడ్డ కేశినేని

(అమరావతి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : వైసీపీ అధినేత జగన్‌పై ఎంపీ కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ఈసీని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సీఎంకు ఆహారం తెచ్చే వాహనం పై తప్పుడు ఆరోపణలు చేశారని, వైసీపీ దొంగల ముఠా నంద్యాలలో తిష్టవేసి విమర్శలు చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ మౌత్ పీస్‌లా మారిన సాక్షి పేపర్, సాక్షి టీవీని బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని, నంద్యాలలో వైసీపీ ఓటమి ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. జగన్ కుయుక్తులు నంద్యాలలో పనిచేయవని కేశినేని నాని అన్నారు. ఓటమి భయంతో వైసీపీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని ఎంపీ కొనకళ్ల నారాయణ మండిపడ్డారు. చంద్రబాబు వ్యక్తిగత వాహనంపై ఆరోపణలు చేసి అభాసు పాలయ్యారని ఎద్దేవాచేశారు. జగన్‌ది హత్యా రాజకీయాల చర్త్రి అని జగన్‌పై 16 కేసులున్నాయని, జైలుకెళ్లడం ఖాయమని నారాయణ జోస్యం చెప్పారు.

శిల్పా మోహన్‌రెడ్డిపై విరుచుకుపడ్డ సీఎం

(నంద్యాల నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై సీఎం విరుచుకుపడ్డారు. "శిల్పా పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్నారు. మంత్రిగా కూడా పనిచేశారు. గృహనిర్మాణశాఖా మంత్రిగా ఉండి ఎవరికైతే ఇళ్లు కట్టివ్వాలో వాళ్లకు కట్టకుండా ఆ భూమిని గొప్పవాళ్లకు ఇచ్చి అందులో లంచాలు తీసుకున్నారు. నేను ప్రభుత్వ భూమిని మీకిచ్చాను. పేదవాడికి ఆస్తి ఇవ్వాలని, మీకు భద్రత ఇవ్వాలని మీరూ, మీ కుంటుంబం సంతోషంగా ఉండాలని 13 వేల ఇళ్లను కట్టిస్తున్నాను" అని చంద్రబాబు నంద్యాల రోడ్డ షోలో ప్రజలకు హామీ ఇచ్చారు. పేదవాళ్లకు రక్షణగా ఉండాల్సిన వ్యక్తి.. వాళ్ల భూములు కొట్టేశారని శిల్పాపై చంద్రబాబు ఆరోపణలు గుప్పించారు. మార్కెట్ కమిటీకి చెందవలసిన భూమిలో శిల్పా మోహన్‌రెడ్డి షాపులు కట్టుకున్నారని ఆరోపించారు. ఇదేక్కడ న్యాయం తమ్ముళ్లూ అంటూ చంద్రబాబు సభికులను ఉద్దేశించి శిల్పా మోహన్‌రెడ్డి బండారాన్ని బయటపెట్టారు. భూమా బ్రహ్మానందరెడ్డి ఆళ్లగడ్డ వాసి అంటున్న శిల్పా బ్రదర్స్ కడప జిల్లా వాసులని ఆయన వెల్లడించారు. శిల్పా సహకార్‌ను చట్ట విరుద్ధంగా నిర్మించారని, రోడ్ల విస్తరణ బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గండికోట పూర్తయితే పులివెందుల సస్యశ్యామలం అవుతుందన్నారు చంద్రబాబు.

నేడు, రేపు విస్తారంగా వర్షాలు

- పలు జిల్లాలలో కురిసిన భారీ వర్షం
- ఉప్పొంగిన వాగులు, వంకలు
- భద్రాద్రి - కొత్తగూడెం, వరంగల్‌లో కుండపోత
- వాగులో చికూకుపోయిన కానిస్టేబుల్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా ఆది, సోమవారాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అన్ని జిల్లాల్లోనూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణపై నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర కోస్తాంధ్ర, దక్షిణ ఒడిశా తీర ప్రాంతంపై అల్పపీడనం కేంద్రీకృతమైందని తెలిపారు. నైరుతి దిశగా ఎగువకు ఉపరితల ఆవర్తనం కదులుతుంది. నేడు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం



ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో శనివారం భారీ వర్షాలు కురిశాయి. గత రెండు రోజులుగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పంటలకు జీవం పోసినట్లైంది. ప్రస్తుతం కొన్నిచోట్ల వరినాట్లు వేస్తున్నారు. దీంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు రైతులకు ఎంతో మేలు చేకూర్చనున్నాయి.

వాగులో చిక్కుకుపోయిన కానిస్టేబుల్...సహాయక చర్యలు వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం సర్వాపురం పక్కవాగులో నాగేశ్వరరావు అనే కానిస్టేబుల్ చిక్కుకుపోయాడు. వరద ఉధృతి ఎక్కువ కావడంతో వాగు మధ్యలో ఓ చెట్టు పట్టుకుని సాయం కోసం ఎదురుచూశారు. నాగేశ్వరరావు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలో రెండు రోజులుగా ఎడతెరపిలేకుండా వానలు పడుతున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వరదనీరు రోడ్లపైకి రావడంతో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పెదవాగు ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 2820 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

భారీ వర్షాలకు ఉప్పొంగిన వాగులు, వంకలు

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని ప్రధాన వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ములుగు, గోవిందరావుపేట, ఏటూరు నాగారం, వాజేడు, వెంకటాపూర్ మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ములుగు మండలంలో బొగ్గుల, అంకన్నగూడెం, జగ్గన్న గూడెం వాగులు పొంగి ప్రపహిస్తున్నాయి. వాగులు ఉప్పొంగటంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరంగల్ రూరల్ జిల్లా దామెర, ఆత్మకూర్, శాయంపేట



మండలాల్లో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షానికి పరకాలలో చలివాగు, నడికుడ వాగు పొంగి ప్రవహిస్తున్నది.

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పలు చోట్ల కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షానికి కొత్తగూడెం సింగరేణి ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. వర్షానికి ఉపరితల గనుల్లో 7 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. చర్ల మండలంలో జోరుగా కురుస్తున్న వానలకు తాలిపేరు రిజర్వాయర్ పరవళ్లు తొక్కుతున్నది. తాలిపేరు జలాశయానికి ఎగువ ఛత్తీస్ గఢ్ నుంచి భారీగా వరదనీరు వచ్చి చేరుతున్నది. తాలిపేరు ప్రాజెక్టు 11 గేట్లు ఎత్తి 42 వేల క్యూసెక్కుల నీటి ని దిగువకు విడుదల చేశారు. దీంతో చర్ల మండలంలోని చింతవాగు, రోటెంతవాగులు ఉధృాఎతంగా ప్రవహిస్తున్నాయి. పగిడివాగు, ఈతవాగు వంతెనలు నీట మునిగిపోయాయి. దీంతో చర్ల మండలం నుంచి 4 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

నాకు అండగా ఉన్న ప్రజల కోసం

చివరిరక్తపు బొట్టు వరకు పనిచేస్తా : సీఎం


(నంద్యాల నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : తనకు అండగా ఉన్న ప్రజల కోసం తన సర్వస్వాన్ని ధారబోస్తానని, చివరి రక్తపు బొట్టు వరకు ప్రజల కోసమే పనిచేస్తానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఉప ఎన్నిక ప్రకటన తర్వాత తొలిసారి నియోజకవర్గంలో రెండు రోజుల ప్రచారం నిమిత్తం వచ్చిన ఆయనకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయ్యలూరు రోడ్డషోలో చంద్రబాబు ప్రసంగిస్తూ 'లాంఛనంగా ఓటేయాలని ప్రజల్ని కోరేందుకే ఇక్కడకు వచ్చాను. అత్యధిక మెజార్టీతో భూమా బ్రహ్మానందరెడ్డి గెలువు ఖాయం. నంద్యాల ఒక చర్త్రి ఉన్న నియోజకవర్గం. ప్రశాంతమైన నియోజకవర్గం. అభివ ద్ధిని ఆకాంక్షించే ప్రజలు ఉండే ప్రాంతం. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ఏమీ చేయని వ్యక్తులు ఇప్పుడు అభివ ద్ధి చేస్తామంటూ మాటలు చెబుతున్నారు. పదేళ్ల కాంగ్రెస్ పాలనతో నంద్యాలలో అభివృద్ధి శూన్యం. వాళ్లకు ప్రజల అభ్యున్నతి అవసరంలేదు. ఓట్లు దండుకొని డబ్బులు కూడబెట్టుకుంటారు తప్ప సేవ చేసే ఉద్దేశం వాళ్లకు లేదు. తెదేపా హయాంలోనే నంద్యాలలో అభివ ద్ధి జరిగింది.

రైతు సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి

మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజల వద్దకు పంపి సమస్యలు పరిష్కరిస్తున్నాం. రైతులకు రూ.24వేల కోట్లు రుణ విముక్తి చేసిన ఏకైక ప్రభుత్వం మాది. వ్యవసాయ ఖర్చులు తగ్గించి రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకవ్పుడు జలయజ్ఞం ధనయజ్ఞంలా మారింది. కానీ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ఎనలేని శ్రద్ధ కనబరిచింది. పట్టిసీమను ఏడాది కాలంలోనే పూర్తిచేశాం. ప్రాజెక్టులు పూర్తిచేసి రాయలసీమను సస్యశ్యామలంగా మారుస్తాం. వర్షవు నీటిని భూగర్భ జలాలుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఐదు లక్షల పంట కుంటలు తవ్వి, చెక్ డ్యామ్‌లు నిర్మించాం. డ్వాక్రా సంఘాలు నా మానస పుత్రిక. రాష్ట్రంలో వంట గ్యాస్‌ను అందరికీ అడిగడిగి మరీ ఇస్తున్నాం.' అని అన్నారు.

స్మార్ట్ నంద్యాలగా మారుస్తా

నంద్యాలను స్మార్ట్ నంద్యాలగా మారుస్తా. ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు అహర్నిశలు పనిచేస్తున్నా. రాష్ట్రమే నా కుటుంబం, పేదలే నా ఆత్మబంధువులుగా అలుపెరగకుండా పనిచేస్తుంటే నన్ను కాల్చి చంపాలంటారా? ఉరివేస్తారా? బాధ్యతాయుతమైన నేతలు మాట్లాడాల్సిన మాటలు అవేనా. ఓటు ప్రజల చేతిలో ఓ శక్తిమంతమైన ఆయుధం. అది మీ చేతుల్లో ఉంది. కాల్చక్కర్లేదు. ఉరివేయక్కర్లేదు. ఓటుతోనే ఖతంచేయండి.



నాకు కోర్కెలు లేవు. రాష్ట్రాన్ని నేను బాగుచేస్తాననే నమ్మకంతోనే ప్రజలు నాకు అధికారం కట్టబెట్టారు. ఎన్నో కష్టాలు ఉన్నాయి. సమస్యలు ఉన్నాయి. వాటిపై పోరాటం చేస్తాం. అనునిత్యం ప్రజల అభ్యున్నతే నా ధ్యాస. నంద్యాలకు మూడు నెలల్లో 285 పనులు మంజూరు చేశాం. నంద్యాలలో రూ.2200 కోట్లతో అభివ ద్ధి పనులు చేపట్టాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. నంద్యాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్మమని ఈ పట్టణాన్ని స్మార్ట్ పట్టణంగా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నంద్యాలలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మోసం చేయడం జగన్ నైజం అని విరుచుకుపడ్డారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలోకి ఒక మహానాయకుడు ఎంటరయ్యాడు, 14 రోజుల నుంచి ఇక్కడే ఉన్నాడు, బుగ్గలు నిమురుతున్నాడు తలపైన చెయి పెడుతున్నాడు జాగ్రత్త మీ పని అయిపోతుంది అని సీఎం వ్యాఖ్యానించారు. జగన్ వచ్చి ఏం చెబుతున్నారు ప్రజలకు మంచి చేస్తున్న తనను నడిరోడ్డుపై కాల్చేయాలంటున్నాడు, ఉరివేయాలంటున్నాడు, బట్టలూడదీస్తా అంటున్నాడు, ఇదెక్కడి పద్ధతి ఇవేం మాటలు విపక్ష నేత వ్యాఖ్యలు బాధ కలిగించాయి, అయినా మీ కోసమే భరిస్తున్నాను. కాల్చి చంపాలని పిల్లలకు నేర్పిస్తే భవిష్యత్‌లో వారేమవుతారు, ఓటు అనేది ఓ ఆయుధం, అది మీ చేతుల్లో ఉంది. మనం వారిని కాల్చనక్కర్లేదు, ఉరేయక్కర్లేదు. ఓటుతోనే ఖతం చేయాలి, వారి అడ్రస్ గల్లంతవడం ఖాయం అని ప్రజలనుద్దేశించి వ్యాఖ్యానించారు.

విపక్ష నేత జగన్ ప్రజల కోసం ఏదేదో చేస్తున్నట్లు నటిస్తున్నారని సీఎం విమర్శించారు. లా పుస్తకాల్లో ఇటీవల క్విడ్‌ప్రోకో అనే అంశాన్ని చేర్చారని, అందులో జగన్, గాలి జనార్ధన్ రెడ్డిల క్విడ్ ప్రోకో కేస్ స్టడీగా పెట్టారన్నారు. అమరావతి రావడానికి జగన్‌కు సమయం లేదుగాని నంద్యాలలో మాత్రం 15 రోజులుగా జగన్ తిష్ట వేశారని విమర్శించారు. జగన్‌ను చూసి తాను భయపడుతున్నానని అనడం గుడ్డొచ్చి పిల్లను ఎక్కిరించినట్లుందని ఎద్దేవా చేశారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల పట్ల మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. శోభానాగిరెడ్డి చనిపోయినప్పుడు ఆళ్లగడ్డలో తాము పోటీ చేయలేదన్నారు. ఇదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డిపైనా సీఎం విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న ఆయన ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదన్నారు. పైగా మార్కెట్ భూములు, పేద ప్రజల భూములు కాజేశారని ఆరోపించారు. ఇప్పుడు ఆయనను గెలిపిస్తే ప్రజలకు నష్టమే ఎక్కువ అని అన్నారు. రాష్ట్రాభివృద్ధికోసం రాత్రంబవళ్లు కష్టపడుతున్నానని, నంద్యాలలో రూ. వేల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని సీఎం చెప్పారు. తమ ప్రభుత్వంపై మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. రోడ్ల మరమతులు, ఇళ్లు లేని పేదల కోసం 13 వేల ఇళ్లు

జగన్‌ది భస్మాసుర హస్తం

కట్టిస్తున్నామన్నారు. అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు

చివరిరక్తపు బొట్టు వరకు ప్రజల కోసమే

తనకు అండగా ఉన్న ప్రజల కోసం తన సర్వస్వాన్ని ధారబోస్తానని, చివరి రక్తపు బొట్టు వరకు ప్రజల కోసమే పనిచేస్తానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఉప ఎన్నిక ప్రకటన తర్వాత తొలిసారి నియోజకవర్గంలో రెండు రోజుల ప్రచారం నిమిత్తం వచ్చిన ఆయనకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయ్యలూరు రోడ్‌షోలో చంద్రబాబు ప్రసంగిస్తూ.. లాంఛనంగా ఓటేయాలని ప్రజల్ని కోరేందుకే ఇక్కడకు వచ్చాను. అత్యధిక మెజార్టీతో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయం. నంద్యాల ఒక చరిత్ర ఉన్న నియోజకవర్గం. ప్రశాంతమైన నియోజకవర్గం. అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజలు ఉండే ప్రాంతం. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ఏమీ చేయని వ్యక్తులు ఇప్పుడు అభివృద్ధి చేస్తామంటూ మాటలు చెబుతున్నారు. పదేళ్ల కాంగ్రెస్ పాలనతో నంద్యాలలో అభివృద్ధి శూన్యం. వాళ్లకు ప్రజల అభ్యున్నతి అవసరంలేదు. ఓట్లు దండుకొని డబ్బులు కూడబెట్టుకుంటారు తప్ప సేవ చేసే ఉద్దేశం వాళ్లకు లేదు. టీడీపీ హయాంలోనే నంద్యాలలో అభివృద్ధి జరిగింది.

సాగునీటి ప్రాజెక్టులపై ఎనలేని శ్రద్ధ

మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజల వద్దకు పంపి సమస్యలు పరిష్కరిస్తున్నాం. రైతులకు రూ.24వేల కోట్లు రుణ విముక్తి చేసిన ఏకైక ప్రభుత్వం మాది. వ్యవసాయ ఖర్చులు తగ్గించి రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకప్పుడు జలయజ్ఞం ధనజయ్ఞంలా మారింది. కానీ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ఎనలేని శ్రద్ధ కనబరిచింది. పట్టిసీమను ఏడాది కాలంలోనే పూర్తిచేశాం. ప్రాజెక్టులు పూర్తిచేసి రాయలసీమను సస్యశ్యామలంగా మారుస్తాం. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఐదు లక్షల పంట కుంటలు తవ్వి చెక్ డ్యామ్‌లు నిర్మించాం. డ్వాక్రా సంఘాలు నా మానస పుత్రిక. రాష్ట్రంలో వంట గ్యాస్‌ను అందరికీ అడిగడిగి మరీ ఇస్తున్నాం. అని అన్నారు.

స్మార్ట్ నంద్యాలగా మారుస్తా : నంద్యాలను స్మార్ట్ నంద్యాలగా మారుస్తా. ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు అహర్నిశలు పనిచేస్తున్నా. రాష్ట్రమే నా కుటుంబం, పేదలే నా ఆత్మబంధువులుగా అలుపెరగకుండా పనిచేస్తుంటే నన్ను కాల్చి చంపాలంటారా ఉరివేస్తారా. బాధ్యతాయుతమైన నేతలు మాట్లాడాల్సిన మాటలు అవేనా. ఓటు ప్రజల చేతిలో ఓ శక్తిమంతమైన ఆయుధం. అది మీ చేతుల్లో ఉంది. కాల్చక్కర్లేదు. ఉరివేయక్కర్లేదు. ఓటుతోనే ఖతంచేయండి. నాకు కోర్కెలు లేవు. రాష్ట్రాన్ని నేను బాగుచేస్తాననే నమ్మకంతోనే ప్రజలు నాకు అధికారం కట్టబెట్టారు. ఎన్నో కష్టాలు ఉన్నాయి. సమస్యలు ఉన్నాయి. వాటిపై పోరాటం చేస్తాం. అనునిత్యం ప్రజల అభ్యున్నతే నా ధ్యాస. నంద్యాలకు మూడు నెలల్లో 285 పనులు మంజూరు చేశాం. నంద్యాలలో రూ.2200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. అని చంద్రబాబు అన్నారు.

వాళ్లకు అభివృద్ధి అవసరం లేదు.. డబ్బు సంపాదనే ధ్యేయం

వాళ్లకు అభివృద్ధి అవసరం లేదు డబ్బు సంపాదనే ధ్యేయంగా కనబడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ధ్యాస జగన్‌కు ఏమాత్రం లేదన్నారు. కాగా... డ్వాక్రా, దీపం పథకాలు నా మానస పుత్రికలని, దీపం పథకాన్ని కాంగ్రెస్ ఆర్పేసిందని, డ్వాక్రా మహిళలకు రూ.6వేల చొప్పున ఇచ్చామని, త్వరలో మిగిలిన సొమ్మునూ అందజేస్తామని చంద్రబాబు అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దొంగ బిల్లులు పెట్టి డబ్బు కాజేశారని దుయ్యబట్టారు. వైఎస్ హయాంలో రూ.200 మాత్రమే పెన్షన్ ఇవ్వగా, ఆదాయం లేకపోయినా ఇప్పుడు రూ.1000 పెన్షన్ ఇస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు

నంద్యాలలో మా గెలుపును ప్రజలు ఎప్పుడో నిర్ణయించారు

నంద్యాలలో తెలుగుదేశం పార్టీ గెలుపును ప్రజలు ఎప్పడో నిర్ణయించారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. టీడీపీ అభ్యర్థి బ్రహానందారెడ్డి అధిక మెజార్టీతో గెలుస్తారన్నారు. టీడీపీ హయాంలోనే నంద్యాలలో అభివృద్ధి జరిగిందని, నంద్యాలను సుందర పట్టణంగా మారుస్తామని చంద్రబాబు అన్నారు.

ఘోర రైలు ప్రమాదం

కొనసాగుతున్నాయి. పూరీ నుంచి హరిద్వార్ వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సంఘటనపై రైల్వే శాఖ మంత్రి సురేశ్ ప్రభు వెంటనే స్పందించారు. ప్రమాద స్థలిలో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. అక్కడి పరిస్థితిని ఆయన ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. రైలు ప్రమాద ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలిచ్చారు. శనివారం సాయంత్రం 5.50 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. ఘటనా స్థలానికి మెడికల్ వ్యాన్స్, వైద్య సిబ్బంది చేరకున్నాయని చెప్పారు. సహాయ కార్యక్రమాలపై తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని, సహాయ చర్యలను వేగవంతం చేయాలని రైల్వే బోర్డు ఛైర్మన్‌ను ఆదేశించామన్నారు. ఘటనా స్థలానికి ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు చేరుకుని సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యాయి. ఇప్పటివరకూ 50 మంది ప్రయాణీకులను కాపాడినట్టు అధికారులు తెలిపారు. ఒడిశాలోని పూరి నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌కు ట్రైన్ వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కాగా ప్రమాద పరిస్థితిని తెలుసుకుని సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించేదుకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇద్దరు మంత్రులను పంపారు. మృతుల సంఖ్య కచ్చితంగా తెలియదని, స్వయంగా సహాయ పనుల పర్యవేక్షణకు మంత్రులు సతీష్ మహాన, సురేష్ రాణాలను ఘటనా స్థలికి పంపినట్టు యోగి ఆదిత్యనాథ్ మీడియాకు తెలిపారు. కాగా, ఈ ఘోర ప్రమాదం వెనుక కుట్ర కోణం కూడా ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైల్వే ట్రాక్ విరిగి ఉందని, దీనికి గ్యాస్ కట్టర్‌ను



ఉపయోగించారని ప్రాథమిక సమాచారం బట్టి తెలుస్తోంది. దీంతో కుట్ర కోణంపైన కూడా అనుమానాలు బలపడుతున్నాయి. రైల్వే శాఖ ప్రాథమిక దర్యాప్తు చేపట్టింది.

వాస్తవాలేమిటో ప్రజలకు తెలుసు : సునీత



(కర్నూలు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : జగన్మోహన్‌రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా నంద్యాల ఉప ఎన్నికలో ఆ పార్టీ గెలవదని మంత్రి పరిటాల సునీత అన్నారు. రాష్ట్రంలో అభివద్ధి జరగడం లేదంటూ జగన్ చెప్పే మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా మంత్రి అఖిలప్రియతో కలిసి నంద్యాలలో 23, 26 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నంద్యాల్లో అభివ ద్ధి జరుగుతోందన్నారు. డ్వాక్రా రుణాలు మాఫీ కాలేదంటూ అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని, రైతు రుణాలపైనా అవే మాటలు చెబుతున్నారని సునీత అన్నారు. వాస్తవమేంటో ప్రజలకు తెలుసన్నారు. తెదేపా విజయం ఇప్పటికే ఖరారైందని, ఆ భయంతోనే జగన్ తానే స్వయంగా వీధి వీధి తిరిగి ఓట్లు అడుగుతున్నారని మంత్రి అఖిలప్రియ చెప్పారు. జగన్ నైజం నంద్యాల వాసులకు బాగా తెలుసని అన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా నంద్యాలలో గెలువు తెదేపాదేనని వ్యాఖ్యానించారు.

ఈసీకి టీడీపీ, వైసీపీలపై ఫిర్యాదు చేయనున్న కాంగ్రెస్

(వెలగపూడి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారిన నంద్యాల ఉప ఎన్నిక వ్యవహారంపై ఏపీ కాంగ్రెస్ రేవు ఈసీకి ఫిర్యాదు చేయనుంది. ఈ ఎన్నికల్లో గెలువు కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు అడ్డదారులు తొక్కుతున్నాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇరు పార్టీలు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు కోట్ల రూపాయలను పంచుతున్నాయని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ అక్రమాలకు పాల్పడుతున్నాయనేది కాంగ్రెస్ ప్రధాన ఆరోపణ. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలనే నినాదంతో హస్తం పార్టీ నంద్యాలలో ప్రచారం చేస్తోంది.

ఉప ఎన్నిక నేపథ్యంలో ఫలించిన గంగుల ప్రయత్నం

(కర్నూలు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : నంద్యాల ఉపఎన్నికల నేపథ్యంలో ఇటీవల టీడీపీ కండువా కప్పుకున్న గంగుల ప్రతాప్‌రెడ్డి మొదటి ప్రయత్నం ఫలించింది. నియోజకవర్గంలో ఎన్నికలు దగ్గరపడుతుండటంతో కీలక నేతలను మొదలుకుని చిన్నపాటి నాయకులను, కార్యకర్తలను తమవైపు తిప్పుకునే పనిలో టీడీపీ నిమగ్నమైంది. తాజాగా గంగుల ప్రతాప్‌రెడ్డి సమక్షంలో 800 మంది కార్యకర్తలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. దీంతో నంద్యాలలో ఎగరబోయేది తమ జెండానే అని టీడీపీ నేతలు ధీమాతో ఉన్నారు. మరోవైపు టీడీపీలో అసంత ప్తిగా ఉన్న నేతలను వైసీపీలోకి చేర్చుకునేందుకు నేతలు సిద్ధమవుతున్నారు.

పోలీసులు తనిఖీలో వైసిపి నేత ఇంట్లో రూ.47లక్షల పట్టివేత

(బనగానపల్లె నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి) : కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో పోలీసులు విస్తత తనిఖీలు చేపడుతున్నారు. బనగానపల్లె మండలం పలుకూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు దస్తగిరిరెడ్డి ఇంట్లో శనివారం నందివర్గం పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో రూ.47.40 లక్షల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తాన్ని నంద్యాల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందించనున్నట్లు ఎస్సై హనుమంత్‌రెడ్డి తెలిపారు.

నంద్యాల డీఎస్పీ గోపాలకష్ణపై ఈసీ వేటు

(కర్నూలు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : జిల్లాలోని నంద్యాల సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా పనిచేస్తున్న గోపాలకష్ణపై ఎన్నికల కమిషన్ వేటు వేసింది. ఈసీ ఆదేశాల మేరకు ఆయన్ను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. అలాగే ఇంచార్జ్ డీఎస్పీగా ఓఎస్డీ రవిప్రకాశ్‌కు అదనవు బాధ్యతలు అప్పగించారు. డీఎస్పీ గోపాలకష్ణపై ఆయా ఆరోపణలు రావటంతో ఎన్నికల సంఘం ఆయన్ను బదిలీ చేయాలని ఆదేశించింది.

మొదటి పేజీ తరువాయి

ఒక్క నిజమూ చెప్పని సిఎం

భాగంగా శనివారం 11వ రోజు రోడ్ షోలో ఆయన పెద్దబండ వద్ద జగన్ ప్రసంగించారు. ఇంకా జగన్ ఏమన్నారంటే "నంద్యాలలో వైసీపీ పోటీ పెట్టకపోయి ఉంటే బాబు నంద్యాల వచ్చేవారా?. ప్రతి పేదవాడికి మూడు సెంట్ల స్థలం ఇస్తామన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు కట్టిస్తామన్నారు. ఇప్పటివరకు ఒక్క ఇళ్లు అయినా కట్టించారా? మూడేళ్ల పాలనలో పేదవాడికి ఒక్క ఎకరా అయినా భూమి ఇచ్చారా?. ఈ మూడున్నరేళ్లలో చంద్రబాబు ఒక్క హామీనైనా నెరవేర్చారా? వైఎస్ఆర్ హయాంలో రేషన్ షాపులకు వెళితే 9 రకాల సరుకులు ఇచ్చేవారు. చంద్రబాబు సీఎం అయ్యాక బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదు. ఎన్నికల ముందు బెల్టు షాపులు లేకుండా చేస్తామన్నారు. మూడేళ్లలో బెల్టు షాపులు తీసేయడం దేవుడెగురు. ప్రతి గ్రామంలో బెల్టు షాపులను అందుబాటులోకి తీసుకొచ్చారు. వీధివీధికి ఓ బెల్టు షాపు, మెసేజ్ పెడితే మందు ఇంటికే. ఇదిగో ఇలా ఉంది చంద్రబాబు పాలన, ఈ మూడేళ్లలో నంద్యాలను కాపాడటానికి ఒక్క రూపాయి అయినా చంద్రబాబు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ఏపీకి ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు, పదేళ్లు కావాలన్న చంద్రబాబు అధికారంలోకి వచ్చాక హోదాను కూడా తీసుకురాలేదన్నారు. జాబు రావాలంటే బాబు రావాలన్నారని, జాబు ఇవ్వకపోతే నెలకు రూ.2వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యి 38 నెలలు అయిందని, అంటే ఆయన ప్రతి ఇంటికి రూ.76వేలు బాకీ పడ్డారన్నారు. రైతులకు రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామన్నారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం బయటకు వచ్చిందా అని అడుగుతున్నా. చంద్రబాబు నిరుద్యోగ భృతి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులను చంద్రబాబు దారుణంగా మోసం చేశారు. 2014 ఆగస్టు 14న సీఎం హోదాలో చంద్రబాబు కర్నూలు వచ్చారు.

న్యూ ఇండియా అంటే ఇదేనా?

బదులు, ఇంతటి విషాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాని మోదీపైనా ఆయన విమర్శలు ఎక్కుపెట్టారు. మోదీ చెబుతున్న న్యూ ఇండియా ఇదేనా అని నిలదీశారు. అదే అయితే అది మనకు అక్కరలేదని అన్నారు. పేద ప్రజలు తమ పిల్లలను ఆసుపత్రికి తీసుకువెళ్లి సంతోషంగా వారిని తిరిగి ఇంటికి తీసుకువెళ్ల గలిగే భారత్ మనకు కావాలని రాహుల్ సూచించారు. కాగా, రాహుల్ గోరఖ్‌పూర్ పర్యటనలో ఆయన వెంట పార్టీ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్, రాజ్‌బబ్బర్ తదితరులు ఉన్నారు. కాగా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకొని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర విమర్శలు చేశారు. శనివారం గోరఖ్‌పూర్‌లో రాహుల్‌గాంధీ పర్యటించనున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వచ్ఛ భారత్ ప్రాముఖ్యత ఢిల్లీలో కూర్చునే యువరాజుకు ఎలా తెలుస్తుంది. గోరఖ్‌పూర్‌ను ఆయన తన పిక్నిక్ స్పాట్‌గా మార్చుకునేందుకు అనుమతిచ్చేదిలేదని అన్నారు. స్వచ్ఛభారత్ కింద యూపీ సీఎం యోగి శనివారం స్వచ్ఛ్ ఉత్తర్‌ప్రదేశ్- స్వస్థ్ ఉత్తరప్రదేశ్ పేరుతో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.



మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో వేగం పెంచాలి

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ, డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని డిప్యూటి సిఎం కడియం శ్రీహరి పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను లబ్దిదారులకు చేర్చే బాధ్యతను అధికారులు తీసుకోవాలని కడియం శ్రీహరి పేర్కొన్నారు. శనివారం జనగామ జిల్లా అభివృద్ధిపై ఎమ్మెల్యేలతో కలసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగాం నగరంలోని రోడ్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పేర్కొన్నారు. గొర్రెల పంపిణీ కార్యక్రమంలో అనేక ఆరోపణలు వస్తున్నాయని జాగ్రత్తగా ఉండాలంటూ అధికారులకు హెచ్చరిక చేశారు. రైతులకు వంద శాతం రుణమాఫీని ప్రకటించినప్పటికి కొన్ని బ్యాంకులు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అటువంటి వాటిని గుర్తించి ఆర్‌బిఐకి లేఖలు రాసే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలన్నారు. నగరంలోని జంక్షన్‌లు, ప్రధాన కూడళ్ల వెడల్పు కార్యక్రమాన్ని సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఈ నగరాభివృద్ధిలో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పాత్ర కీలకమని రాష్ట్ర పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బి, పంచాయితీ రాజ్ అధికారులు సమిష్టిగా పనిచేస్తూ రోడ్లను మెరుగుపడే విధంగా తీర్చిదిద్దాలన్నారు. పెరుగుతున్న నగర జనాభాను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. జనగాం నగరం చుట్టూ నేషనల్ హైవేను కలుపుతూ 39 కిలోమీటర్ల ఔటర్ రింగ్‌రోడ్‌ను నిర్మించాలని ప్రతిపాదించారు.నేషనల్ హైవే, రోడ్లు భవనాల శాఖ అధికారులు సంయుక్తంగా ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. రింగ్ రోడ్ చుట్టూ గ్రోత్ కారిడార్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుగానే ప్రణాళికలు రచించాలన్నారు. జనగామ పట్టణ ఆధునీకరణ కోసం కూడా అధికారులు డిపిఆర్‌ను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జనగాం కలెక్టర్ దేవసేన, ఎమ్మెల్యేలు రాజయ్య, దయాకర్‌రావు, యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్న జిల్లాలతో ఎమ్మెల్యేలకు తిప్పలు?

- కొత్త జిల్లాలలో కొనసాగుతున్న ప్రభుత్వ పాలన
- రెండు మూడు జిల్లాల పరిధిలోకి అసెంబ్లీ నియోజకవర్గం
- నియోజకవర్గాల పునర్విభజనపై కొనసాగుతున్న సస్పెన్స్
- కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్న టిఆర్ ఎస్
- ఆయా జిల్లాల నేతలతో ఇప్పటి నుండే సత్సంబంధాలు
- ప్రభుత్వ లీకేజిలతో ముందే సర్దుకుంటున్న నేతలు





మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః కొద్ది రోజుల క్రితం వరకు 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఇపుడు 31 జిల్లాలుగా ఆవిర్భవించింది. నియోజక వర్గాల పునర్విభజనను దృష్టిలో ఉంచుకుని జిల్లాల విభజన ప్రక్రియను చేపట్టారని రాజకీయ విశ్లేషకులు భావించారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలోని అసెంబ్లీ స్థానాల సంఖ్య 119నుండి 153కు పెరుగు తుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ నాయకులంతా తాము ఏ జిల్లాలో ఉండబోతున్నామో ముందే తెలుసుకుంటూ దస్తీలు వేసే పనిలో బిజీగా ఉన్నారు. ఒక్కో జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం రెండు, మూడు జిల్లాల పరిదిలోకి వచ్చింది. దీంతో ఆయా నియోజకవర్గాలకు చెందిన నేతలు అయోమయానికి గురవుతున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ఇప్పట్లో చేపట్టలేమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయడంతో టిఆర్‌ఎస్ నేతలు పునరాలోచనలో పడ్డారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత గులాబీ పార్టీలోకి వెల్లువలా వలసలు పోటెత్తాయి. అన్ని పార్టీల నేతలు కూడా టిఆర్‌ఎస్‌లో చేరడంతో నియోజకవర్గాల పునర్విభజనపై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పట్లో అసెంబ్లీ నియోజక వర్గాల పెంపు సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది. చాలామంది రాజకీయ నాయకులు ఈ ప్రకటనతో ఢీలా పడ్డారు. కేంద్రం నిర్ణయం ఎలా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం జిల్లాల విభజన ప్రక్రియను పూర్తి చేసింది. ఇప్పటికే అధికార టిఆర్‌ఎస్ నేతలతో సిఎం కెసిఆర్ పలు దఫాలుగా సమావేశమయ్యారు.ఆయా జిల్లాలో పార్టీ కమిటీలకు సంబంధించి వారం రోజుల పాటు పార్టీ నేతలు తీవ్రంగా కసరత్తు చేశారు. మొత్తం 31 జిల్లాలకు అధ్యక్ష, కార్యదర్శులను ప్రకటించడంతో పాటు కార్యవర్గాల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకున్నప్పటికి నోట్ల రద్దు అంశం తెరపైకి రావడంతో దానిని వాయిదా వేసుకున్నారు. కమిటీల ఏర్పాటుపై పార్టీకి సంబంధించి సీనియర్ నేత కె.కేశవరావు నేతృత్వంలో ఓ కమిటీని నియమించారు. టిఆర్‌ఎస్ శాసనసభ్యులు, మండలి సభ్యులతో పాటు పలువురు సీనియర్ నేతలు జిల్లాలకు సంబందించి తమ అభిప్రాయాలను ఆయనతో పంచుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికి పలు జిల్లాలో జిల్లాల సాధన కోసం ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయి.నల్గొండలోని మిర్యాలగూడ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ములుగును జిల్లా కేంద్రాలుగా ప్రకటించాలని వస్తున్న డిమాండ్లతో ప్రభుత్వం పునరాలోచనలో పడ్డట్లు సమాచారం.

రెండు, మూడు జిల్లాల పరిధిలోకి ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం ఒక జిల్లా పరిదిలో ఉండేది. కానీ కెసిఆర్ హర్యాణా రాష్ట్రంలో ఉన్నట్లు ఈ సారి చేసే జిల్లాల విభజనలో అసెంబ్లీ నియోజకవర్గం రెండు లేదా మూడు జిల్లాల పరిదిలో ఉండే విధంగా ఏర్పాట్లు చేశారు. ఉదాహరణకు వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గం మానుకోట, జనగాం జిలాలో పరిదిలో ఉంది. అదే విధంగా జనగాం నియోజకవర్గం సిద్దిపేట, జనగాం జిల్లాలలో విస్తరించి ఉంది. ఆలేరు భువనగిరి జిల్లాల పరిదిలోకి వస్తుంది. కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ అర్బన్ జిల్లాల పరిదిలోకి విస్తరించింది. దీనిని బట్టి హుస్నాబాద్ రెండు మండలాలకు ఒక జిల్లా ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. హుజురాబాద్, వేములవాడ, తదితర నియోజకవర్గాలలో ఇదే పరిస్థితులు ఉన్నాయి. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు సగానికి పైగా నియోజకవర్గాలలో ఇదే పరిస్థితులు ఏర్పడతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కొత్త స్నేహితులను వెతుక్కునే పనిలో రాజకీయ నేతలు

ఇప్పటి నుండే ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కొత్త స్నేహితులను వెతుక్కునే పనిలో ఉన్నారు. సీనియర్ రాజకీయ నాయకులుగా ఉన్న టిఆర్‌ఎస్ నేతలు ఈ రేసులో ముందున్నారు. ఇన్నాళ్లు కరీంనగర్ జిల్లాకు సంబందించి సీనియర్ మంత్రిగా ఉన్న ఈటెల రాజేందర్ తన అసెంబ్లీ సెగ్మెంట్ వరంగల్ జిల్లాకు మారుతుండడంతో ఓరుగల్లు నేతలతో సత్సంబందాలు నెరుపుతున్నారు. అటు కరీంనగర్, ఇటు వరంగల్ జిల్లాలకు చెందిన నేతలతో ఏకకాలంలో టచ్‌లో ఉంటున్నారు. ఇటీవల ఆటో డ్రైవర్స్ చేపట్టిన మహర్యాలీకి హజరైన సందర్భంగా మాట్లాడుతూ తాను ఇక నుండి వరంగల్‌కు చెందిన వాడిగా రికార్డులలోకి మార్చుకోవాల్సి వస్తుందని సరదాగా వ్యాఖ్యానించారు. ఆయన ప్రాతినిథ్యం వహిసతున్న హుజురాబాద్‌లోని కమలాపూర్ మండలం వరంగల్ అర్బన్ జిల్లాలో కలవడడంతో ఆయన పై కామెంట్లు చేశారు. టిఆర్‌ఎస్‌కు సంబందించిన మరో సీనియర్ నేత కెప్టెన్ లక్ష్మికాంతరావు ఇప్పటికే తన మకాంను కరీంనగర్ నుండి వరంగల్‌కు మార్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఎవరు వరంగల్‌కు వచ్చినా కెప్టెన్ ఇల్లే క్యాంప్ ఆఫీస్‌గా మారుతుంది. కరీంనగర్ జిల్లాకే చెందిన మాజీ మంత్రి కాంగ్రెస్ నేత దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆ జిల్లా వైపు చూడడమే మానేశారు. ఆయన నియోజకవర్గం మంథని కొత్తగా ఏర్పడే భూపాలపల్లి జిల్లాలో కలవనుండడంతో ఆయన ఇప్పటి నుండే ఆ జిల్లా పరిదిలోకి రావడంతో ఆయా నియోజకవర్గాలకు చెందిన నేతలతో సత్సంబందాలు నెరుపుతున్నారు. మంత్రి అజ్మీరా చందులాల్ సైతం తన నూతన జిల్లాగా ఏర్పడబోయే భూపాలపల్లికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ఖాళీగా ఉండే అసెంబ్లీ నియోజకవర్గాలలో దస్తీలు వేసే పనిలో అన్ని జిల్లాలకు చెందిన నేతలు క్యూ కడుతున్నారు. సిఎం కెసిఆర్ జిల్లాల విభజన ప్రక్రియను ముగించగా నేతలు మాత్రం కొత్త స్నేహితులను వెతుక్కునే పనిలో వేగం పెంచారు.

ఫోటోగ్రాఫర్ల విధి నిర్వహణ ఎంతో కష్టం

జాగృతి తరపున అవార్డులిస్తాం



హైదరాబాద్, సూర్యప్రధాన ప్రతినిధి : రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీఆర్ ఎస్ ఎంపీ కవిత, మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ హాజరయ్యారు. ఉత్తమ ఫోటోగ్రాఫర్లకు వీరిద్దరూ అవార్డులను అందజేశారు. అంతకుముందు ఫోటో ఎగ్జిబిషన్‌ను కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్ల విధి నిర్వహణ ఎంతో కష్టమైనదని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా జాగృతి తతపున ఉత్తమ ఫోటోగ్రాఫర్లకు అవార్డులు ఇస్తామని కవిత ప్రకటించారు. రాజకీయ నాయకులకు, ఫోటోగ్రాఫర్లకు చాలా దగ్గర సంబంధం ఉంటుందన్నారు కవిత. ఒకటే సన్నివేశాన్ని రెండు విధాలుగా చూపించేవాళ్ళను చాలా సందర్భాలలో తాను దగ్గర నుండి చూశానని చెప్పారు. ప్రతి నిత్యం, క్షణం అప్రమత్తంగా ఉండేవాళ్లే ఫోటోగ్రాఫర్లు అని చెప్పారు. జిల్లాల నుండి గ్రామాల వరకు జరిగే బతుకమ్మను గ్రౌండ్ వర్క్ చేయాలని ఫోటో జర్నలిస్టులను కోరారు. దీనికి తెలంగాణ జాగృఎతి ఎప్పటికీ సపోర్ట్ ఇస్తుందని హామీ ఇచ్చారు.

'ఆకుపచ్చ వార్డుగా తీర్చిదిద్దికోవాలి'



సూర్యాపేటటౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని 2వ వార్డును ఆకు పచ్చని వార్డ్‌గా తీర్చిదిద్దికోవాలని ఇతర వార్డులకు ఆదర్శంగా వుండాలని విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలన్నారు. 2వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ నాటిన మొక్కలకు ట్రీగార్డులను కొనుగోలు చేసి రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళికప్రకాశ్ లచే మొక్కలకు ట్రీగార్డులను ఏర్పాటుచే సి వార్డు ప్రజలకు పంపిణి చేశారు. అనంతరం టిఆర్‌ఎస్‌నాయకులు కృపాకర్ మాట్లాడుతూ 200 మొక్కలకు ట్రీగార్డులను కొనుగొలు చేశామని, ఒక్కొట్రీగార్డ్ కు రూ. 250 చొప్పున 10 వేల ఖర్చు అయిందన్నారు. మా వార్డును ఆకు పచ్చని వనంగా తయారు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ఉప్పల ఆనంద్, జిల్లా నాయకులు గండూరి ప్రకాశ్, మారిపెద్ది శ్రీనువాస్‌గౌడ్, గండూరి కృపాకర్, కోడి సైదులుయాదవ్, చల్లా లక్ష్మికాంత్, చల్లా లక్ష్మి ప్రసాద్, ముప్పరాపు నరేందర్, మిట్టిపెల్లి రమేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఉద్యోగాల ప్రకటనలు తప్ప.. నోటిఫికేషన్స్ ఇవ్వలేదు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఉద్యోగాల ప్రకటనలు తప్ప... నోటిఫికేషన్స్ ఇవ్వడంలేదని ప్రొఫెసర్ కోదండరామ్ ఆరోపించారు. మఖ్దూం భవన్‌లో సేవ్ ధర్నా చౌక్ పరిరక్షణ కమిటీ భేటీ అయింది. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టమైన కేలండర్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలపై దసరా తర్వాత నిరసన సభ పెడతామని, ఈనెల 21న చలో ఢిల్లీ, జంతర్‌మంతర్ దగ్గర ధర్నా నిర్వహిస్తామని సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి తెలిపారు

సచివాలయంలో సీఐల ఆందోళన



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : తెలంగాణ సచివాలయంలో సీఐలు ఆందోళనకు దిగారు. తమకు పదోన్నతులు ఇవ్వడం లేదంటూ 89-91 బ్యాచ్‌కు చెందిన సీఐలు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్, 5వ జోన్‌లో డీఎస్పీలుగా పదోన్నతులు ఇవ్వాలని సీఐలు డిమాండ్ చేస్తున్నారు. అయితే హోంమంత్రి దగ్గర ఫైల్ ఉన్నా. కావాలనే అనుమతులు ఇవ్వటం లేదంటూ సీఐలు మండిపడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పట్నుంచి మాకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత అయినా న్యాయం జరుగుతుందనుకుంటే కొద్దిమంది అధికారుల నిర్లక్ష్యం వల్లే పదోన్నతులు రాలేదంటూ సీఐలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిషేధం మాటున విక్రయం

- యథేచ్చగా గుట్కా, ఖైనీల విక్రయాలు
- ఇతర రాష్ట్రాల నుంచి తరలివస్తున్నా అరికట్టని వైనం
- అధికారులకు భారీగా మాముళ్లు
- లక్షలు కూడబెడుతున్న వ్యాపారులు



కరీంనగర్- సూర్యప్రధానప్రతినిధి : పొగాకు ఉత్పత్తులు అయిన ఖైనీ, గుట్కాలను కేంద్ర ప్రభుత్వం నిషేదించినా... ఆ పేరుతో వ్యాపారులు నిర్బయంగా విక్రయిస్తు దోచుకుంటున్నారు. సమీప రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేష్ నుంచి ప్రతి రోజు పార్సిల్ సర్వీసులు, ఇతర రవాణా మార్గాల ద్వారా మూటలకు మూటలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలలోని రహస్య ప్రాంతాల్లో దిగుమతి అవుతున్నాయి. ఈ ఉత్పత్తులను దేశ వ్యాప్తంగా నిషేదించినా... రాష్ట్రంలోనే కాక దేశ వ్యాప్తంగా రహస్యంగా గుట్కాలు, ఖైనీలు తయరువుతునే ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో కూడా పలుచోట్ల రహస్య ప్రదేశాల్లో ఖైనీలు, గుట్కాలు తయారు చేస్తున్నారు. సరుకుల క్రింద ఇతర రాష్ట్రాల నుంచి లారీల్లో గుట్టుచప్పుడు కాకుండా సిషేదిత గుట్కా, ఖైనీ ప్యాకెట్లను ఉమ్మడి జిల్లాకు తరలిస్తున్నారు. పేరుకు లారీల్లో వస్త్రాలు, నిత్యావసర వస్తువులు తరలిస్తున్నట్లు వే బిల్లులు తీసుకుని, పైన అసలు సరుకులు కింద గుట్కా ఖైనీలు రవాణా చేస్తున్నారు. వీటితో పాటు వివిధ ట్రావెల్స్, ట్రాన్స్‌పోర్టుల ద్వారా నీటిని తరలిస్తున్నారు. జాతయ రహదారిపై వెళ్లే లారీల్లో కూడా వీటిని తెప్పిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు మాఫీయాగా తయరై రూ. కోట్ల అక్రమ వ్యాపారం చేస్తున్నారు.

తూతూ మంత్రంగా తనిఖీలు ....

నిషేదిత గుట్కా, ఖైనీలు, టీ, సిగరేటు, కేఫ్‌లతో ప్రొవిజన్స్ దుకాణాల్లో కూడా యథేచ్చగా విక్రయిస్తున్నారు. అయితే అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. సంబంధిత అధికారులకు భారీగా మాముళ్లు అందడంతోనే అక్రమ వ్యాపారం జరుగుతున్నా మిన్నకుండిపోతున్నారని తెలుస్తుంది. అయితే అప్పుడప్పుడు దాడులు చేసినా పూర్తి స్థాయిలో నియంత్రించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.


అంగట్లో దొరికేవి ఇవే...

గుట్కాల్లో ఎండిఎం, సీఎం గుట్కా, ఆర్ ఆర్ గుట్కా, మామ్‌లు ఉంటాయి. ఖైనీల్లో రాజాఖైనీ, హాన్స్, దూడ ఖైనీలు ఉన్నాయి. కొత్తగ 24 కంపెనీ పేరుతో ఒక్కపొడి, నిషేదిత మసాల ప్యాకెట్లు రెండు ఇస్తారు. అవి రెండింటిని కలుపుకుని నోటిలో వేసుకోవాల.ఇలా వీటిని దుకాణా యజమానులు బహిరంగంగా విక్రయాలు చేస్తున్నారు. ప్రతి టీ దుకాణంలో బల్ల కింద పెట్టుకుని అడిగిన వారికి అందచేస్తున్నారు. ఏలా రూ. 50 కోట్ల వ్యాపారం ప్రతి నెలా నిషేదిత గుట్కాలతో ఏటా ఉమ్మడి జిల్లాలో రూ.50 కోట్ల వ్యాపారం జరుగుతుందని విశ్వసనీయ సమాచారం. అధికారికంగా వీటిని నిషేదించి డంతో వీటి అసలు ధరపై రెండు మూడు రెట్లు అధికంగా విక్రయిసు_్తన్నారు. దీంతో వ్యాపారులకు లాభాలు అధికంగా ఉండంతో నిషేదాన్ని అడు కునే కొన్ని శాఖల అధికారులకు భారీగా ముడుపులు ఇచ్చి, తమ వ్యాపారాన్ని విస్తరించు కుంటున్నారు. గతంలో ఎంతో మంది చేతుల్లో ఉండే ఈ వ్యాపారం నిషేదంతో కొందరి చేతుల్లొకి చేరడంతో సునాయసంగా నెలకు రూ. లక్షలు సంపాదిస్తున్నారు.

7 శాఖల్లో సమన్వయ లోపం...

నిషేదిత ఉత్పత్తుల విక్రయాలు నియంత్రణ భాధ్యత ప్రభుత్వం ఆరోగ్యం, పోలీస్, విజిలెన్స్, కుటుంబ సంక్షేమం,రవాణా, పంచాయతీరాజ్, కార్పోరేషన్లపై ఉంది. అయితే ఆయా శాఖల సమన్వయంతో పని చేస్తే నిషేదిత పదర్ధాలు అరికట్ట డం పెద్ద కష్టం కాదని విశ్లేషకులు చెబుతున్నారు. పోలీసులు, విజిలెన్స్ అధికారులు తప్పితే ఇతర శాఖలు సరిగా తమ విధులు నిర్వహించట్లేదని ఆరోపణలు ఉన్నాయి.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అవినీతి



మహబూబ్‌నగర్,మేజర్‌న్యూస్: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భారీ అవినీతి జరిగిందని బీజేపీ నేత నాగం జనార్ధన్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఇక్కడ మీడియాతో మాట్లాడిన ఆయన టీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతి మయం అయిందని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా మోటార్ పంపుల కొనుగోళ్లలో రూ.2500 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. టీఆర్‌ఎస్ నేతలు దోచుకున్న సొమ్ముతో 50 వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించవచ్చునని వ్యాఖ్యానించారు. వైఎస్ హయాంలో కూడా ఇంతటి అవినీతి జరగలేదన్నారు. కేసీఆర్ పాలనలో బంగారు తెలంగాణ కాదు.. బిచ్చగాళ్ల తెలంగాణా అవుతోందని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరుగుతున్న అవినీతిపై 15 రోజుల్లో విచారణ చేపట్టాలని నాగం డిమాండ్ చేశారు.

బ్రాహ్మణ సదనం భవనానికి

మంత్రి జగదీష్‌రెడ్డి శంకుస్థాపన



సూర్యాపేటప్రతినిధి, మేజర్‌న్యూస్: సూర్యాపేట జిల్లా కేంద్రంలో దురాజ్‌పల్లి వద్ద జాతీయ రహదారి ప్రక్కన రూ. 1 కోటి వ్యయంతో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఆద్వర్యంలో నిర్మించే విప్రహిత బ్రాహ్మణ సదనం భవనం నిర్మాణంకు శనివారం రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య రాష్ట్ర ప్రభుత్వ సహలదారు మరియు బ్రహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డా,, కె.వి. రమణాచారి, ఎంఎల్‌సి పురాణం పుతీస్‌కుమార్ తదితర ప్రముఖు లు సమక్షంలో భూమి పూజ చేశారు. అనంతరం సూర్యాపేట పంక్షన్‌హాల్‌లో డా,, కె.వి. రమణాచారి అద్యక్షులు నిర్వహించిన అవగాహన సదస్సులో బ్రహ్మణ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి సంక్షేమ మంత్రి వవరించారు. బ్రాహ్మణ సదనం నిర్మాణానికి ఎకరం భూమిని విరాళంగా ఇచ్చిన డా,, ఆదురిత రామయ్య దంపతులను సత్కరించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నే 2003లో జరిగిన గోదావరి పుష్కరాలలో తెలంగాణ బ్రహ్మణులకు, ఆలయాల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపిన వివక్షతను కేసిఆర్ గుర్తించారని మంత్రి తెలిపారు. రాష్టం ఏర్పడిన వెంటనే తెలంగాణలోని అన్నివర్గాలు, సంస్కృతిఉతుల, సంప్రదాయాలను గౌవరవిం చేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నట్లు తెలిపారు. అనుభ వజ్ఞులను ఈపరిషత్‌లో నియమించి, బ్రాహ్మణులకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. రాజధానికి వెలుపల నిర్మిస్తున్న సదనం మనదేనని, సంవత్సర కాలంలో పూర్తిచేయించి ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం చేయించనున్నట్లు తెలిపారు. బ్రాహ్మణ సదనమును సమావేశాలు, శుభాకార్యాలకు మాత్రమే పరిమితం చేయకుండా ఆధ్యాత్మిక, విద్యా వికాస కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి జగదీష్‌రెడ్డి తెలిపారు.

అనుమానంతో కోడలిపై హత్యాయత్నం

ఆత్మహత్యాయత్నం చేసుకున్న మామ



కాకినాడ, సూర్య ప్రతినిధి : కోడలిపై అనుమానంతో హత్యాయత్నం చేసి అనంతరం పీక కోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతమిది కాకినాడ రూరల్ నడకుదురులో జరిగింది. దీనిపై పోలీస్‌ల కథనం ప్రకారం నడకుదురుకు చెందిన ముసుకోడు వెంకన్న కొడుకు, కోడలు వద్ద ఉంటున్నారు. అయితే కొడుకు స్థానిక హోటల్‌లో పని చేస్తున్నాడు. మామ వెంకన్న కోడలిపై అనుమానంతో శుక్రవారం రాత్రి 8 గంటలకు కరెంటు పోవడంతో, కోడలు కనిపించకపోవడంతో మరింత అనుమానం ఎక్కువై శనివారం ఉదయం 11 గంటల సమయంలో కోడలు దుర్గ టివి చూస్తుండగా వెనుక నుండి వచ్చి కత్తితో విచక్షణా రహితంగా చేతిపై, కాలిపై దాడిచేశాడు. అనంతరం భయంతో వెంకన్న తన పీకను కోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిని గమనించిన స్థానికులు ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలించారు. రూరల్ సిఐ పవన్‌కిషోర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుంభకోణాలకు నిలయంగా కేసీఆర్ ప్రభుత్వం

పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి



శంషాబాద్ మేజర్‌న్యూస్ : శనివారం శంషాబాద్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వేణుగౌడ్ ఇంట్లో పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సోనియాగాంధి నాయకత్వంలో యుపిఏ ప్రభుత్వం హైదరాబాద్ శివారు ప్రాంతాలైన రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్, మహేశ్వరం ప్రాంతాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వేట్‌మెంట్ రీజియన్ 2013లో కేంద్ర, రాష్ట్ర ప్రభూత్వాలు మంజురు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్యోద్దేశం ఈ ప్రాంతం ఒక గొప్ప ఐటీ హబ్‌గా మారాలని ప్రపంచంలోనే చాలా ప్రఖ్యాతి గాంచిన సికాన్ వ్యాలి, చైనాలోని శాంజైన్ స్తాయిలో ఎదగాలని ఆస్తాయిలో పెట్టుబడులు రావాలని లక్షలాది ఉద్యోగాలు మనయవతకు రావిలని ఐటీఐఆర్ ప్రాజెక్ట్ తేవడం జరిగింది. 2014లో ప్రభుత్వాలు మారాయి, బాదాకరమైన విషయం ఏమంటే కేసీఆర్ ఐటీఐఆర్ చాల గొప్ప ప్రాజెక్టు అని ఆయనే స్వయంగా చేవెళ్ల బహిరంగ సభలో చెప్పారు. తర్వాత 2014లో మొదటి శాసనసభ సమావేశంలో గవర్నర్ ప్రసంగంలో ఐటీఐఆర్ ద్వారాఎరెండు లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని 50లక్షల ఉద్యోగావకాశం దొరుకుతందని చెప్పి మార్చ్ 2017లో బడ్జెట్ సమావేశంలో మళ్లి ఆదే మాట గవర్నర్ ప్రసంగంలో చెప్పించిన కేసీఆర్ ఐటీఆర్ఐ ప్రాజెక్టు ఏమైంది ఎక్కడవేసిన గొంగడి అక్కడే వుంది ప్రాజెక్టులేదు ఒక్క వుద్యోగం లేదు ఇది కేసీఆర్ పాలనకు నిదర్శనం కాదా అని అడుగుతన్నా అని అన్నారు. పాత పనులకేదిక్కులేదు కొత్త పనులు ఏమి చేస్తారు అని కాంగ్రెస్ తరపున నేను అదుగుతున్నాను. ముదు సంవత్సరాలు పూర్తిఅవుతున్నా చేసింది ఏమీలేదు. ప్రజలను మభ్యపెట్టడం తప్ప అని అన్నారు. కాని గొప్పగొప్ప మాటలు మాట్లాడుతారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చినట్టు, మేమే డెవలప్ చేశామన్నట్టు గతంలో మంజూరైన ఐటీఐఆర్‌కే దికంకలేదు ఇంక మీరేం చేస్తారు అసలు ఈ ప్రాజెక్టు ఎందుకు చేయలేక పోతున్నారో కేసీఆర్ రంగారెడ్డి జిల్లా ప్రజలకు జవాబు చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నానారు. మరోవైపు గర్నమెంటు ఉద్యోగాలలో మూడుడేళ్లు దాటిన తర్వాత కేసీఆర్ ప్రకటిస్తరు 80వేల ఉద్యోగాలు ఇస్తామని ఇవి కాంగ్రెస్ ప్రభూత్వం ప్రకటించినవే మీరేమి కొత్తగా ఇస్తున్నవి చూపించాలన్నారు. వున్న ఉద్యోగాలే బర్తీ చేయలేని అసమర్ధులు. యువత తీవ్రమైన కోపంతో వున్నారు కాబట్టి ఎలక్షన్‌లు వస్తున్నాయి కాబట్టి ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటిస్తారు. ప్రైవేటు ఉద్యోగాలు కల్పించ లేక పోయారు, ఉద్యోగాల కల్పనలో కేసీఆర్ విఫలమైనారని చెప్పడానికి ఇదే పెద్ద నిదర్శనమని నేను అంటు నానన్నారు. కానీ కుంభకోణాలలో ముందజలో వుంది ప్రభుత్వం. శంషా బాద్ విషయంలో కేసీఆర్ వైఫల్యంతో ఇక్కడి ప్రాంతం డెవలప్ మంటుకు వెనకబడి పోయింది, దీనికి ఇక్కడి ప్రజలకు కేసీఆర్ జవాబు చెప్పాలి అలాగే సంజాయిషి కోరాలి అని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ హోమ్ మంత్రి సబితారెడ్డి, ఎంపి నంది ఎల్లయ్య, మల్లురవి, ఆలంపూర్ ఎంఎల్‌ఏ సంపత్ కుమార్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రావన్ కుమార్, కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి కార్తీర్ రెడ్డి, శంషాబాద్ కాంగ్రెస్ ప్రసిడెంట్ వేణుగౌడ్, శంషాబాద్ సర్పంచి సిద్దేశ్వర్, కల్లెమ్ నరసింహ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

విక్రమ్ గౌడ్‌కు బెయిల్ మంజూరు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కాల్పుల కేసులో కాంగ్రెస్ యువ నేత విక్రమ్‌గౌడ్‌కు బెయిల్ మంజూరైంది. షరతులతో కూడిన బెయిల్‌ను నాంపల్లి కోర్టు మంజూరు చేసింది. ప్రతీ ఆదివారం తప్పకుండా పోలీసు స్టేషన్‌కు వెళ్లి సంతకం చేయాలని కోర్టు విక్రమ్ గౌడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో విక్రమ్‌గౌడ్‌ను ఆగస్టు 3న పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. అపోలో నుంచి నాంపల్లి కోర్టుకు తరలించిన విక్రమ్‌గౌడ్‌కు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. విక్రమ్‌గౌడ్‌ను ఒక్క రోజు పోలీసు కస్టడీకి అనుమతించడంతో.. ఈ నెల 9న ఆయనను పోలీసులు విచారించి కీలక సమాచారం రాబట్టిన విషయం విదితమే.

తొర్రూరు ఘటనలో టెర్రర్ యాంగిల్ లేదు

తొర్రూరు,మేజర్‌న్యూస్: తొర్రూరు పేలుడు ఘటనలో టెర్రర్ యాంగిల్ లేదని డీసీపీ వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. క్లూస్ టీమ్, ఎఫ్ఎల్ఎల్ నిపుణులు పరిశీలించారని, అనుమానాల నివృత్తి కోసమే సంఘటనా స్థలాన్ని పరిశీలించామని చెప్పారు. ఇటీవల తొర్రూరులో కుక్కర్ పేలి వ్యక్తి మృతి చెందాడు. దీంతో అది బాంబ్ అంటూ స్థానికంగా తీవ్ర ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఘటనపై స్పందించిన రాచకొండ సీపీ మహేశ్ భగవత్.. ఎల్‌బీనగర్ డీసీపీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించారు. దీనిపై విచారించిన డీసీపీ.. టెర్రర్ యాంగిల్ లేదని తేల్చేశారు.

ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు : స్పీకర్ కోడెల

విజయవాడ, సూర్య బ్యూరో : మానవ జీవితంలో ఎన్నో భావాలకు మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫోటోగ్రఫీ అని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు కోడెల శివప్రసాదరావు ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న స్పీకరు కోడెల శివప్రసాదరావు ఫోటోగ్రాఫర్లతో కలిసి సెల్ఫి దిగారు. 18వ శతాబ్ధంలో ప్రారంభమయిన ఫోటోగ్రఫీ రంగం సాంకేతిక పరిజ్ఞానం మేళవింపు తో ఆధునాతన కెమెరాలు అందుబాటు లోకి వచ్చాయన్నారు. 1837 లో ఫోటోగ్రఫీ ప్రాసెస్‌ను ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జెఎమ్ డాగ్యూ రే, జోషప్ నైస్ ఫొరెలు ప్రపంచానికి పరిచయం చేశారన్నారు.

1839 ఆగష్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఫోటోగ్రఫీ ప్రాసెస్ హక్కులను సొం తం చేసుకుని ప్రపంచానికి ఉచితంగా అందించిన రోజును పురస్కరించుకుని ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ప్రకటిం చడం జరిగిందని ఎంతో వ్యయ ప్రయాశలకు వచ్చి ఫోటో రంగంలో ఫోటోగ్రాఫర్లు అధ్భు తమైన ప్రకృతి అందాలను, సోయగాలతో పాటు మానవ జీవితానికి సంబంధించిన మధురానుభూతులను బంధిస్తారన్నారు.

ఫోటోగ్రాఫర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోటోగ్రాఫర్లను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఫోటోగ్రాఫర్లలో నైపుణ్యాన్ని ప్రజలకు తెలియజేయడంతోపాటు ఫోటోగ్రాఫ్‌ను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహించి వారిని సత్కరించుకోవడం జరుగుతుందని ఫోటోగ్రఫి దినోత్సవ సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలను తెలియ జేస్తున్నానని కోడెల శివప్రసాదరావు తెలిపారు.



నంద్యాల, కాకినాడల్లో టిడిపిదే విజయం

- రెండు చోట్ల టిడిపి అభ్యర్థులు విజయం సాధిస్తారు
- ఎపిని అన్ని రంగాల్లో ఆదుకునే వ్యక్తి చంద్రబాబు
- టిడిపి విజయంపై మంత్రి ప్రత్తిపాటి జోస్యం

కాకినాడ, సూర్యప్రతినిధి : నంద్యాల ఉప ఎన్నికల్లో పార్టీని నెగ్గించుకోవడానికి 16 సిబిఐ కేసుల్లో ఎ1 ముద్దాయిగా ఉన్న వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు వైఎస్. జగన్మోహన్‌రెడ్డి మకాం వేయగా, కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో ఈ కేసుల్లో ఎ2 ముద్దాయిగా ఉన్న విజయసాయిరెడ్డిలు మకాం వేసారని పౌం సరఫరాల శాఖమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అయితే వీరిద్దరు ఎంత కృషి చేసినా రెండుచోట్ల భారీ మెజార్టీతో టిడిపి అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన పేర్కొన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి పర్యవేక్షణ నిమిత్తం రాష్ట్రపార్టీ తరపున వచ్చిన పుల్లారావు శనివారం టిడిపి రెబల్స్‌ను బుజ్జగించి పోటీనుండి తప్పించేందుకు స్థానిక నాయకత్వంతో కలిసి ప్రయత్నించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలు 29న జరుగుతుండగా దానికి ఒకరోజు ముందు 28న నంద్యాల ఉప ఎన్నికల రిజాల్ట్స్ రానున్నాయని ఆయన వివరించారు. అయితే 28న భారీ మెజార్టీతో నంద్యాల ఉప ఎన్నికల రిజాల్ట్స్ వస్తాయని, అదే రిజల్ట్స్ కాకినాడలోను పునరా వృతం అవుతాయని ఆయన వివరించారు. ఎ1, ఎ2లు ఇద్దరూ రెండుచోట్ల ఓటమి చెందడం ఖాయమని ఆయన వివరించారు.

ప్రజల ముందుకు వస్తున్న సాక్షి చానల్, సాక్షి పత్రికలు రెండూ తనవి కాదని, భారతి సిమెంట్, హైద్రా బాద్, బెంగుళూరులలో ఉన్న భవంతులు రెండూ తనవి కాదని జగన్మోహన్‌రెడ్డి బొంకుతున్నారని, ఇది ఎవరివని చంట పిల్లవాడిని అడిగినా చెబుతారని పుల్లారావు పేర్కొన్నారని ఆయన ధ్వజమెత్తారు. జగన్మోహన్‌రెడ్డి రూ. 43 వేల కోట్లు అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు సిబిఐ గుర్తించడం,16 కేసుల్లో ఉన్నట్లు తేల్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అదుకునే వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ప్రజలు గుర్తించడం వల్లనే ఎన్నుకున్నారని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చారని ఆయన తెలియజేసారు. అన్ని వర్గా లను ఆదుకునే ప్రయత్నంలో బాగంగానే ఉద్యోగులకు ఉద్యోగవిరమణ వయసును 58నుండి 60కి పెంచారని, ఫిట్‌మెంట్‌ను కూడా43శాతం ఇచ్చారని తెలియజేసారు. ప్రజలందరికీ సంక్షేమాన్ని అందించే ప్రయత్నంలో భాగంగా 34వేల ఇళ్ళను ఇస్తున్నామని, 100 గజాల స్థలం ఆక్రమించుకున్న వారికి స్థలా లను శాశ్వత ప్రతిపాదిక అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఉల్లిపాయలు కే.జి ఒక్కింటికీ రూ.30లు అయిన తక్షణం రైతుబజార్‌లో రూ.22లు తో అమ్మేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలియజేసారు. దూరదృష్టితో చంద్రబాబు నాయుడు ప్రతి అంశం పై తీసుకుంటున్న చర్యలవల్లనే ఈమొత్తం సాధించగలుగుతున్నామన్నారు.

3 ఏళ్లలో కాకినాడలో జరిగిన అభివృద్ధి ఇదే :

కాకినాడలో గత 3 సంవత్సరాలలో రూ.40.06 కోట్లతో 290కిలోమీటర్ల రహదారులు వేసామని,రూ.20.25కోట్లతో 24కిలోమీటర్ల డ్రైయినేజిలను నిర్మించామని, రూ.77.05 కోట్లతో కొత్తగా డ్రైయిన్ల నిర్మించాలని ప్రతిపాదించినట్లు ఆయన తెలియజేసారు. పోలవరం జీవనాడి అని దూరదృష్టితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనిని పూర్తిచేసేందుకు చేస్తున్న కృషిని అడ్డుకునేందుకు వైఎస్ఆర్‌సిపి ప్రయత్నం చేస్తుందన్నారు. పోలవరం పూర్తయితే ధవళేశ్వరం బ్యారేజి నిర్మించి కాటన్‌దొరను ఏ విధంగా ప్రజలు గుర్తించుకుంటారో, అదే విధంగా చంద్రబాబు వారి హృదయాల్లో స్థిరనివాశం ఏర్పరుచుకుంటారన్న భావనతోనే ప్రతిపక్ష వైఎస్ఆర్‌సిపి లేనిపోని ఆరోప ణలతో రాష్ట్ర అభివృద్ధికి అన్నివిధాల ఆటంకం కలిగించే ప్రయత్నం చేస్తుంద న్నారు. ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప మాట్లాడుతూ కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో టిడిపి పోటీ చేస్తున్న 39 డివిజన్లలో, బిజెపి పోటీ చేస్తున్న 9 డివిజన్లలో ఇన్‌ఛార్జిలను నియమించి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

సిఎం పుడ్‌వ్యాన్‌పై రాద్ధాంతంలో వైసిపి నైజం నంద్యాల ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్ళే పుడ్‌వ్యాన్‌పై వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు రాద్ధాంతం చేయడం ఆ పార్టీ నైజాన్ని తెలియ జేస్తుందని చిన రాజప్ప తెలిపారు. ఇటువంటి సంఘటనల్లో సాధారణంగా ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేయాల్సి ఉండగా ఈవిధంగా రాద్ధాంతం చేసారని, తీరా పరిశీలన అనంతరం అందులో ముఖ్యమంత్రికి వినియోగించే ఆహారపదార్ధాలు మాత్రమే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కాకినాడకు ప్రధాన సమస్య అయిన కంపోస్ట్ యార్డు కోసం తన నియోజకవర్గం సామర్లకోటలో 10 ఎకరాలను కేటాయించినట్లు చినరాజప్ప వెల్లడించారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజికి కాకినాడ సానుకూలంగా లేనందున ఎత్తిపోతల పథకం మాదిరిగా నీటిని పంపుల తోడే విధానాన్ని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించిన విషయాన్ని ఆయన తెలియజేసారు. సముద్రమట్టానికి సమానంగా కాకినాడ ఉండటం వల్ల సీఎం చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి అధ్యక్షులు నామన రాంబాబు, డిసిసిబి ఛైర్మన్ వరు పుల రాజా, రాజా నగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, బోళ్ళ వెంకట కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మునిసిపాలిటీ సమగ్ర అభివృద్ధే ధ్యేయం



విజయవాడ, సూర్య బ్యూరో : తల్లి, పిల్ల కాంగ్రెస్‌ల హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన మున్సిపాలిటీలను మూడేళ్ళలో అన్ని విధాలా అభివృద్ధి చేసి దేశంలోనే ఉత్తమ మున్సిపాలిటీలుగా టిడిపి ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజా సేవలన్నింటిని ఆన్‌లౌన్‌లో చేయడం జరుగుతుందని దీని వలన కాలయాపన అవదన్నారు. పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. మున్సిపాలిటీల్లో రోడ్ల నిర్మాణం, ఇంటింటా చెత్త సేకరణ, మొక్కలు పెంపకం, ఉద్యానవనాల అభివృద్ధి, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, పారిశుధ్యం, ఎల్ఈడీ వీధిదీపాలు, మరుగుదొడ్లు తదితర కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు ప్రజల ఫీడ్‌బ్యాంక్ తీసుకుని సక్రమంగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ఏ ఒక్క మునిసిపాలిటీ నిర్లక్ష్యానికి గురికాకుండా అన్ని మునిసిపాలిటీలు సమగ్రాభివృద్ధి జరిపేందుకు ప్రభుత్వం ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తుందన్నారు.

జల వనరుల శాఖ కార్యాలయ నిర్మాణంపై

మంత్రి దేవినేని ఉమాకు ఉద్యోగుల హర్షం



విజయవాడ, సూర్య బ్యూరో : జలవనరుల శాఖ ఉద్యోగుల ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని కార్యాలయవు భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని దేవినేని ఉమామహేశ్వరరావు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేయడం పట్ల జలవనరుల శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక మ్యూజియం రోడ్డులో జలవనరుల శాఖ ప్రాంగంణలో కార్యాలయ భవనాలను నిర్మించేందుకు గతంలో ప్రతిపాదనలు ఆమోదించినప్పటికి నిర్మాణవు పనులు చేపట్టంలో జరుగుతున్న జ్యాపాన్ని ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు దేవినేని ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చారు. కార్యాలవు ఉద్యోగులకు కార్యాలయవు విధులను నిర్వహించేందుకు అనువైన భవనం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని మరీ ముఖ్యంగా మహిళ ఉద్యోగస్తుల ఇబ్బందులు చెప్ప నలివికావని తాము మరింత సమర్థవంతగా పనిచేయటానికి సాధ్యమైన త్వరలో భవనాల నిర్మించాలని మంత్రిని కోరారు. జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్ర టరీ భవన నిర్మాణల పట్ల ప్రత్యేక దృష్టి తీసుకొని ఉద్యోగులకు అసౌకర్యం కలగకుండా రానున్న 6 మాసాలలో భవనాలను నిర్మించి ఉద్యోగులకు నూతన భవనంలో ఉద్యోగులు విధులను నిర్వహించేటట్లు చూడాలని జలవనరుల శాఖ మంత్రిదేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. జల వనరుల శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి.చిరంజీవిరావు, కార్యదర్శి లంకేశ్వరరావు, జి.వి.ఎం.నాయుడు, సి.హెచ్.సాయి కిషోర్‌లు ఉన్నారు.

టిడిపి హయాంలోనే ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత

- ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- నంద్యాల టిడిపి అభ్యర్థి గెలుపుకు సహకరిద్దాం
- భూమాబ్రహ్మనందరెడ్డిని భారీమెజారిటీతో గెలుపించుకుందాం
- నంద్యాల అభివృద్ధిపై చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి
- అధిక నిధులు హెచ్చించి నంద్యాల రూపు రేఖలు మార్చాం
- నంద్యాల అభివృద్ధి చెందాలంటే టిడిపి అభ్యర్థికి పట్టం కట్టాలి
- ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శిద్ధా రాఘవరావు

నంద్యాల, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి కీలక పదవులిచ్చారని, టిడిపి అభ్యర్థి విజయంలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషించాలని మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. ఆర్యవైశ్యులంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అమితమైన ప్రేమ అన్నారు. తమిళనాడు రాష్ట్రంలో చట్ట సభలకు ఒక్క ఆర్యవైశ్యుడు కూడా ప్రాతినిధ్యం వహించడం లేదని మంత్రి పేర్కొన్నారు. శనివారం ఉదయం బొమ్మల సత్రం ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో వ్యాపారస్తులు మరియు ఆర్యవైశ్యులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఆర్థిక ఇప్పందులున్నప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి ప్రక్రియ ఆగలేదని అన్నారు. 12 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నంద్యాల అభివృద్ధికి చేసిందేమిలేదన్నారు. 1400 కోట్ల రూపాయలతో నంద్యాల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. వందల కోట్ల రూపాయలతో నంద్యాల ప్రజలు చిరకాల స్వప్నమైన రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. 800 కోట్ల రూపాయల వ్యయంతో నిరుపేదలకు 13 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మరో 2 సంవత్సరాలు టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని తెలిపారు. వైకాపా అభ్యర్థి శిల్పాకు గెలిచే అవకాశాలు లేవు, గెలిచినా ఆయన నంద్యాలకు చేసేది ఏమీ లేదన్నారు. వైకాపాకు వేసే ఓటు చెల్లని కాసు లాంటిందన్నారు. వైకాపా నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా లొంగకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను భూమా నాగిరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేశారన్నారు. జగన్ అధికారంలోకి వస్తానని కలలు కంటున్నాడని, ఒక వేళ జగన్ అధికారంలోకి వస్తే నంద్యాలను మరో పులివెందల చేస్తాడన్నారు. దివంగత నాయకులు భూమా నాగిరెడ్డి కలలు కన్న విధంగా నంద్యాలను అభివృద్ధి చేసి చూపిద్దామని ఆయన అన్నారు. తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మనందరెడ్డికి ఓటేసి భారీ మెజార్టీతో తెలిపించాలని ఈ సందర్భంగా మంత్రి శిద్ధా విజ్ఞప్తి చేశారు.



వచ్చే ఏడాది హజ్ యాత్రికుల్ని పంపడానికి ఏర్పాట్లు

మంత్రి నక్కా ఆనందబాబు



విజయవాడ, సూర్య బ్యూరో : శనివారం విమానంలో 897, మంది హజ్ యాత్రికులు మక్కా వెళ్ళారు. హజ్ యాత్రికులకు సహాయం అందించడానికి 4 హజ్ వాలెంటీర్లు కూడా వెళ్ళారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి నక్కా ఆనందబాబు యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఏడాది విజయవాడ నుంచి హజ్ యాత్రికుల్ని పంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, అత్యంత ఆధునిక సౌకర్యాలతో కడప, విజయవాడలో హజ్ భవనాలు నిర్మించడానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మతపెద్దలు, నేతలు పాల్గొని హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకానికి దరఖాస్తులు

విజయవాడ, సూర్యబ్యూరో : ప్రధాన మంత్రి ఉపాధి హామీ పథకం (పిఎంఇజిపి)లో భాగంగా వస్తువుల తయారీ, సర్వీసింగ్ పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికుల నుండి ధరఖాస్తులు కొరుతున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్‌మేనేజర్ ఎ.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి హామీ పథకంలో భాగంగా వస్తువుల తయారీ పరిశ్రమలకు 25లక్షల వరకు, సర్వీసింగ్ పరిశ్రమలకు 10 లక్షల వరకు అర్హత వుందన్నారు. పట్టణ మరియు గ్రామ పరిధిలో వున్నవారు జిల్లా పరిశ్రమల కేంద్రం వారికి, గ్రామ పరిధిలో వారు ఖాదీ విలేజి ఇండస్ట్రీస్ కమిషన్ , ఖాదీ విలేజి ఇండస్ట్రీస్ బోర్డు వారికి ధరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. అర్హత కలవారు తమ ధరఖాస్తులను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కెవిఐసిఆన్‌లైన్.జీవోవి.ఇన్ ఆన్‌లైన్ ద్వారా చేసుకొవచ్చునని ఇతర వివరముల కొరకు ఖాదీ విలేజి ఇండస్ట్రీస్ కమిషన్, 9849712900, ఖాదీ విలేజి ఇండస్ట్రీస్ బోర్డు 940814620 జిల్లా పరిశ్రమల కేంద్రం 8885094095 సంప్రదించగలరని ఆ ప్రకటనలో తెలిపారు.

ఫోటోగ్రాఫర్స్ వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి

దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ : మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఫోటోగ్రాఫ్‌లో వృత్తినైపుణ్యాన్ని పదునుపెట్టుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్రదేవాదాయ ధర్మాదాయశాఖమంత్రి పైడికొండల మాణిక్యాలరావు చెప్పారు. స్థానిక శ్రీసీతారామ భర్తీయా కళ్యాణమండపంలో శనివారం ఫోటోట్రేడ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 178వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంలో రాష్ట్ర మంత్రి మాణిక్యాలరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తి సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిఉందన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి వంటి వారితో అతిదగ్గరగా వ్యవహరించగలిగే వారు ఎవరైనా ఉంటే అది ఫోటోగ్రాఫర్లకే సంతరించిందన్నారు. అయితే ఈ ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా తమ వృత్తినైపుణ్యాన్ని ఎప్పటికపడు సంపాదించుకునేందుకు ఫోటోగ్రాఫర్‌లు మెళకువలు నేర్చుకోవాలని చెప్పారు. గతంలో ఏ కార్యక్రమాన్ని అయినా ఫోటోగ్రాఫర్ తప్పనిసరిగా ఉండవలసి వచ్చేదని అయితే ప్రస్తుతం అత్యాధునిక సెల్‌ఫోన్‌లు రావడంతో చాలామంది వాటిద్వారా ఫోటోలు, వీడియోగ్రఫీలు చేస్తున్నారని అన్నారు. ఇది సమాజంలో మీడియా మిత్రులు కూడా సెల్‌ఫోన్‌లు వినియోగిస్తున్నారన్నారు. అయితే దీనివల్ల ఫోటోగ్రాఫర్లు జీవనోపాధికి నష్టం లేదన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో ఎప్పటినుండో వున్నప్పటికీ ఆర్థికంగా మాత్రం ఎదగలేదన్నారు. తమ కుటుంబాల ఆర్థిక ఎదుగులకు కూడా ఫోటోగ్రాఫర్లు కృషిచేయాలన్నారు. ఫోటోగ్రాఫర్లుకు అవసరమైన సహాయ సహకారాలును అందిస్తానని ఇందుకు స్థానిక ఎంఎల్ఏ బడేటి కోట రామారావు (బుజ్జి) ద్వారా తనకు తెలియజేయవచ్చని అన్నారు. ఫోటో ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేసిన కొన్ని ఛాయచిత్రాలు అద్భుతంగా ఉన్నాయని ఇటువంటి ఫోటోగ్రాఫర్లు మన జిల్లాలో ఉండటం అభినందనీయమన్నారు. ఏలూరు ఎంఎల్ఏ బడేటి కోటరామారావు (బుజ్జి) మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి తమవంతు కృషిచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు మంచి ఆదరణ ఉందన్నారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకనుగుణంగా ఫోటోగ్రఫీలో వస్తున్న అంశాలను అవగాహన చేసుకుని ఈ రంగంలో మరింత నిష్ణాతులు కావాలన్నారు. ఫోటోట్రేడ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఏలూరు అధ్యక్ష, కార్యదర్శులు అమీర్‌భాషా, ఎస్ఎన్‌డి ప్రసాద్ మాట్లాడుతూ ఏలూరులో తమ అసోసియేషన్ భవనం నిర్మాణానికి సహకరించాలని కోరారు. తొలుత రామచంద్రరావుపేటలో ఫోటోగ్రఫీ సృష్టికర్త 'డాగురే' విగ్రహానికి రాష్ట్ర మంత్రి మాణిక్యాలరావు పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. శ్రీసీతారామ భర్తీయా కళ్యాణమండపంలో 'డాగురే' చిత్రపటానికి రాష్ట్రమంత్రి మాణిక్యాలరావు, ఎంఎల్ఏ బడేటి బుజ్జి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి 178వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ప్రారంభించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్లు మధు సూధన రావు, రాఘవులు, ఎం కృష్ణార్జునరావు, సిహెచ్‌వర్మలను మంత్రి మాణిక్యాలరావు, ఏలూరు ఎంఎల్ఏ బడేటి బుజ్జి, ఎంఎల్‌సి రాము సూర్యారావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి రాము సూర్యారావు, రాష్ట్ర సినీ,టివి అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అంబికాకృష్ణ, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పాలిప్రసాద్, నగర కోఆప్షన్ సభ్యులు యస్‌యంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు కప్పా ఉమామహేశ్వరరావు, వునుకొల్లు పార్ధసారథి, కోమర్తి వేణుగోపాలరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఉప్పాల జగదీష్‌బాబు, జిల్లెలమూడి నరసింహారావు, బిజెపి నాయకులు నాగం శివ, తదితరులు పాల్గొన్నారు.



సెప్టెంబర్ 1 నుండి హెల్మెట్ తప్పనిసరి

జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం



విజయవాడ, సూర్య బ్యూరో : సెప్టెంబర్ 1 నుండి ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించే విధంగా రహదారి భద్రతా కమిటి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టరు బి. లక్ష్మీకాంతం వెల్లడించారు. శనివారం కలెక్టరు తన క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టరు గందం చంద్రుడు, డి.సి.సి గజరావ్ భూపాల్ జిల్లా స్థాయి రహదారి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ విజయవాడ నగరంతో పాటు జిల్లాలో రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్యను తగ్గించాలని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటీవల జరుగుతున్న ద్విచక్ర వాహనాల ప్రమాదాల సంఘటనలలో కేవలం హెల్మెట్ ధరించక పోవటం వలన మరణాలు నమోదు అవుతున్నాయన్నారు. ద్విచక్రవాహనదారులకు హెల్మెట్లు అందుబాటులో వుండే విధంగా ట్రాఫిక్ పోలీసులు కృషి చేయలన్నారు. నాలుగు చక్రాల కార్లులు వినియోగించే వారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించే విధంగా సమావేశవు కమిటీ నిర్ణయించింది. సీటు బెల్టు ధరించకపోయినా జరిమానాలు విధించి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. సినిమా థియేటర్లతో పాటు కళాశాలలు జన సమూహం ఉన్న ప్రాంతల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, అవగహన సదస్సులు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా రవాణా వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఇలాంటి వాహనాలను ముందుస్తు అనుమతులు లేకుండా వాహన డిపోలకు తరలించాలని కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో డి.సి.పి. గజరావ్ భూపాల్, డి.టి.సి. మీరా ప్రసాద్, డి.ఆర్వ్.వో వేణుగోపాల్ రెడ్డి, ఆర్.డి.వో.లు ఎం.చక్రపాణి, పి.సాయిబాబ, సి.హెచ్.రంగయ్య, ఎస్.హారీష్, ఆర్.డ్బ్లూ.ఇంజినీర్లు, నేషనల్ హైవ్ ప్రాజెక్టు డైరెక్టర్లు పాల్గొన్నారు.

స్మార్ట్‌సిటీపై అధికార పార్టీకి ఖర్చు చెప్పే దమ్ముందా?

రెవెన్యూ శాఖ మాజీ మంత్రి ధర్మాన సూటిప్రశ్న

కాకినాడ, సూర్య ప్రతినిధి: కేంద్రప్రభుత్వం కేటాయించిన స్మార్ట్‌సిటీ నిధులకు సంబంధించి అధికార తెలుగుదేశం పార్టీకి ఖర్చు చెప్పే దమ్ముందా అని మాజీ మంత్రి, రాష్ట్ర వైఎస్సార్ సీపీ నేత ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. స్థానిక సినిమారోడ్డులో గల పద్మనాభ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాకినాడ స్మార్ట్‌సిటీకి రూ.10 కోట్లు కూడా ఖర్చు చేయకుండా తాత్సారం చేయడం వల్లే కేంద్రం నుండి నిధులు విడుదల ఆగిపోయిందని ఆయన తెలిపారు. భారతదేశం మొత్తం మీద విద్యుత్ చార్జీల ధరలు తగ్గితే... ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అవి పెరిగిపోతున్నాయన్నారు. భూములు, ఆస్తుల విలువలను మూడు సార్లు పెంచిందని ఆయన తెలిపారు. నంద్యాల ఉప ఎన్నికలోల బిజెపి కలిసి ఉన్నామని టిడిపి చెప్పలేదని, అక్కడ ప్రచారంలో బిజెపి జెండా ఎగుర వేయడానికి సాహసం చేయడం లేదని ఆయన వివరించారు. అక్కడ ముస్లిం మైనార్టీలు అధికంగా ఉండటం వల్ల బిజెపితో తమకున్న పొత్తును టిడిపి చెప్పలేకపోతుందన్నారు.

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో టిడిపికి ప్రజలే గుణపాఠం చెబుతారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకులు విజయసాయిరెడ్డి, మాజీమంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలమల శెట్టి సునీల్, టిడిపి జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు, కాకినాడ కో ఆర్డినేటర్‌లు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ముత్తా శశిధర్‌లు, మాజీ ఎమ్మెల్యేలు పాము రాజేశ్వరి, కర్రి పాపారాయుడు, వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులపై పోలీస్‌లు సక్రమంగా వ్యవహరించాలి

ఎస్పీ విశాల్ గున్నీ హెచ్చరిక

కాకినాడ, సూర్య ప్రతినిధి : ప్రజల నుండి నిత్యం వచ్చే అనేక ఫిర్యాదులపై పోలీస్‌లు సక్రమంగా వ్యవహరించి వాటికి పరిష్కార మార్గం చూపకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ హెచ్చరించారు. శనివారం స్థానిక సర్పవరం పోలీస్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పోలీస్ స్టేషన్‌లో సక్రమంగా వ్యవహరించగా తనవద్దకు మూడుసార్లు వారు రావ డం జరిగిందని, ఇలాంటి సంఘటనలు పునరావృతమయితే కఠినంగా వ్యవహరించి సంబంధిత పోలీస్ అధికారులపై చర్యలు చేపడతామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్లు ఏర్పాటు చేసి ప్రజలతో పోలీస్‌లకు మైత్రి సంబంధాలను పెంపొందిస్తా మన్నారు. దీనిపై పోలీస్‌లకు శిక్షణ ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. జాతీయ రహదారులు వెంబడి జరుగుతున్న ప్రమాదాలు నివారించేందుకు ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ వాహనాలు తిరిగేలా చర్యలు చేపట్టామన్నారు. మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో వుంచుకొని కాకినాడ నగరం, రూరల్‌లో 13 పికెటింగ్‌లు ఏర్పాటు చేశామని, ఇంకా అవస రమైన చోట్ల అదనపు బలగాలను రప్పించి శాంతిభద్రత కు భంగం కలుగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపడుతున్నామని, రౌడీ షీటర్లపై బైండోవర్ కేసులు పెట్టామని, గన్ లైసెన్స్‌దారుల నుండి తుపాకీలు వెనక్కి తీసుకున్నామని ఎస్పీ విశాల్ సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ దామోదర్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ రోజు సెలవు

విజయవాడ, సూర్య బ్యూరో : నంద్యాల ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ప్రభుత్వం ఈ నెల 23న నంద్యాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, సంస్థలు, కార్యాలయాలకు సెలవు ప్రకటించింది. 23వ తేదీన నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, పరిశ్రమలు, కార్యాలయాలకు సెలవు ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసింది.



సూర్య



ధీర
VOICE OF WOMEN

కూల్‌గా ఉంచే

హెయిర్ ప్యాక్స్

కాబట్టి మిగిలిన సీజన్ల కంటే ఈ వేసవి సీజన్‌లో మీ శరీరాన్ని హైడ్రేషన్ లో ఉంచుకోవడం కొంచం కష్టమైన పనే. అంతే కాదు మీరు వేసవి కాలంలో కేశ సంరక్షణకు తీసుకొనే కొన్ని జాగ్రత్తల్లో కరెక్టైన టెక్నిక్స్ తెలుసుకొని ఉండాలి. అప్పుడు కేశాలతో పాటు మీ స్లాప్ ను కూడా శుభ్రంగా..వేసవిలో చల్లగా ఉంచుకోగలుగుతారు. శరీరం కూల్ గా ఉంచుకోవడానికి సీజన్ బట్టి పండ్లు కూరగాయలు, డ్రింక్స్ ఇలా ఎన్నో మార్పులు చేసుకుంటాం. అయితే కేశ సంరక్షణలో కూడా సరైన ఆహారవు అలవాట్లతో పాటు చల్లని హెయిర్ ప్యాక్స్ వేసుకోవడం చాలా అవసరం. ఈ సమ్మర్ హెయిర్ ప్యాక్స్ ను తలకు వాడటం వల్ల మీ తల మాడును వేడి నుండి రక్షించి కూల్‌గా ఉంచుతుంది. అందుకు కొన్ని హెయిర్ ప్యాక్స్ రిసిపిలున్నాయి. ఇవి సమ్మర్ హీట్ తో పోరాడుతాయి. మరి మీరో ఈ హెయిర్ ప్యాక్స్‌ను ఉప యోగించి మీ తలను కూల్ కూల్‌గా ఉంచుకోండి. తేనె, గుడ్డు ఆలివ్ ఆయిల్: ఒక మిక్సింగ్ బౌల్ తీసుకొని అందులో గుడ్డు పగులగొట్టి పసుపుగా ఉన్న సొన మాత్రమే వేయాలి. తర్వాత దానికి 2చెంచాల తేనె మరియు 2 చెంచాల ఆలివ్ ఆయిల్ వేసి బాగా మిక్స్ చేస్తూ గిలకొట్టాలి. ఇప్పుడు ఈ సమ్మర్ హెయిర్ ప్యాక్‌కు తలకు బాగా పట్టించి పది నిముషాలు అలాగే ఉంచే యాలి. తర్వాత గోరు వెచ్చని నీటితో తలను శుభ్రం చేసుకోవాలి. ఈ హెయిర్ ప్యాక్ మీ తలకు చల్లదన్నాన్ని ఇవ్వడంతో పాటు కేశా లు మెరిసేలా చేస్తాయి. కొబ్బరి నూనె రెడ్ వైన్: కొబ్బరి నూనె రెడ్ వైన్ రెండూ సమానంగా తీసుకొని బాగా మిక్స్ చేసి తలకు పట్టించాలి. ఈ సమ్మర్ హెయిర్ ప్యాక్ చిక్కగా లేకపోయినా తల కు పట్టించడం వల్ల కారిపోతుంది. కాబట్టి ఒకటికి రెండు సార్లు హెయిర్‌కు ప్యాక్ వేసి షవర్ క్యాప్ ను ధరించాలి . పది నిము షాల తర్వాత మంచి షాంపూతో తలస్నానం చేసుకోవాలి. ఈ హెయిర్ ప్యాక్ వల్ల మీ తల చాలా కూల్ గా విశ్రాంతి పొందు తుంది. ఎటువంటి చుండ్రు దురద సమస్యలుండవు స్లాప్‌కు తగి నంత హైడ్రేషన్ కలిగిస్తుంది. 4. కీర దోస సోర్ క్రీమ్: వేసవి కాలంలో మీ చర్మాన్ని కాపాడుకోవడానికి సన్ స్క్రీన్ లోషన్ ఉప యోగిస్తారు. మరి కేశాల సంగతేంటి?మీ కేశాలు సూర్యరశ్మికి గురైతే వివిధ రకాల జుట్టు సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. కాబట్టి వేసవిలో కేశ సంరక్షణ కోసం కీరదోసకాయను ముక్కలుగా కట్ చేసి మిక్సీలో వేసి పేస్ట్ చేయాలి. తర్వాత అందులో సోర్ క్రీమ్ వేసిబాగా మిక్స్ చేసి తలకు పట్టించి శుభ్రం చేసుకోవాలి. ఈ స్మూత్ సమ్మర్ కూల్ హెయిర్ ప్యాక్స్ చాలా ఉప యోగకరం ఆరోగ్యకరం మీరూ ఒకసారి ప్రయత్నించి చూడండి.



ముఖం మీద వెంట్రుకలను

తొలగించే మార్గం...



ముఖంలో అవాంఛనీయంగా పెరిగే వెంట్రుకలు మగవారి సంకేతాన్ని తెలుపుతూ చాలా ఇబ్బంది కరంగా మార్చుతుంది. కాబట్టి ఇలా ముఖం మరియు శరీరం మీద అవసరంగా మొలిచే కేశాలను తొలగించుకోవడానికి వ్యాక్సింగ్ మరియు షేవింగ్ వంటి పద్ధతలును ఉపయోగి స్తుంటారు. అయితే షెవింగ్ మరియు వ్యాక్సింగ్ వంటివి పెరిగిన వెంట్రుక లను తొలగిస్తుంది. కానీ పెరుగుదల మరింత తీవ్రమవుతుంది. ముఖం మీద హెయిర్ తొలగించుకోవడానికి బ్లీచింగ్ చేసుకోవడం అంత మంచి పద్దతి కాదు, ముఖం మీద ఉన్న వెంట్రుకలను తొలగించడానికి బదులు, ముఖం మీద ఉన్న వెంట్రుకల రంగు(గోల్డెన్ హెయిర్ రంగు) మారుతుంది మరియు సన్ లైట్ గురైనప్పుడు చాలా నొప్పిని భరించాల్సి వస్తుంది. మహి ళల్లో అధిక టెస్టోస్టిరాన్ అధికంగా ఉత్పత్తి కావడం వల్ల ఫెషియల్ హెయిర్ గ్రోత్ అధికంగా ఉంటుంది. మరి ఈ అవాంగి రోమాలను తొలగించు కోవడానికి కొన్ని పద్ధతులను పాటిస్తే సులభంగా తొలగించుకోవచ్చు.

1. లేత ఆకుపచ్చరంగు టీని తక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో టెస్టోస్టి రాన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. దాంతో ముఖం మీద జుట్టు పెరుగుదల తరు గుదలకు దారితీస్తుంది. కాబట్టి మీరు ఫేషియల్ హెయిర్ గ్రోత్ తగ్గించు కోవాలనుకుంటే ప్రతి రోజూ లేత ఆకుపచ్చ రంగు టీని 2.కప్పులు తీసుకోవాలి.
2. ముఖం మీద వచ్చే అవాంచి రోమాలను తొలగించడంలో లేజర్ ట్రీట్మెంట్ చాలా అద్భుతంగా పనిచేస్తుంది. దాంతో ఫేషి యల్ స్కిన్ మృూఎదువెన అనుభూతిని కలిగిస్తుంది.అయితే ఇది శాశ్వత పరిష్కారం కానప్పటికీ, లేజర్ చికిత్స ప్రభావాలు దీర్ఘకాలం పాటు ఉం టాయి. లేజర్ చికిత్సకు చాలా తక్కువగా ఖర్చుఅవుతుంది ఇది ప్రస్తుతం అందుబాటులో ఉంది.

> సమాజంలో చాలా మంది మహిళలు తమ అందాన్ని పెంపొందించుకోవడంలో చాలా ప్రయత్నాలే చేస్తారు. వారి అందాన్ని మెరుగుపరుచుకొనేందుకు తీసుకొనే జాగ్రత్తల్లో ముఖ్యమైనది మరొకటి ఉంది. ముఖం మీద, శరీరంలో వెంట్రుకలు లేకుండా చేసుకోవడం. ముఖ్యంగా కొంత మంది మహిళల్లో ముఖం మీద వెంట్రుకలతో చాలా ఇబ్బంది పడుతుంటారు.

3. మెడికల్ కండీషన్స్ వల్ల ముఖం మీద హెయిర్ గ్రోత్ ఉన్నట్లైతే, అప్పుడు మీరు సరైన చికిత్స చేయవచ్చు. ఫెషియల్ హెయిర్ గ్రోత్ వల్ల సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఎక్కువగా ఉంటాయి. ఉదా హార్మోనుల అసమ తుల్యత, మోనోపాజ్ లేదా మెడికల్ కండీషన్స్ పాలిసిస్టిక్ ఓవేరియన్ సిడ్రోమ్ మొదలగునవి.
4. మీరు మోనో పాజ్ కు చేరుకోనట్లైతే, మీ ముఖంలో హెయిర్ గ్రోత్ ను అడ్డుకోవడానికి బర్త్ కంట్రోల్ పిల్స్ బాగా సహాయపడుతాయి. హార్మోనుల అసమతుల్యత వల్ల వచ్చే హెయిర్ గ్రోత్ ను బర్త్ కంట్రోల్ పిల్స్ చాలా ప్రభావంతంగా పనిచేసి, హెయిర్ గ్రోత్ ను అరికడుతాయి.
5. అవాంచిత రోమాలకు కారణం అయ్యే టెస్టోస్టిరాన్ ను అడ్డుకోవడానికి విటమిన్ బి6 బాగా సహాయపడుతాయి. కాబట్టి బిటమిన్ బి6 అధికంగా ఉన్నడైట్ ఫుడ్స్ ఉదా: అరటిపండ్లు, చికెన్, చేపలు, బంగాళదుంప, హాజల్ నట్ మొదలగు వాటిలో బి6 అధికంగా ఉండి హెయిర్ గ్రోత్ ను తగ్గిస్తాయి.
6. అవాంచిత రోమాలను తొలగించడానికి, ఇది ఖరీదైన మార్గం. ఈ ట్రీట్మెంట్ లో హెయిర్ ఫాలీ సెల్స్ విద్యుత్ నాశనం చేస్తాయి. తిరిగి చేయడం వల్ల భవిష్యత్తులో హెయిర్ ఫాలీ సెల్స్ పెరుగుదల నిరోధించ బడుతుంది. హెయిర్ రిమూవర్ గా ఈ పద్ధతి చాలా సమర్ధవంతమైనది అయినా, ఒక బాధకరమైనది.
7. మీకు డాక్టర్ నుండి కూడా సూచన చాలా అవసరం. టోపికల్ క్రీమ్ చాలా ప్రభావంతంగా పనిచేసి హెయిర్ గ్రోత్ ను స్టాప్ చేస్తుంది. ఈ టోపికల్ క్రీములు మహిళల్లో హెయిర్ గ్రోత్ ను తగ్గించడానికి బాగా సహాయపడుతుంది.
8. ఫైటోస్ట్రోజెన్ ఇది ఈస్ట్రోజన్ కు సమానమైనది, వీటిని సోయా ప్రొడ క్ట్సలో కనుగొనబడినది. ఇవి ఫేషియల్ హెయిర్ గ్రోత్‌ను నిర్మూలిస్తుంది. కాబట్టి మీ డైలీ మీల్స్ లో వీటిని తప్పనిసరిగా తీసుకోవాలి.



మీరు పోషకాహారం తీసుకుంటున్నారా ?

ఆరోగ్యంగా ఉండాలంటే మనం తీసుకునే ఆహారం, ఆహార పద్ధతులు కూడా ఆరోగ్యకరం గానే ఉండాలి. ఎందుకంటే బిజీ లైఫ్‌స్టైల్‌లో మనం ఏం తింటున్నామో.. ఎవుడు తింటున్నామో కూడా పట్టించుకోం. తినే ఆహారం పట్ల అశ్రద్ధగా ఉంటాం. ఏది పడితే అది తినడం మంచిది కాదు. దీని వల్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలున్నాయి. న్యూట్రీషి యస్ డైట్ ఫాలో అవుతూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం మన బాధ్యత. అయితే, మీరు తీసుకునేది పోషకాహారమేనా అనేది ముందుగా మీకు మీరు తెలుసుకోవాలి.

ఇందుకోసం కొన్ని సూచనలు పాటిస్తే చాలు. మీరు ప్రతి రోజూ ఏదో ఒక పండును తింటు న్నారా. అల్పాహారాన్ని క్రమం తప్పకుండా తీసు కుంటున్నారా లేదా చెక్ చేసుకోవాలి. అలాగే, పని ఒత్తిడిని తట్టుకునేందుకు కాస్త రిలీఫ్ అయ్యేం దుకు ఇష్టానుసారంగా కాఫీ టీలను తీసుకోరాదు. వేళాపాలా లేకుండా చిరుతిండ్లు తినకూడదు. వీటి వల్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. వారంలో ఒకటి రెండు సార్లు మాత్రమే మాంసా హారాన్ని తినాలి. మీరు ప్రతి రోజూ తీసుకునే భోజ నంలో ఖచ్చితంగా కూరగాయలు, ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలి. ఉప్పు, కారం, నూనె వంటివి మీకు సరిపడా అంటే తక్కువ మోతాదు లోనే తీసుకుంటున్నారా లేదా అన్నది తెలుసుకోవాలి. నీరసం, అజీర్తి, రక్తహీనత వంటి సమస్యలను ఎవుడూ ఎదుర్కొంటున్నట్టు గ్రహించారా.

ఇలాంటి సమస్యలతో బాధపడుతుంటే తక్షణం వైద్యులను సంప్రదించి తగిన వైద్యం చేయించుకోవాలి. వీటిని క్రమం తప్పకుండా పాటించినట్టయితే మీరు పోషకాహారాన్ని తీసుకుంటున్నట్టు నిర్ధారించుకోవచ్చు.



వంటింటి చిట్కాలు

- కరివేపాకుని ఎండపెట్టి పొడి చేసి, భద్రపరుచుకుని నిత్యం కూరల్లో వేసుకుంటే కమ్మటి వాసన వొస్తుంది.
- ఫ్లాస్క్‌ని ఎంత సుబ్రం చేసినా దుర్వాసన వస్తుంటే మజ్జిగతో కడిగితే సరి.
- బొంబాయి రవ్వతో ఉప్మా చేసేటప్పుడు ఉండ కట్టకుండా ఉండాలంటే నూకకి చెంచా నూనె పట్టిస్తే సరిపోతుంది.
- వంటకాల్లో కారంతో పాటు చిటికెడు ఉసిరిక పొడిని వేస్తే పదార్థాలు మరింత రుచిగా ఉంటాయి.
- ఆమ్లెట్‌కు అదనపు రుచి రావాలంటే సోనకు కొబ్బరి కోరు జోడించాలి.
- సూప్‌ను పొయ్యి మీద నించి దించాక రెండు చెంచాల పాల మీగడ కలిపితే చిక్కదనంతో పాటు అదనపు రుచి తోడు అవుతుంది.
- తరిగిన బంగాళ దుంపలు రంగు మారకుండా ఉండాలంటే ఆ ముక్కలపై వినేగార్ చల్లితే చాలు.
- తేనె సీసాలో నాలుగైదు మిరియాలు వేస్తే చీమలు చేరవ్.
- అల్లం వెల్లుల్లిని రుబ్బే ముందు కొద్దిగా వేయించితే ఆ మిశ్రమం ఎక్కువ రోజులు తాజా గా ఉంటుంది.
- బెండకాయ కూర చేయడానికి ముందు ముక్కల మీద కాస్త నిమ్మ రసం చల్లితే జిగురు ఉండదు.
- సాంబార్లో ఉప్పు ఎక్కువైతే ఉడికించిన బంగాళ దుంపలు వేస్తే సరి.
- అరటికాయ ముక్కలు నల్లబడకుండా ఉండాలంటే వాటిని తరిగాక మజ్జిగలో వేస్తే సరి.
- వంకాయ కూరలో రెండు చుక్కలు నిమ్మరసం పిండితే కూర రంగు మారదు, రుచిగా వస్తుంది.



ప్రాణాలను కబళించే స్మోకింగ్

ఇవాళ పొగ తాగడం ఒక స్టైల్‌గా మారింది. కానీ దానివల్ల కలిగే దుష్పరిణామాలు తీవ్రమని తెలిసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. పొగతాగే వారిలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే... పొగతాగే వారికన్నా వారు బయటకు వదిలిన పొగను పీల్చేవారు త్వరగా ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులకు గురవుతుంటారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ 1980 నుంచి పొగాకు వినియోగాన్ని నియంత్రించడానికి సహకరించే సంస్థలకి లేదా వ్యక్తికి అవార్డులు ఇవ్వడాన్ని ప్రారంభించింది.

2009లో జరిగిన అధ్యయనాల ప్రకారం పొగాకు వ్యతిరేక దినోత్సవం నాడు ప్రతి పదిమందిలో ఒకరు మాత్రమే పొగతాగడం మానేస్తున్నట్లు తేలింది.

పొగ తాగేవారిలో ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులతోపాటు పెదవి నుంచి ముక్కు లోపలి భాగాల్లో, నోటి లోపల, గొంతులో, స్వరపేటిక, అన్నవాహిక, జీర్ణాశయం, కాలేయం, కిడ్నీలు, చివరికి ఎముకల మజ్జలో కూడా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా ఊపిరితిత్తులకి ఈ అవకాశాలు ఎక్కువ.

పొగాకులో ఉన్న నికోటిన్ పీల్చిన వెంటనే అది మెదడుకు చేరి కేంద్ర నాడీమండలాన్ని ఉత్తేజం చేస్తుంది. ఉత్తేజంతోపాటు అది నేరుగా రక్తంలో కలుస్తుంది. ఫలితంగా మూత్రపిండాల వడపోతలో ఇది వాటిని దెబ్బతీసి కిడ్నీ క్యాన్సర్‌కి కారణమవుతుంది. అక్కడి నుండి మూత్ర నాళాలకి వ్యాప్తి చెందుతుంది.

పొగాకులో ఉన్న నికోటిన్ ఇతర రసాయనాలు ఒక క్రమ పద్ధతిలో జన్యువుల చేత నియంత్రించబడే కణాల పెరుగుదలని పెంచివేస్తుంది. ఫలితంగా శరీరంలో కణితలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇన్ని దుష్ఫలితాలుంటాయని తెలిసినా ఈ దురలవాటుకు బానిసలవుతూనే ఉన్నారు. పొగ రక్కసి కోరల్లో చిక్కి జీవితాన్ని బలి పెట్టుకుంటున్నారు. తమ కుటుంబ సభ్యుల్ని అనాధలుగా మిగులుస్తున్నారు.





అభిమానులకు షాక్ ఇవ్వనున్న అఖిల్

అక్కినేని వారసత్వం నుంచి వచ్చిన అక్కినేని నాగార్జున, అమల తనయుడు అఖిల్ అక్కినేని సిసింద్రీ చిత్రం తో ప్రేక్షకులకు బాగా సుపరిచితమే అయినా మనం చిత్రంతో ఇంట్రడ్యూస్ అవ్వడంతో యంగ్ స్టర్స్‌లో విప రీతమైన క్రేజ్ వచ్చింది. దాంతో హీరోగా ఎప్పుడెప్పుడు తెర పై కనుపడు తారంటూ అభిమానులు నాగ్ కు కునుకు లేకుండా చేశారు దాంతో సతమత మయిన ఈ సోగ్గాడు ఎవరి చేతిలో అఖిల్ ను పెట్టి లాంచ్ చేయాలనే తల మునకలై చివరికి యాక్షన్ డైరెక్టర్ వి వి వినాయక్ చే 'అఖిల్' అనే టైటిల్ తో బ్రహ్మాండంగా లంచ్ చేశారు. అనుకున్నట్టుగా గానే ఆ చిత్రం లో అఖిల్ నటనకు ముఖ్యంగా డాన్సులకు ప్రేక్షకులు మంత్ర ముగ్ధులయ్యారంటే అతిశయోక్తి కాదు, అక్కినేని నాగేశ్వర్ రావు గారి తరువాత ఈ ఫామిలీ నుంచి స్టెప్పులు కరువయ్యాయని అందరూ అనుకున్నారు కానీ అభిమానులతో సహా నాగ్, అమల, అన్న నాగ చైతన్య కూడా కల్లారబెట్టి ఆశ్యర్య పోయారు. ఒక డాన్స్ తోనే కాదు ఫైట్స్ విష యంలో కూడా ఇదే జరిగింది.. ఇప్పుడు అక్కినేని అఖిల్ అభిమానులకు ఇంకో షాక్ ను ఇవ్వనున్నాడట... ఏంటంటారా విక్రమ్ కుమార్ దర్శత్వం లో వస్తున్న చిత్రంలో గాయకుడిగా మారనున్నాడని తెలిసింది. ఈ చిత్రాని కి అనూప్ రూబెన్స్ సంగీతం వహించనున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూ లో అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ అఖిల్‌కు సంగీతం పట్ల మంచి అవగాహన ఉంది, చెప్పాలంటే అఖిల్ మల్టీ టాలెంటెడ్ పర్సన్ అని, అతి త్వరలో సాంగ్ రిలీజ్ చేయనున్ననారని తెలిపారు.



హల్ చల్ చేస్తున్న పైసా వసూల్ పాటలు

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాద్ దర్శకత్వ లో డేరింగ్ లెజెండ్ బాలకృష్ణ కలసి చేస్తున్న సినిమా పైసా వసూల్ ఈ చిత్ర ఓపెనింగ్ నుంచి హైప్ క్రియేట్ అవుతూనే ఉంది. ఇక టీజర్ విడులకైతే లెక్కలేని వ్యూస్ వచ్చి ఎక్సపెక్టేషన్స్ ను పెంచేసింది, ఇదిలా ఉంటే ఇటీవలే తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో జరువుకున్నారు. ఈ పైసా వసూల్ ఆడియో వేడుక అత్యంత వినాభావంగా జరిగింది. ముఖ్యంగా పూరి జగన్నాద్ స్పీచ్ కు మంచి రెస్పాన్ వచ్చింది. తను బాలకృష్ణ గారితో సినిమా ఇన్ని ఏళ్ళు ఎందుకు చేయలేదా అని పించింది అని అన్నారు, అంతే కాదు మొన్నీ మధ్య ఆయన ఓ అభిమానిపై చేసుకోవడం దానిపై క్లారిటీ కూడా ఇస్తూ... బాలయ్య కొడితే ఒక లవ్ స్టోరీ అవుతుందే తప్ప వివాదం అవ్వదు అని అన్నారు. ఏ స్టార్ కైనా బౌన్సర్లు కావాలేమో కానీ బాలయ్యకు కాదు ఆయనే స్వయంగా అభిమానులు దురుసుగా ప్రవర్తిస్తే వారిని కంట్రల్ చేసే భాద్యతను కూడా తీసుకుంటారని చెప్పుకొచ్చారు. ఇక సినిమా విషయానికి వస్తే బాలకృష్ణ గారు వంద సినిమా లు చేసినా తన మొదటి సినిమా గా భావించి నటించారు. ఎక్కడా లెజెండ్ లా ప్రవర్తించలేదన్నారు. ఇదంతా అటు ఉంచితే అనూప్ రూబెన్స్ సంగీతం అందించిన ఈ చిత్రం లో బాలకృష్ణ మామ ఏక్ పెగ్ లాగావ్.. అనే పాటను మొట్ట మొదటి సారిగా పాడి ఈ చిత్ర పాటలకు మరింత హైప్ ను కలిగించారు. మొన్న విడుదలైన ఈ పాటలు ప్రస్తుతం ఎక్కడ చుసినా హల్ చేస్తున్నాయి..

సన్నివేశానికి తగ్గట్టు ఇచ్చా అందుకే ఫలితం బాగుంది - సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్



జై, ధైర్యం చిత్రాలతో సంగీత దర్శకుడిగా పరిచయం అయిన అనూప్ రూబెన్స్ ప్రస్తుతం నేనే రాజు నేనే మంత్రి చిత్రం తో మరోసారి మంచి పేరుగడించాడు ఈ సందర్భంగా అనూప్ మీడియా కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలేంటో తెలుసుకుందాం...

నేనేరాజు నేనే మంత్రి లాంటి పొలిటికల్ థ్రిల్లర్ చిత్రం చేయడం మొదటి సారి కదా ఎలా అనిపించింది?

అవునండి.. ఇలాంటి తరహా చిత్రం చేయడం మొద టిసారి అయినా దర్శకుడు తేజగారి తో రెండు సంవత్సరాలుగా ట్రావెల్ అవుతున్నా.. సబ్జెక్టు వినగానే చాలా బాగుందనిపించింది, స్టోరీ లో ఫిట్ అయ్యే సాంగ్స్ మాత్రమే ఉండేలా ప్లాన్ చేసాము.

దర్శకుడు తేజ తొందరగా కాంప్రమైస్ అవ్వడు అని విన్నాము మీకెలా అనిపించింది?

రెండు సంవత్సరాల మా ట్రావెల్ లో నాకేం అలా అనిపించలేదు. అంతా కూల్ గానే సాగింది మా జర్నీ..

బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ చిత్రానికి హైలెట్ అయ్యింది మీరేమంటారు?

నేను కథ విన్నప్పుడే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ స్కోప్ ఉన్న సినిమా అనిపించింది ఒక ఫ్లో లో వెళ్లిపోయింది అంతే.. ఏ సన్నివేశానికి ఏం కావాలో దానికి తగ్గట్టే చేసాము అందుకే ఈ రోజు ఫలితం బాగుంది.

ఇలాంటి పొలిటికల్ బ్యాక్ డ్రాప్ సినిమా లు చాలెంజింగ్ గా అనిపిస్తాయా?

యా.... తప్పకుండా.. సాంగ్ లోనే స్టోరీ అనేది ఉంటుందో అప్పుడే కంపోజ్ చేయడానికి చాలెంజింగ్ గా ఉంటాయి అలాంటి చిత్రాలకు సంగీతం అందించాలంటే నాకు ఇష్టం కూడా.

ఈ చిత్ర సంగీతం కోసం ఏవైనా స్పెషల్ ఇన్స్ట్రుమెంట్స్ వాడారా?

అవునండి ఆర్కెస్ట్రా ఇన్స్ట్రుమెంట్స్ వాడాము.

ఈ చిత్ర ప్రయాణం ఎలా అనిపించింది?

సురేష్ గారి ప్రొడక్షన్ లో సినిమా చేయడం ఇది మూడో సినిమా. తేజ గారి తో కూల్ గా అనిపించింది. ఇక రానాగారి నుంచి ఎంతో నేర్చుకున్నాను. హీరో అనే ఈగో అసలు ఉండదు తనకు చాలా క్యాజువల్ పర్సన్ లా ప్రవర్తిస్తారు. చెప్పాలంటే వెరీ సెన్సిబుల్.

ప్రస్తుతం దర్శకుడు తేజ ఫ్లోప్స్ లో ఉన్నారు కదా మీరెలా కలుసుకున్నారు?

తేజ గారితో నేను ఇదివరకే వెంకటేష్ హీరోగా సావిత్రి, వెయ్యి అబద్దాలు సినిమాలు చేయాల్సి ఉంది కానీ అప్పుడు కుదరలేదు. ఎందుకంటె తేజ గారు సింగల్ షెడ్యూల్ లోనే సినిమా ను పూర్తి చేస్తారు. కనుక నాకు టైం అడ్జస్ట్ చేయలేక పోయాను. నిజానికి సావిత్రి ఆల్బం లోనిదే నేనేరాజు నేనే మంత్రి సినిమా లోని జోగేంద్ర సాంగ్....

స్టార్ హీరోల సినిమా లు, చిన్న సినిమా హీరోల సినిమా లు అనే డిఫరెన్స్ ఏమైనా ఉంటుందా?

అంత ఉండక పోయినా.. పెద్ద హీరో ల ఇమేజ్ కు తగ్గట్టు సంగీతం కూర్చాల్సి ఉంటుంది. చిన్న సినిమా అయితే కథ కు తగ్గట్టు ఇవ్వాల్సి ఉంటుంది అంతే.

మ్యూజిక్ అప్డేట్స్ కోసం ఏం చేస్తుంటారు?

వరల్డ్ మ్యూజిక్ ను ఎక్కువగా వింటుంటాను, సాఫ్ట్ వేర్ అప్ డేట్స్ ఫాలో అవుతుంటాను.

బయటి వారి నుంచి అప్లాజాస్ ఏమైనా వచ్చాయా?

ఇష్క్, గుండె జారీ గల్లంతయ్యిందే, మనం, గోపాల గోపాల్ చిత్రాలకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించినప్పుడు ఏవిధంగా అయితే పేరు, అప్లాజాస్ వచ్చాయో నేనే రాజు నేనే మంత్రి చిత్రానికి కూడా అదేరంకంగా వచ్చింది.

మీ కెరీర్ ఎలా సాగుతోంది?

ప్రస్తుతానికి చాలా బాగుంది. ఒక్కో డైరెక్టర్, ఒక్కో హీరో ల దగ్గర ఒక్కో కొత్త విషయాన్ని నేర్చుకుంటున్నా.. ఇంకా చాలా నేర్చుకోవాలని నా ఫీలింగ్..

మీ తదుపరి చిత్రాలు?

పూరి గారి దర్శకత్వం లో బాలకృష్ణ గారి పైసా వసూల్, విక్రమ్ కుమార్ గారి దర్శకత్వం లో అఖిల్ చిత్రానికి ఇంకా రెండు తమిళ తెలుగు చిత్రాలకు సంగీతం అందించనున్నాను.. ఇందులో బాలకృష్ణ గారు పైసా వసూల్ చిత్రానికి గాను, అఖిల్ తదుపరి చిత్రం లో పాటలు కూడా పాడారు.

రాసి ఖన్నా అక్కడికెళ్ళిందట



సినీ తారలు సినిమాలలోనే కాదు బయటకూడా షాప్‌లు, హోటల్స్, లాంటి ప్రారంబోత్స వాలకు తరచూ వెళుతూ వారికున్న ఇమేజ్‌ను డబల్ చేసుకుంటుంటారు అనే విషయం తెలిసిందే.. ఇందులో ముఖ్యంగా హీరోయిన్స్ ఇలాంటి కార్యక్రమాలకు ఓ మెట్టు ముందుం టారు. కానీ ప్రస్తుతం వీరు కాలేజీలకు, అనాధ శరణాలయాలకు కూడా వెళ్తూ అందర్నీ ఆకట్టుకుంటున్నారు. ఇదే కోవలో మొన్నీ మధ్య ఫిదా డియర్ సాయి పల్లవి కూడా ఆఫెన్స్ కానీ, మంచి పనులకోసం కానీ వస్తాను తప్పించి షాప్ ప్రచారాలకు రానని చెప్పిందట. ఇలాగే అను కుందో ఏమో మరీ బొద్దు గుమ్మ రాశి ఖన్నా.. ఇటీవల ఓ కాలేజీ లోకి అడుగు పెట్టి అక్కడి స్టూడెంట్స్‌ను ఉత్తేజపరిచింది. వివరాల్లోకి వెళితే హైదరాబాద్‌లోని హీతమ్ కాలేజ్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కు సంబందించిన కాన్వొకేషన్ కు ముఖ్య అతిథిగా విచ్చేసి నాలుగేళ్ల ఇంజినీరింగ్ పూర్తి చేసుకొన్న పట్టభద్రుల్ని అభినందించి వారికి స్వయంగా సెల్ఫీ లు కూడా ఇచ్చింది రాశి. ఈ కాలేజీ విసిట్ తన కాలేజ్ డేస్ ను గుర్తుచేసిందని, హీతమ్ కాలేజ్ వారు ఇచ్చిన ప్రెసెంటేషన్ కు ఇంప్రెస్స్ అయ్యానని, భవిష్యత్తు ఇంజినీర్ లను కలవడం సంతోషాన్ని ఇచ్చిందని తెలిపింది రాశి ఖన్నా..

సెప్టెంబర్ 8న శింబు, నయనతార సరసుడు గ్రాండ్ రిలీజ్



యంగ్ ఛార్మింగ్ హీరో శింబు, అందాల తారలు నయనతార, ఆండ్రియా, ఆదా శర్మ క్రేజీ కాంబినేషన్‌లో 'ప్రేమసాగరం' టి.రాజేందర్ సమర్పణలో శింబు సినీ ఆర్ట్స్ అండ్ జేసన్‌రాజ్ ఫిలింస్ బేనర్స్‌పై పాండిరాజ్ దర్శకత్వంలో తమిళ్, తెలుగు భాషల్లో టి.రాజేందర్ నిర్మించిన చిత్రం 'సరసుడు'. ఈ చిత్రం తమిళంలో 'ఇదు నమ్మ ఆళు' పేరుతో రిలీజై 27 కోట్లకు పైగా కలెక్ట్ చేసి శింబు కెరీర్‌లోనే నెంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. శింబు సినీ ఆర్ట్స్‌లో 'కుర్రాడొచ్చాడు' తర్వాత తెలుగులో రిలీజవుతున్న ఈ చిత్రంపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ వున్నాయి. శింబు, నయనతార ప్రేమించుకొని బ్రేక్‌అప్ అయిన చాలాకాలం తర్వాత మళ్ళీ వీళ్లిద్దరికీ కథ బాగా నచ్చి చేసిన చిత్రం ఇది. వాళ్లిద్దరి మధ్య వచ్చే రొమాంటిక్ సీన్స్ అన్నీ చాలా రియలిస్టిక్‌గా వుంటాయి. యూత్‌కి బాగా కనెక్ట్ అయ్యే విధంగా ఈ చిత్రం వుంటుంది. శింబు సోదరుడు టి.ఆర్. కురళరసన్ అందించిన ఈ చిత్రం ఆడియో సూపర్‌హిట్ అయింది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం తెలుగులో సెప్టెంబర్ 8న అత్యధిక థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.

హీరో శింబు మాట్లాడుతూ - ''మన్మథ', 'వల్లభ' చిత్రాలు తెలుగులో రిలీజై సూపర్‌హిట్ అయిన విషయం అందరికీ తెల్సిందే. మళ్లీ కొద్దికాలం గ్యాప్ తర్వాత 'సరసుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. ఈ చిత్రం తమిళంలో రిలీజై నా కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. తెలుగులో కూడా 'మన్మథ', 'వల్లభ' చిత్రాల కంటే బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని చాలా కాన్ఫిడెం ట్‌గా వున్నాను. మా లవ్ బ్రేక్‌అప్ అయిన తర్వాత నయనతార, నేను కలిసి నటిం చిన ఈ చిత్రం యూత్‌కి, ఫ్యామిలీస్‌కి బాగా కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్ ఇది. అద్భుత మైన లవ్‌స్టోరీతో దర్శకుడు పాండిరాజ్ 'సరసుడు'ని చాలా బాగా తీశారు. నయన తార, ఆండ్రియా, ఆదాశర్మ ఎక్స్‌లెంట్‌గా పెర్‌ఫార్మ్ చేశారు. నా బ్రదర్ కురళ్ అరసన్ అందించిన సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సూపర్. ఈ చిత్రం రిలీజ్‌కి ముందే తనకి మంచి మంచి ఆఫర్స్ వస్తుండటం నాకు చాలా హ్యాపీగా వుంది. ఈ చిత్రంలో సత్యం రాజేష్ చేసిన క్యారెక్టర్‌కి తప్పకుండా మంచి రెస్పాన్స్ వస్తుంది" అన్నారు. నిర్మాత టి.రాజేందర్ మాట్లాడుతూ - ''శింబు సినీ ఆర్ట్స్ బేనర్‌లో 'కుర్రాడొచ్చాడు' చిత్రంతో శింబుని హీరోగా లాంచ్ చేశాం. మళ్ళీ అదే బేనర్‌లో 'సరసుడు' చిత్రాన్ని తెలుగులో నిర్మించాం. తెలుగు, తమిళ్ బైలాం గ్వేజ్‌లో ఈ చిత్రాన్ని నిర్మించాం. తమిళంలో రిప్బ్లలీజై ఈ చిత్రం 27 కోట్లకి పైగా కలెక్ట్ చేసింది. డీమానిటైజేషన్ కారణంగా తెలుగు రిలీజ్ లేట్ అయ్యింది. ఇప్పుడు మంచి డేట్ చూసుకుని మా చిత్రాన్ని సెప్టెంబర్ 8న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ చేస్తున్నాం. సాఫ్ట్‌వేర్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రం ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేసేవిధంగా వుంటుంది. ఈ చిత్రానికి మాటలు, పాటలు నేనే రాశాను.

మంచు లక్ష్మి చే ఒక్కడు మిగిలాడు ట్రైలర్



అజయ్ ఆండ్రూస్ నూతక్కి దర్శకత్వంలో మంచు మనోజ్ హీరో గా అపద్మజ ఫిలిమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ' ఒక్కడు మిగిలాడు'. చిత్రాన్ని ఎస్ ఎన్ రెడ్డి లక్ష్మి కాంత్ లు సంయుక్తంగా నిర్మి స్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసు కొని థియేట్రికల్ ట్రైలర్ విడుదల వరకు వచ్చిన సందర్భంగా ఈ ట్రైలర్‌ను శనివారం మంచు లక్ష్మి చేత ప్రసాద్ ల్యాబ్ లో విడులా చేయిం చారు. ఈ నేపథ్యంలో మంచు లక్ష్మి మాట్లాడుతూ ట్రైలర్‌ను చాలా సార్లు చూసాను. నా తమ్ముడు మనోజ్ ఒక నటుడిగా నాకెంతో ఇన్స్పిరేష్న ఇస్తుంటాడు. తను కొత్తగా ఏదో ఒకటి చేస్తుంటాడు. మనోజ్ ఇండస్ట్రీ కు వరమని భావిస్తున్నా నిజమైన కథను సినిమాగా చేయాలనుకున్నప్పుడు చాలా కష్టపడాల్సి ఉంటుంది. దర్శకుడు అజయ్ ఇంటెన్స్ ఉన్న వ్యక్తి. ఇలాంటి సినిమాలు చేయడం ఒక ఫ్యాషన్. అలాంటి ఫ్యాషన్ ఉన్న నిర్మాతలను ఈ సందర్బంగా అభినందిస్తున్నా అన్నారు. తరువాత దర్శకుడు అజయ్ మాట్లాడుతూ ఈ సినిమా కోసం ఏడాదిన్నరగా మనోజ్ తో ట్రావెల్ అవ తున్నా హింస అహింస అనే రెండు అనుభవాలు ఎదురైతే పరిస్థితులకు తగ్గట్టు ఏ విధంగా అయితే ప్రవర్తిస్తామో అదేవిధంగా ఉంటుంది మనోజ్ గారి క్యారెక్టరైజేషన్. ఒక దేశం, ఒక రాష్ట్రము, ఒక కుటుంబం లో పెద్ద ఫెయిల్ అయితే దాని ప్రభావం ఆ సమాజం లేదా ఆ కుటుంబం పై ఎలా ప్రభావం చూపుతుందనేదే ఈ చిత్ర కథ శరణార్థులు సంఖ్యా పెరిగిపోతున్నాయి, ఆస్ట్రేలియా జనాభా కంటే ఎక్కువ, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, భూటాన్, శ్రీలంక దేశస్థులందరూ మన అన్నదమ్ములే కానీ అన్ని దేశాలు ప్రశాంతంగా ఉంటున్నాయి. కానీ అందరూ మారణహో మాలు చేస్తున్నారు. ఇవి ఇక్కడితో ఆగిపోవు 21వ శతాబ్ధమైనా మనిషి ఆకలి కోసం మనుగడ కోసం పోరాడుతూనే ఉన్నాడు. ఓ నాయకుడు పోరాడుతున్నప్పుడు ఎలాంటి ఫలితాన్ని చూపుతాయనేదే ఈ సినిమా. సామాన్యులు అణగ దొక్క బడ్డ ప్రతిసారి వారి నుంచి ఓ నాయకుడు పుడతాడు. అతను ఏ మార్గం ఎంచుకుంటాడు అనేది ఆ పరిస్థితిని బట్టి ఉంటుంది. అలంటి కథే ఒక్కడు మిగిలాడు నిర్మాతలు ఎంతో సపోర్ట్ చేశారు. సినిమా చాలా వండర్ఫుల్‌గా వచ్చిందని క్లుప్తంగా తెలియచే సారు. సినిమాలో రెండు పాత్రలను నేను చేయగలనని నమ్మి నాతో సినిమా చేసిన దర్శకుడు అజయ్‌కు, నిర్మాతలకు నా కృాతజ్ఞతలని చెప్పారు హీరో మంచు మనోజ్. మంచు మనోజ్, అనీషా ఆంబ్రోస్, మిలింద్ గునాజీ, పోసాని, సుహాసిని, సూర్య, బెనర్జీ, జెన్నిఫర్ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ: పి.ఎస్.వర్మ, సినిమాటో గ్రాఫర్: వి.కోదండ రామరాజు, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, స్క్రీన్ ప్లే: గోపీమోహన్, సంగీతం: శివ నందిగామ, నిర్మాత: ఎస్.ఎన్.రెడ్డి-లక్ష్మీకాంత్, దర్శకత్వం: అజయ్ ఆండ్రూస్ నూతక్కి.

సెన్సార్‌కి సిద్ధమైన బెస్ట్ లవర్స్



శ్రీకరణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నంది వెంకట్ రెడ్డి దర్శకత్వంలో నిర్మాత గొంటి శ్రీకాంత్ నిర్మించిన చిత్రం బెస్ట్ లవర్స్. శ్రీకరణ్, అమృాఎత, ప్రీతి ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన ఈ చిత్రీకరణ పూర్తి చేసుకుని సెన్సార్ కార్యక్రమాలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత గొంటి శ్రీకాంత్ మాట్లాడుతూ..' ప్రేమకు సరికొత్త నిర్వచనం తెలిపే చిత్రం బెస్ట్ లవర్స్. దర్శకుడు నంది వెంకట్ ఈ చిత్రాన్ని చాలా చక్కగా తెరకెక్కించారు. ప్రతి ప్రేమికుడు, ప్రేమికురాలు చూడాల్సిన చిత్రమిది. ఈ చిత్రానికి మంచి మ్యూజిక్ కుదిరింది. సాయికిరణ్ అందించిన ఇటీవలే విడుదలై, మంచి స్పందనను రాబట్టుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తయ్యాయి. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసి, అతి త్వరలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాము'..అన్నారు.

శ్రీకరణ్, అమృాత, ప్రీతి ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జి. సాయి కిరణ్, కెమెరా: డి. యాదగిరి, నిర్మాత: శ్రీకాంత్ గొంటి, కథ-స్క్రీన్ ప్లే- దర్శకత్వం: నంది వెంకట్ రెడ్డి.



అధిక ఫీజులపై కేజ్రీవాల్ ఆగ్రహం

న్యూఢిల్లీ: అధిక మొత్తంలో ఫీజులను వసూలు చేసిన ప్రైవేటు పాఠశాలలకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరిక చేశారు. తమ ప్రభుత్వం పాఠశాలల విషయంలో జోక్యం చేసుకోవాలని అనుకోవడం లేదని, కానీ అవసరమైతే వాటిని క్రమశిక్షణలో పెడతామని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసినట్లు జస్టిస్ అనిల్ దేవ్ సింగ్ నేతృత్వంలోని కమిటీ నిర్ధారించింది. 6వ వేతన సవరణ సంఘం సిఫారసులను అమలు చేస్తామంటూ భారీ ఫీజులను వసూలు చేస్తున్నాయని గుర్తించింది. దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ నిర్దేశిత మొత్తం కన్నా ఎక్కువగా వసూలు చేసిన సొమ్మును తిరిగి ఇచ్చేయాలని, రెండు వారాల్లోగా స్పందించకపోతే, 449 ప్రైవేటు పాఠశాలలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించింది. కేజ్రీవాల్ మాట్లాడుతూ కొన్ని ప్రైవేటు స్కూళ్లు బాగా పని చేస్తున్నాయన్నారు. కమిటీ సిఫారసులను అమలు చేయకపోతే, చివరి ప్రయత్నంగా వాటిని స్వాధీనం చేసుకుంటామన్నారు. అలాంటి పరిస్థితి రాకూడదనుకుంటున్నామని, సిఫారసులను అమలు చేయాలన్న సందేశాన్ని పాఠశాలల యాజమాన్యాలకు ఇవ్వాలనుకుంటున్నానని చెప్పారు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ శిశోడియా మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు నాలుగు రోజుల క్రితం షో కాజ్ నోటీసులను జారీ చేసినట్లు తెలిపారు. రెండు వారాల్లోగా స్పందించాలని కోరినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా తమ ప్రభుత్వం ఈ పాఠశాలల విద్యార్థులను జలగల్లా పీల్చుకునేందుకు అవకాశం ఇవ్వబోమన్నారు.

రసవత్తరంగా బీహార్ రాజకీయాలు

- మహాకూటమికి గుడ్‌బై చెప్పి బీజేపీతో చేతులు కలిపిన నితీశ్
- దీనిపై పార్టీ వ్యవస్థాపకుడు శరద్‌యాదవ్ అసంతృప్తి
- పార్టీ చీలిక దిశగా కదులుతోందని ఊహాగానాలు
- ఇద్దరూ ఒకేరోజు వేర్వేరుగా సమావేశాలు ఏర్పాటు
- జేడీయూ ఎప్పటికీ విడిపోదన్న పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ త్యాగి
- జేడీయూ గుర్తు కోసం శరద్ యాదవ్ పోరాటం



పాట్నా: బీహార్ రాజకీయాలు మరింత రసవత్తరంగా సాగుతున్నాయి. జేడీయూ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మహాకూటమికి గుడ్‌బై చెప్పి భాజపాతో చేతులు కలిపిన విషయం తెలిసిందే. అయితే నితీశ్ నిర్ణయంపై ఆ పార్టీ వ్యవస్థాపకుడు శరద్‌యాదవ్ అసంతృప్తిగా ఉన్నారు. దీంతో ఇరువురి మధ్య భేదాభిప్రాయాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో జేడీయూ పార్టీ చీలిక దిశగా కదులుతోందని ఊహాగానాలు వెలువడుతున్నాయి. తాజాగా నితీశ్ కుమార్, శరద్‌యాదవ్‌లు ఇద్దరూ ఒకేరోజు వేర్వేరుగా సమావేశాలు ఏర్పాటు చేయడంతో ఊహాగానాలు మరింత బలపడుతున్నాయి. నితీశ్ శనివారం తన అధికారిక నివాసంలో జేడీయూ జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. కాగా.. అటు శరద్ యాదవ్ కూడా నేడు పార్టీ నుంచి సస్పెండ్‌కు గురైన రాజ్యసభ సభ్యుడు అలీ అన్వర్ అన్సారీతో కలిసి జన అందోళన్ సమ్మేళన్ ఏర్పాటుచేశారు. దీంతో జేడీయూ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోనుందని వుకార్లు వస్తున్నాయి. అయితే దీనిపై పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ త్యాగి మాట్లాడుతూ.. వుకార్లను కొట్టిపారేశారు. జేడీయూ ఎప్పటికీ విడిపోదని, అయితే శరద్ యాదవ్ స్వచ్ఛందంగా వెళ్లిపోతున్నట్లు చెప్పారు. పార్టీ మహాకూటమి నుంచి విడిపోయి భాజపాతో పొత్తు కుదుర్చుకుంది. దీన్ని ఆమోదించేందుకే నేడు జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఏర్పాటుచేసినట్లు చెప్పారు. కాగా ఇప్పటికే మహాకూటమికి మద్దతుగా ఉన్న శరద్‌యాదవ్.. ఆగస్టు 27న భాజపాకు వ్యతిరేకంగా ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ నిర్వహించే ర్యాలీకి హాజరుకానున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే శరద్ యాదవ్ ప్రకటన ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇటీవలే జేడీయూ 21 మంది నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ శరద్ యాదవ్ వర్గానికి చెందిన 21 మందిని పార్టీ నుంచి తొలగించింది. కాగా బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) ఆ పార్టీ రెబెల్ నేత శరద్ యాదవ్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఈనెల 27న ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ తలపెట్టిన ర్యాలీకి హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించింది. శరద్ యాదవ్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా ఆయన సీనియారిటీ, పార్టీతో సుదీర్ఘ అనుబంధం దృష్ట్యా చర్యలు తీసుకోలేదని జేడీ(యూ) ప్రధాన కార్యదర్శి కేసీ త్యాగి తెలిపారు. అయితే లాలూ ర్యాలీకి హాజరైతే మాత్రం ఆయన లక్ష్మణ రేఖ దాటినట్టుగా భావించి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శరద్ యాదవ్ తనకు తానుగా పార్టీని వీడారని, భౌతికంగా ఆయన తమ పార్టీలో లేరని వ్యాఖ్యానించారు. జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) ఎన్నికల గుర్తు బాణం కోసం పోరు ప్రారంభమైంది. ఆ గుర్తును తమకే కేటాయించాలని శరద్ యాదవ్ నేతృత్వంలోని జేడీయూ వర్గం ఎన్నికల కమిషన్‌ను కోరాలని నిర్ణయించింది. శరద్ యాదవ్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరు పొందిన అరుణ్ శ్రీవాస్తవ్ మాట్లాడుతూ తాము త్వరలోనే ఎన్నికల కమిషన్ తలుపు తడతామన్నారు. పార్టీ ఎన్నికల గుర్తు బాణంను తమకే కేటాయించాలని కోరుతామన్నారు. నిజమైన జేడీయూ శరద్ యాదవ్‌తోనే ఉందని, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌తో లేదని ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. నిజమైన జేడీయూ శరద్ యాదవ్‌దేనని, వివిధ రాష్ట్రాల్లోని పార్టీ శాఖలు ఆయనకే మద్దతిస్తున్నాయని వివరించారు. జేడీయూను శరద్ యాదవ్ స్థాపించారని, నితీశ్ కుమార్ కాదని అన్నారు.

లద్ధాఖ్‌కు ఆర్మీ చీఫ్



న్యూఢిల్లీ: చైనాతో డోక్లామ్ ప్రతిష్టంభన, తాజాగా లద్దాఖ్‌లో ఇరు దేశాల సైనికుల మధ్య జరిగిన రాళ్లదాడి పరిణామాల నేపథ్యంలో ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ లద్దాఖ్‌లో పర్యటించనున్నారు. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో తూర్పు లద్దాఖ్‌లో భద్రతను సమీక్షించనున్నారు. చైనాతో ఉన్న సరిహద్దులో భద్రతా బలగాల సంసిద్ధతను పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో కీలక విషయాలపై చర్చించనున్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాంగాంగ్ సరస్సు వద్ద జరిగిన ఘటన నేపథ్యంలో ఆర్మీ చీఫ్ పర్యటిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతకుముందు ఇదే విషయంపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ శుక్రవారం మాట్లాడుతూ ఇది రెండు దేశాల ప్రయోజనాలకు మంచివి కావని వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు పరస్పర ఆమోదయోగ్య పరిష్కారం కోసం చర్చలు కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

50 ఏళ్లు అధికారంలో ఉంటాం



భోపాల్: బీజేపీ ఐదు లేదా పదేళ్లు అధికారంలో ఉండేందుకు రాలేదని.. కనీసం 50 సంవత్సరాలైన అధికారంలో ఉంటుందని ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు అమిత్‌షా అన్నారు. కార్యకర్తలు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలువునిచ్చారు. ప్రస్తుతం కేంద్రంలో భాజపాకు 330 ఎంపీలు ఉన్నారు. వివిధ రాష్ట్రాల్లో 1387 మంది భాజపా ఎమ్మెల్యేలు ఉన్నారు. పార్టీ శిఖరాగ్ర స్థానంలో ఉన్నట్లు కనిపిస్తుంది. 5-10ఏళ్లు అధికారంలో ఉండేందుకు రాలేదు. కనీసం 50 సంవత్సరాలైనా ఉండాలి. దేశంలో మార్పులు తీసుకురావాలనే విశ్వాసంతో ముందుకు సాగాలి అని అమిత్‌షా పార్టీ నేతలకు సూచించారు. మూడు రోజుల మధ్యప్రదేశ్ పర్యటనలో ఉన్న అమిత్‌షా ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ద్వారా కలుసుకున్నారు.

మరుగుదొడ్డి లేదని విడాకులు



భిల్వారా: భర్త ఇంట్లో మరుగు దొడ్డి లేని కారణంగా ఓ మహిళ విడాకులు కోరుతూ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించింది. ఆమె పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం విడాకులు మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది. ఈ విషయంపై రాజస్థాన్ ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 21వ శతాబ్దం వచ్చినప్పటికీ ఇంకా ఇళ్లలో మరుగుదొడ్లు కట్టించుకోకపోవడం, మహిళలను చీకటి పడిన తర్వాత బహిర్భూమికి పంపించడం సిగ్గుచేటు అని అన్నారు. భిల్వారా జిల్లాకు చెందిన ఓ మహిళకు 2011లో వివాహమైంది. భర్త ఇంట్లో మరుగుదొడ్డి లేకపోవడంతో చీకటిపడిన తర్వాతే బహిర్భూమికి వెళ్లాల్సి వస్తోంది. టాయిలెట్ కట్టించాలని ఎంత చెప్పినప్పటికీ వినకపోవడంతో విసిగిపోయిన ఆమె భర్త నుంచి విడాకులు కోరుతూ 2015లో రాజస్థాన్ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారించిన న్యాయస్థానం ఆమెకు విడాకులు మంజూరు చేసింది. ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించకుండా ఆమెను మానసికంగా హింసించారు. ఆమె పట్ల దారుణంగా ప్రవర్తించారు. మన తల్లులు, సోదరీమణులు చీకటి పడే దాకా వేచి వుండి బయటకు వెళ్లడం ఎంత బాధ కలిగించే విషయం. దానివల్ల మహిళలు ఎంతో ఆవేదనకు గురికావాల్సి వస్తుంది అని జస్టిస్ రాజేంద్రకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


పళని, పన్నీర్ ఒక్కటైపోనున్నారా?

- సెల్వం విధించిన షరతులకు సీఎం పళని ఓకే?
- జయలలిత మెమోరియల్ వద్ద కలుసుకోనున్న నేతలు
- ముందుగా ఇరువురు నేతలు తమ వర్గంతో భేటీ
- భవిష్యత్ రాజకీయ పరిణామాలపై చర్చ
- మాజీ మంత్రులు కేపీ మునుస్వామి, కే పాండ్యరాజన్ హాజరు
- సెల్వంనకు 10 మంది ఎమ్మెల్యేలు, 12 మంది ఎంపీల మద్దతు



చెన్నై:తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత మృతి అనంతరం సీఎం పదవిని చేజిక్కించుకోవడం కోసం ఏఐఏడీఎంకే పార్టీలో ఏర్పడిన పోటీ కారణంగా రెండు వర్గాలుగా విడిపోయిన ఆ పార్టీ మళ్లీ ఒక్కటి కానుందా అంటే అవుననే అంటున్నాయి తమిళనాట రాజకీయవర్గాలు. మాజీ సీఎం పన్నీర్ సెల్వం విధించిన షరతులకి ప్రస్తుత ముఖ్యమంత్రి ఇడప్పాడి కే పళనిస్వామి అంగీకరించారు. దీంతో చెన్నై బీచ్‌లోని జయలలిత మెమోరియల్ వద్ద ఈ ఇద్దరూ కలుసుకోనున్నారు. అనంతరం ఇద్దరూ కలిసి పార్టీ ఆఫీస్‌కి బయల్దేరతారని తెలుస్తోంది. అంతకన్నా ముందుగా ఇరువురు నేతలు ఎవరికి వారే వేర్వేరుగా తమ తమ వర్గానికి సంబంధించిన నేతలతో సమావేశమై భవిష్యత్ రాజకీయ పరిణామాలపై చర్చించారు. పన్నీర్ సెల్వం నిర్వహించిన సమావేశానికి మాజీ మంత్రులు కేపీ మునుస్వామి, కే పాండ్యరాజన్‌తోపాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు. ప్రస్తుతం పన్నీర్ సెల్వంకి 10 మంది ఎమ్మెల్యేలు, దాదావు 12 మంది ఎంపీల మద్దతు వుంది. ఇదిలావుంటే, మరో వైపు ఇదే ఏఐఏడీఎంకే పార్టీ నుంచి మూడో వర్గంగా విడిపోయిన టీటీవీ దినకరన్ ఇవాళ తన కుటుంబంతో కలిసి వెళ్లి బెంగుళూరులో జైల్లో వున్న తన మేనత్త శశికళని కలిశారు. దినకరణ్‌కి అండగా నిలిచిన మద్దతుదారులు మాత్రం చెన్నైలోని ఓ హోటల్లో సమావేశమై తమ వర్గం నేతలతో సంప్రదింపులు, సమాలోచనలు జరిపారు. దీంతో తమిళనాడులో రాజకీయాలు ఎప్పుడు, ఏ మలుపు తిరుగుతాయో తెలియని పరిస్థితి నెలకొని వుంది.

బీహార్ వరదల్లో 153 మంది మృతి



పాట్నా: బీహార్‌ను వరదలు ముంచెత్తుతున్నాయి. నేపాల్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా నదుల్లో నీటి ఉధృతి పెరిగింది. దీంతో బిహార్ సహా యూపీలో వరదలు సంభవించాయి. వరదల ధాటికి బిహార్‌లోని17 జిల్లాలు అతలాకుతలమయ్యాయి. ఇప్పటికే 153 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అరారియాలో 30 మంది, పశ్చిమ్ చంపారన్ 23, సీతామర్హి 13, మధుబాణి 8, కతిహార్ 7, కిసాన్‌గంజ్ 11, తూర్పు చంపారన్ 11, సుపౌల్ 11, పూర్ణియా 9, మాదేవురాలో 9 మంది చొప్పున మరణించారు. దర్భంగాలో నలుగురు, గోపాల్‌గంజ్ 4, సహ్రస 4, ఖగారియా 3, షియోహార్ 3, సరన్ 2, ముజఫర్‌పూర్‌లో ఒకరు వరదల కారణంగా మృతిచెందినట్లు విపత్తు నిర్వహణ విభాగం ప్రత్యేక కార్యదర్శి అనిరుధ్ కుమార్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే కోటి మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎన్డీఆర్ఎఫ్ నుంచి 1,152 మంది సిబ్బంది, ఆర్మీ నుంచి 2,228 మంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు.

చైనా చెప్పినవన్నీ తప్పులే: వాసు ప్రిమిలానీ



న్యూఢిల్లీ: చైనా భూభాగంలోకి భారత్ అక్రమంగా ప్రవేశించింది. డోక్లామ్ సరిహద్దు నుంచి సైన్యాన్ని ఉపసంహరించుకోమని ప్రపంచదేశాలు భారత్‌కు చెబుతుంటే వినిపించుకోవడం లేదు. అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఇతర దేశ భూభాగంలోకి భారత్ అడుగు పెట్టింది.. అంటూ చైనా మీడియా ఓ వీడియోను ఇటీవల విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే.. చైనా చేస్తున్న ఆరోపణల్లో ఉన్న తప్పులను భారత్‌కు చెందిన స్టాండప్ కమెడియన్, ప్రముఖ పర్యావరణవేత్త వాసు ప్రిమిలానీ గుర్తించారు. చైనా వీడియోకు కౌంటర్‌గా ఆమె మరో వీడియోను విడుదల చేశారు. డోక్లామ్ వివాదం విషయంలో భారత్ ఏడు పాపాలు చేసిందని మీరు అన్నారు. కానీ మీకు సిన్స్(పాపం) పలకడం కూడా రాలేదు. డోక్లామ్ వివాదాస్పద భూభాగం కాదని మీరే అన్నారు.. మళ్లీ వివాదాస్పద భూభాగం అని వీడియోలో చెప్పారు. అందులో ఏది నిజమనేది మీరు పరిశీలించుకోరా. నిజం చెప్పాలంటే అది వివాదాస్పదమైన ప్రాంతం. ఎందుకో తెలుసా.. అక్కడ చెనా సైన్యం ఉంటుంది కనుక. డోక్లామ్ సరిహద్దు నుంచి భారత్ సైన్యాన్ని ఉపసంహరించుకోమని ప్రపంచదేశాలు చెబుతున్నాయని మీరు అంటున్నారు. కానీ ఏ దేశం కూడా సైన్యాన్ని ఉపసంహరించుకోమని భారత్‌కు చెప్పడం లేదే. భూటాన్ గొంతుమీద కత్తి పెట్టి భారత్ ఆ చిన్నదేశంలోకి ప్రవేశించిందని అంటున్నారు. నిజమేమిటంటే చైనా నుంచి రక్షించుకునేందుకే భూటాన్ భారత్‌ను సహాయం చేయాల్సిందిగా కోరింది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించింది, పొరుగుదేశంలోకి అక్రమంగా ప్రవేశించిందని, భారత్ ఏడు పాపాలు చేసిందని మీరు ఆరోపిస్తున్నారు. చట్టాలు ఉల్లంఘించకూడదని మీ అమ్మ మీకు చెప్పలేదా? అని అంటున్నారు. మరి అబద్ధాలు ఆడకూడదని మీ అమ్మ మీకు చెప్పలేదా? డోక్లామ్ భూటాన్‌లో అంతర్భాగం కాదని భూటాన్ స్వయంగా చెప్పిందని చెనా చెబుతోంది. కానీ అదంతా అసత్యమని భూటాన్ అధికారికంగా ప్రకటన కూడా విడుదల చేసిన విషయం గుర్తులేదు. భూటాన్-చైనా మధ్య అసలు ఇప్పటి వరకు ద్వైపాక్షిక సంబంధాలే లేవు. భూటాన్-భారత్‌కు మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయనేది మీరు గ్రహించండి. మీరు విడుదల చేసిన వీడియో అంతా తప్పుడు సమాచారమే ఉంది. భారత్ మాత్రం అలాంటివి నమ్మదు అని వాసు ప్రిమిలాని పేర్కొన్నారు.

సీఎంపై ఫేస్‌బుక్‌లో ఫత్వా జారీ



అగర్తాల: త్రివుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్‌పై ఫత్వా జారీ చేస్తున్నట్లుగా ఫేస్‌బుక్‌లో ఓ గుర్తుతెలియని వ్యక్తి పోస్టు పెట్టడం కలకలం రేపింది. ముఖ్యమంత్రి తలను తీసుకువస్తే రూ. 5.5 లక్షల నగదు ఇస్తానని అందులో పేర్కొనడం గమనార్హం. ఈ పోస్టును గమనించిన పోలీసులు విచారణ మొదలుపెట్టారు. ముఖ్యమంత్రిపై ఫత్వా జారీ చేస్తున్నట్లు ఓ వ్యక్తి ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టాడు. ఈ పోస్టుపై భారత శిక్షాస్మృతి, సమాచార సాంకేతిక చట్టం కింద పశ్చిమ అగర్తాల పోలీసు స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేశాం అని పశ్చిమ త్రివుర జిల్లా పోలీసు ఉన్నతాధికారి అభిజిత్ సప్తర్షి తెలిపారు. ఇండోర్ నుంచి ఈ పోస్టు పెట్టినట్లుగా గుర్తించామని.. అతణ్ని వీలైనంత త్వరగా పట్టుకుంటామని అన్నారు. ఆ ఫేస్‌బుక్ ఖాతాదారు తనను తాను ప్రపంచ వామపక్ష వ్యతిరేక మండలి కార్యకర్తగా పేర్కొన్నాడు. తనకు సంబంధించిన ఏ వివరాలను తన ఖాతాలో పొందుపరచలేదు.

కాశ్మీర్‌లో ముమ్మర తనిఖీలు



శ్రీనగర్: జమ్ముకాశ్మీర్‌లో పేట్రేగిపోతున్న ఉగ్రచర్యలను అడ్డుకునేందుకు భద్రతాసిబ్బంది కౌంటర్ ఆపరేషన్ చేపట్టారు. షోపియాన్ జిల్లాలో శనివారం ఉదయం నుంచి తనిఖీలు చేపట్టారు. జిల్లాలోని దంగమ్, వాంగమ్, జైనపోరా, మంత్రిబగ్ సహా పలు గ్రామాల్లో కార్డన్ సెర్చ్ చేస్తున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. జిల్లాలో ఉగ్ర కదలికలు ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం రావడంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు భద్రతాసిబ్బంది తెలిపారు. అయితే ఇప్పటివరకూ అనుమానించదగ్గ వ్యక్తులెవరూ కనబడలేదని తెలిపారు. కాగా.. షోపియాన్ చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల భద్రతాసిబ్బంది చేపట్టిన ఎన్‌కౌంటర్‌లో హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థకు చెందిన టాప్ కమాండర్ యాసిన్ అలియాస్ ఘజ్నవీ సహా మరో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతాదళాలు మట్టుబెట్టిన విషయం తెలిసిందే. గత ఆదివారం షోపియాన్ జిల్లాలోని అనవిరా గ్రామంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.

రాత్రివేళ స్కూటర్‌పై గవర్నర్ తనిఖీలు



న్యూఢిల్లీ: ఓ గవర్నరు కూడా తానెవరనేది తెలియకుండా బయటకు వెళ్లారు. అర్ధరాత్రి వేళ వుదుచ్చేరిలో మహిళ భద్రత ఎలా ఉందో తెలుసుకునేందుకు సాక్షాత్తూ గవర్నరు ఓ అజ్ఞాత వ్యక్తి మాదిరిగా వెళ్లి పరిశీలించారు. ద్విచక్రవాహనంపై వెళ్లి ప్రధాన రహదారుల్లో మహిళకు భద్రత ఎలా ఉందనేది పర్యవేక్షించారు. ఆమె మరెవరో కాదు.. వుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నరు కిరణ్‌బేడి. ఎవరూ ఆమెను గుర్తు పట్టకుండా ఉండేందుకు ముఖానికి చున్నీ కప్పుకున్నారు. ఎటువంటి భద్రత లేకుండా అర్ధరాత్రి వేళ ఆమె ఎంతో ధైర్యంగా ద్విచక్రవాహనంపై పర్యటించారు. దీని గురించి ఆమె స్వయంగా ట్విటర్ ద్వారా తెలియజేశారు. వుదుచ్చేరిలో రాత్రి వేళ బయట ఉండటం సురక్షితమే. కానీ భద్రతను మరింత మెరుగుపరుస్తాం. ప్రజలు తమకు ఏదైనా అవసరమైతే పీసీఆర్, 100కు ఫోన్ చేసి సహాయం తీసుకోవాల్సింది ఆమె కోరారు.

ఆ నియంతకు చెక్ పెడతాం: మమతా



సాక్షి, కోల్‌కతా: నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలో నియంత పాలన సాగుతున్నదని విపక్షాలు ఏకతాటిపై నిలిచి 2019 ఎన్నికల్లో మార్పుకు నాంది పలుకుతాయని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. కేంద్రంపై ఎవరైనా విమర్శలు చేస్తే వారి ఇంటిపై ఈడీ, సీబీఐ, ఐటీ బృందాలను పంవుతున్నారని దాంతో మోదీ సర్కార్‌పై మాట్లాడాలంటే భయపడే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బలమైన విపక్షం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్రం తరచూ తననే టార్గెట్ చేస్తుండటాన్ని దీదీ ప్రస్తావిస్తూ తాను జీరో కాదని, హీరో అని ఇది తేటతేటం చేస్తున్నదని చెప్పారు. తాను క్షేత్రస్థాయి నుంచి పైకి వచ్చానని, ఎన్నో పోరాటాలు, ఎదురుదెబ్బలతో రాటుదేలానని అందుకే ఇంతలా పోరాట పటిమను ప్రదర్శించగలుగుతున్నానన్నారు.

నియంత పాలనకు స్వస్తి పలికేందుకు విపక్షాలు ఏకతాటిపైకి వస్తే 2019 ఎన్నికల్లో మార్పుకు శ్రీకారం చుడతామన్నారు. మార్పు కోసం తాము వేచి చూస్తున్నామని, ఆరు నెలలు ఓపిక పడితే అన్ని విషయాలు కొలిక్కివస్తాయని మమతా అభిప్రాయపడ్డారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీతో దేశ ఆర్థిక వ్యవస్థ కుంటుపడిందని, ఎంతోమంది చిన్న వ్యాపారులు వ్యాపారం నుంచి విరమించుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

మాక్‌డ్రిల్ చేయించిన జపాన్




కొతోరా: క్షిపణి దాడులు జరిగితే ఎలా ఆత్మరక్షణ చేసుకోవాలో జపాన్ తమ పౌరులతో మాక్ డ్రిల్ చేయించింది. అమెరికా పసిఫిక్ ప్రాంతంలోని గ్వామ్‌పై క్షిపణి దాడులు చేస్తామని ఉత్తర కొరియా పదేపదే కవ్విస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అలాంటి దాడులు జరిగితే ఎలా తప్పించుకోవాలో సముద్ర తీర కొతోరా పట్టణంలో డ్రిల్ చేయించారు. లౌడ్ స్పీకర్ల నుంచి ఆదేశాలు ఇవ్వగానే పాఠశాలల్లో సాకర్ ఆడుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కోచ్ అంతా సురక్షిత ప్రాంతానికి వెళ్లి పది నిమిషాలు దాక్కున్నారు. కూర్చొని రెండు చేతులతో చెవుల మీదుగా తలను గట్టిగా పట్టుకున్నారు. 18,000 మంది ఉండే ఈ పట్టణంలో చాలా మంది డ్రిల్‌లో పాల్గొన్నారు. ఉత్తర కొరియా అణ్వాయుధాలను తీసుకువెళ్లగల క్షిపణులు రూపొందించడం వల్ల అమెరికా దాని మిత్రపక్షాలు దక్షిణ కొరియా, జపాన్ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నాయి. ఇదే అదనుగా ఉత్తర కొరియా అధ్యక్షుడు కింగ్ జాంగ్ ఉన్ అమెరికాపై అణుదాడులకు వెనకాడనని అంటున్నారు. ఆ వ్యాఖ్యలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘాటుగానే బదులిచ్చారు. తమపై, తమ మిత్ర దేశాలపై దాడి జరిగితే ఉత్తర కొరియాను సర్వ నాశనం చేస్తామన్నారు. ఇప్పటికే క్షిపణులు, యుద్ధ సామగ్రిని సిద్ధం చేసి పెట్టుకున్నామన్నారు.

లైవ్‌లో సూర్యగ్రహణంచూడొచ్చు



వాషింగ్టన్: అమెరికాలో చాలా ఏళ్ల అనంతరం ఆగస్టు 21న సంపూర్ణ సూర్యగ్రహణ దృశ్యాలు కనువిందు చేయనున్నాయి. ఈ ఖగోళ అద్భుతాన్ని చూసేందుకు పలు సంస్థలు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇందులో భాగంగా అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా తొలిసారిగా ఈ దృశ్యాలను ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు భారీ బెలూన్లను ఆకాశంలోకి పంపనుంది. నాసా భాగస్వామ్యంతో మోంటనా స్టేట్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకుల బృందం ఈ బెలూన్ల ప్రాజెక్టులో పాలుపంచుకుంటోంది. సూర్యగ్రహణం ఏర్పడే సమయంలో దాదావు 80 వేల అడుగుల ఎత్తువరకూ ఈ బెలూన్లను పంపనున్నారు. బెల్లూన్లకు అమర్చిన కెమెరాల ద్వారా గ్రహణ దృశ్యాలను చిత్రీకరించి లైవ్‌స్ట్రీమింగ్ చేయనున్నారు. 9 అడుగుల పొడవుండే ఈ భారీ బెలూన్లలో హీలియం వాయువును నింపనున్నారు. అత్యంత నాణ్యతతో కూడిన వీడియోలను, చిత్రాలను అందించే కెమెరాలను ఇందులో పొందుపరుస్తున్నారు. అమెరికాలోని దాదావు 50 ప్రాంతాల నుంచి వీటిని గాలిలోకి వదలనున్నారు. బెలూన్ల నుంచి అందే దృశ్యాలను లైవ్‌స్ట్రీమింగ్ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ దృశ్యాల ఆధారంగా పరిశోధకులు సూర్యుని కాంతి వలయం, చంద్ర కక్ష్యపై పరిశోధనలు చేపట్టనున్నారు.

యూట్యూబ్ వార్తా విశేషాలు



న్యూయార్క్: వినోదానికే పరిమితమైన యూట్యూబ్ ఇప్పుడు మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి వినోద వీడియోలతోపాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వార్తా విశేషాలను ఎప్పటికప్పుడు అందించేందుకు బ్రేకింగ్ న్యూస్ పేరుతో ప్రత్యేకంగా వార్తలు అందించే ఏర్పాట్లు చేస్తోంది. వెబ్ హోంపేజీతో పాటు మొబైల్ యాప్‌లోనూ ఇందుకోసం ప్రత్యేకంగా ఓ ట్యాబ్‌ను అందుబాటులోకి తీసుకురావాలని యూట్యూబ్ యోచిస్తోంది. ఇందులో అన్ని రంగాలకు చెందిన వార్తలను అందించనున్నట్టు సమాచారం.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
20 ఆగస్టు 2017

సూర్య స్పోర్ట్స్ వ్యూ

కోహ్లీ సేనను ఓడించడం కష్టమే



న్యూఢిల్లీ : సొంతగడ్డపై కోహ్లీ సేనను ఓడించడం కష్టమేనని ఆస్ట్రేలియా మాజీ సారథి మైకెల్ క్లార్క్ అభిప్రాయపడ్డాడు. ఈ ఏడాది సెప్టెంబరు-అక్టోబరు మధ్య స్మిత్ సేన ఐదు వన్డేలు, మూడు టీ20ల కోసం భారత్ రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా క్లార్క్ మాట్లాడుతూ.. వన్డే-టెస్టు క్రికెట్ మధ్య చాలా వ్యత్యాసం ఉంది. వన్డే క్రికెట్‌లో కొంత ఎంటర్‌టెన్‌మెంట్ ఉంటుంది. భారత పర్యటనలో ఆసీస్ మంచి ప్రదర్శన చేసి విజయం సాధిస్తుందని భావిస్తున్నా. కాకపోతే ఇది కొంచెం కష్టమని తెలుసు. ఎందుకంటే భారత్‌ను సొంతగడ్డపై ఎదుర్కోవడం సవాల్‌తో కూడుకున్నది అని క్లార్క్ అన్నాడు. భారత క్రికెట్ జట్టు సారథి కోహ్లీ వ్యూహాన్ని గమనిస్తే.. అతను టెస్టు కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఏ రెండు వరుస టెస్టు మ్యాచ్‌లకు ఒకే జట్టును ఎంచుకోలేదు. వెస్టిండీస్, శ్రీలంకను వారి సొంతగడ్డపై ఓడించి విజయాలు దక్కించుకున్నాడు. గత రెండేళ్లుగా నేను క్రికెట్ దూరంగా ఉన్నాను. ప్రస్తుత భారత జట్టుపై నేను ఆడలేదు. కోహ్లీ జట్టును ఎంతో సమర్ధవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. తన విజయపరంపరను ఇలాగే కొనసాగిస్తే ప్రపంచంలోనే టీమిండియా నంబర్ వన్ టీమ్‌గా నిలవడం ఖాయం అని క్లార్క్ తెలిపాడు.

ఐదు రోజుల నుంచి 50 ఓవర్లకు

ఫార్మాట్ చేంజ్

- ఇక ప్రదర్శన సంగతి తేలేది నేడు
- పటిష్ఠంగా భారత జట్టు
- టెస్టు సిరీస్ స్వీప్‌తో మరింత ఉత్సాహం
- భారత్, శ్రీలంక మధ్య నేడు తొలి వన్డే
- తీవ్రంగా సాధన చేసిన టీమిండియా
- మ్యాచ్ : మధ్యాహ్నం 2.30 నుంచి





శ్రీలంక పర్యటనలో భాగంగా ఇప్పటి వరకు జరిగిన మూడు మ్యాచ్ టెస్టు సిరీస్‌ను 3-0 తేడాతో కైవసం చేసుకున్న టీమిండియా ఇప్పుడు ఐదు రోజుల ఫార్మాట్ నుంచి 50 ఓవర్లకు తన ప్రదర్శనను మార్చింది. టూర్‌లో భాగంగా శ్రీలంకతో జరుగనున్న వన్డే సిరీస్ నేటి నుంచి ప్రారంభం కానుంది. అయితే సొంతగడ్డపై వరుస పరాజయాలతో తీవ్ర ఒత్తిడిలో ఉన్న శ్రీలంక... టెస్టుల్లో ఘోరంగా దెబ్బతిన్న భారత్‌తోనే మళ్లీ నేటి నుంచి వన్డే సిరీస్ ఆడేందుకు సిద్ధమైంది. ఇప్పటికే శ్రీలంకను టెస్టుల్లో స్వీప్ చేసిన కోహ్లీ అండ్ కో... నిండైన ఆత్మ విశ్వాసంతో వన్డే సిరీస్‌ను సొంతం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. ఎవ్వరి పాచికలు ఏ మేరకు పారనున్నాయో వేచి చూడాలి

దంబుల్లా : టెస్టు సిరీస్‌లో శ్రీలంకను వూడ్చేసిన టీమిండియా వన్డే సిరీస్‌కు సిద్ధమైంది. అంతర్జాతీయ వన్డేల్లో అరంగేట్రం చేసిన దంబుల్లాలోనే కోహ్లీ నేడు సారథిగా జట్టును ముందుండి నడిపించనున్నాడు. శ్రీలంకతో పరిమిత ఓవర్ల సిరీస్ మామూలుగా కనిపిస్తున్నా భారత్‌కు మాత్రం అలాకాదు. 2019లో జరిగే ఐసీసీ ప్రపంచకప్‌నకు వ్యూహరచన ఈ సిరీస్ నుంచే ప్రారంభమైనట్టు కనిపిస్తోంది. మెగాటోర్నీకి భారత జట్టు తుదికూర్పు కోసం సెలక్టర్లు చేస్తున్న తొలి ప్రయోగమే ఈ సిరీస్. ఆదివారం జరిగే తొలి వన్డేలో రెండు జట్లు ఎలా ఉన్నాయంటే..

పిచ్ లంకకే అనుకూలం

ఇక్కడి పిచ్‌పై పరుగుల వరద పారడం కష్టం. ఇక్కడ టీమిండియా 17 వన్డేలాడి 9 గెలిచింది. అందులో ఒక ద్వైపాక్షిక, విండీస్, కివీస్‌తో ముక్కోణపు సిరీస్ ఆడింది. 2004, 2010 ఆసియాకప్‌లో ఆడింది. ఇక శ్రీలంకతో 11 వన్డేలాడగా గెలిచింది మాత్రం నాలుగే. ఆతిథ్య టెస్టు జట్టు పేలవంగా ఆడినా వన్డే జట్టు మాత్రం అలాకాదు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా నిర్దేశించిన 320పైగా లక్ష్యాన్ని లంకేయులు సునాయాసంగా ఛేదించిన సంగతి మరిచిపోవద్దు. పరిమిత ఓవర్లలో లంకేయులు ఎప్పుడూ ప్రమాదకారులే! అయితే జింబాబ్వేతో 2-3తో సిరీస్ కోల్పోయిందీ వారే.

ఎవరి ప్రదర్శన ఎలా ఉందంటే..

ఓపెనర్లుగా ధావన్, రోహిత్ దిగుతారు కాబట్టి స్ట్రోక్‌ప్లేయర్ కేఎల్ రాహుల్ నాలుగో స్థానంలో ఆడే అవకాశం ఉంది. సారథి కోహ్లీ వన్‌డౌన్‌లో క్రీజులోకి వస్తాడు. రాహుల్ ఐపీఎల్‌లో మిడిలార్డర్‌లో రాణించినా, వన్డేల్లో ఎలా ఆడతాడనేది కీలకం. ఓపెనర్‌గా అతడి ఆటతీరు బాగానే ఉంది. ధోనీ అయిదో బ్యాట్స్‌మన్‌గా వస్తాడు. ఇక ఎప్పుడూ నాలుగో స్థానంలో వచ్చే మనీశ్ పాండే ఆరో బ్యాట్స్‌మన్‌గా ఆడాల్సి వస్తోంది. దక్షిణాఫ్రికా ముక్కోణపు సిరీస్‌లో భారత్-ఏ సారథిగా పాండే బ్యాటింగ్‌లో రాణించాడు. మరి లోయర్ ఆర్డర్‌లో ఎలా ఆడతాడనేది సందేహమే. మిడిల్, లోయర్‌లో పాండ్యా చక్కగా ఆడతున్నాడు. పాండ్యా ముందుగా వస్తే కేదార్ ఎనిమిదో స్థానానికి పరిమితం కావాల్సి వస్తుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు బ్యాటింగ్, ఫీల్డింగ్, బౌలింగ్‌లో విఫలమయ్యాడు. భువి, బుమ్రా పేస్ దాడి ఆరంభిస్తే కుల్‌దీప్ తన స్పిన్ మాయాజాలం ప్రదర్శించవచ్చు. ఇక రెండో స్పిన్నర్‌గా అక్షర్ పటేల్, చాహల్ మధ్య పోటీ ఉంటుంది.

తరంగాపైనే శ్రీలంక ఆశలు

ప్రపంచకప్‌నకు నేరుగా అర్హత సాధించాలంటే శ్రీలంక భారత్‌పై కనీసం రెండు వన్డేలు గెలవాలి. ఒత్తిడి ఉన్న నేపథ్యంతో ఉపుల్ తరంగా సారథిగా జట్టును ఎలా నడిపిస్తాడన్నది కీలకం. మాథ్యూస్ వంటి సీనియర్ వెంట ఉన్నా తరుచూ విఫలమవుతుండటం విచారం కలిగిస్తోంది. అయితే వారి ఆశలన్నీ కుశాల్ మెండిస్, గుణతిలక మీదే. టీమిండియాపై వీరు చక్కగా ఆడుతున్నారు. మలింగ, పెరీరా, చమీరా రావడంతో బౌలింగ్ దాడిలో పస పెరిగే అవకాశాలున్నాయి. ఈ సిరీస్ ముందే ఆతిథ్య జట్టుపై జింబాబ్వే 3-2తో సిరీస్ గెలవడం లంకేయులను ఇంకా వెంటాడుతోంది.

శ్రీలంకపై భారత్ తిరుగులేని రికార్డు

గత కొన్ని సంవత్సరాలుగా చూస్తే శ్రీలంకపై భారత్ తిరుగులేని రికార్డును కలిగి ఉంది. ధోని సారథిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత లంకతో జరిగిన మూడు వన్డే సిరీస్ లను భారత్ సొంతం చేసుకుంది.. ప్రస్తుత విరాట్ సేన కూడా అదే పున రావృతం చేసేందుకు తీవ్ర కసరత్తులు చేస్తోంది. ఇదిలా ఉంచితే ఇరు జట్ల మధ్య 1985 నుంచి చూస్తే 26 ద్వైపాక్షిక వన్డేలు జరిగాయి. అందులో భారత్ 13 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, లంకేయులు 10 వన్డేలు గెలిచారు. మూడు మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు. చివరిసారి 2012లో భారత్-శ్రీలంక జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరిగింది. శ్రీలంకలో జరిగిన ఆ సిరీస్ ను భారత్ 4-1 తో సొంతం చేసుకుంది. ఈసారి కూడా భారత్ వన్డే సిరీస్ ను 'భారీ' తేడాతో గెలవాలనే యోచనలో ఉంది. శ్రీలంక అనుభవలేమిని తమకు వరంగా మార్చుకుని సిరీస్‌ను వైట్‌వాష్ చేయాలనే భావనలో కోహ్లీ అండ్ గ్యాంగ్ ఉంది. ఆదివారం రాంగిరి దంబుల్లా ఇంటర్నేషనల్ స్టేడియంలో తొలి వన్డే జరుగనుంది. మధ్యాహ్నం గం.2.30 ని.లకు మ్యాచ్ ఆరంభం కానుంది.

మరో మైలురాయికి చేరువలో ధోని



భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని అరుదైన మైలురాయిని చేరుకోబోతున్నాడు. కేవలం కొంతమందికి మాత్రమే సాధ్యమయ్యే మూడొందల వన్డే మార్కును ధోని సొంతం చేసుకునేందుకు నాలుగు మ్యాచ్‌ల దూరంలో నిలిచాడు. శ్రీలంకతో ఐదు వన్డేల సిరీస్ ఆడబోతున్న ధోని ఆ రికార్డును సొంతం చేసుకోబోతున్నాడు. అంతకుముందు భారత మాజీ క్రికెటర్లు మొహ్మద్ అజహరుద్దీన్, సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ, రాహుల్ ద్రవిడ్, యువరాజ్ సింగ్ లు మాత్రమే మూడొందల మార్కును చేరిన భారత క్రికెటర్లు. ఓవరాల్‌గా ఈ ఘనత సాధించిన వారు 19 మంది ఉన్నారు. గత నెల్లో యువరాజ్ ఆ ఘనతను చేరుకున్న సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో యువరాజ్ ఆ ఫీట్‌ను సాధించాడు. ఇప్పటివరకూ 296 వన్డేల్లో 9496 పరుగులు సాధించాడు ధోని. అతని వన్డే యావరేజ్ 51.32గా ఉంది. ఇదిలా ఉంచితే వన్డే ఫార్మాట్‌లో ధోని 97 స్టంపింగ్‌లు చేశాడు. స్టంపింగ్ స్పెషలిస్టుగా పేరున్న ధోని.. వంద స్టంపింగ్‌ల మార్కును కూడా చేరుకునేందుకు కూడా దగ్గరలో ఉన్నాడు. ఆదివారం నుంచి శ్రీలం కతో వన్డే సిరీస్ ఆరంభం కానుంది.

గావస్కర్ గెస్...

శ్రీలంకతో వన్డే సిరీస్‌ను టీమిండియా 4-1తో కైవసం చేసుకుంటుందని క్రికెట్ దిగ్గజం సునిల్ గావస్కర్ ధీమా వ్యక్తం చేశారు. కోహ్లీసేన ఇంటా.. బయటా అద్భుతంగా ఆడుతోందని అన్నారు. తెలుపు కన్నా ఎరుపు రంగు బంతి మరింత స్వింగ్ అవుతుందన్నారు. ఆతిథ్య జట్టుకు తెలుపు బంతి సులభంగా ఉంటుందని అన్నారు. టెస్టుల్లో విఫలమైన శ్రీలంక ఆటగాడు ఉపుల్ తరంగా వన్డేల్లో బాగా ఆడే అవకాశం ఉందన్నారు. ఉపుల్ తరంగా వన్డేల్లో మంచి ఆటగాడు. లంకేయులు వన్డేల్లో పుంజుకోవచ్చు. ఓపెనర్లు బాగా ఆడితే వారికి శుభారంభాలు లభిస్తాయి. శ్రీలంక తరంగా, దినేశ్ చండిమాల్, కుశాల్ మెండిస్‌తో బ్యాటింగ్ పరంగా బాగుంది. బౌలింగ్ మాత్రం ఇంకా బలహీనంగానే ఉంది అని గావస్కర్ అన్నారు. దక్షిణాఫ్రికాలో ముక్కోణపు సిరీస్‌లో భారత్-ఏ సారథిగా రాణించిన మనీశ్ పాండే టీమిండియా తరఫున ఆడేందుకు అర్హుడని పేర్కొన్నారు.



లక్నోలో గెలిచిన తెలుగు టైటాన్స్



లక్నో : తెలుగు టైటాన్స్ జయభేరి మోగించింది. ప్రో కబడ్డీ ఐదో సీజన్‌లో ఎట్టకేలకు రెండో విజయం సాధించింది. టోర్నీ ఆరంభంలో తొలి మ్యాచ్ గెలిచిన టైటాన్స్ ఏడు ఓటములతో ఢీలా పడింది. గెలిచే అవకాశమున్న ప్రతి మ్యాచ్‌ను డిఫెండర్లు పొరపాట్లు చేయడంతో ఓటముల పరంపర కొనసాగింది. కానీ అదే డిఫెండర్లు తొమ్మిదో మ్యాచ్‌లో కసిగా ఆడి విజయంలో కీలకంగా నిలిచారు.

రాణించిన రాహుల్

లఖ్‌నవూ వేదికగా జరిగిన ఇంటర్‌జోన్ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 37-32 తేడాతో యూ ముంబాను ఓడించింది. రైడ్ మెషిన్ రాహుల్ చౌదరి 13 రైడ్ పాయింట్లతో ముంబాను వణికించాడు. రెండుసార్లు సూపర్ రైడ్స్ చేశాడు. ఇక డిఫెండర్ సోంబిర్ 7 ప్రయత్నాల్లో 8 ట్యాకిల్ పాయింట్లు సాధించాడు. అందులో ఒక సూపర్ ట్యాకిల్ కూడా ఉంది. తొలి అర్ధభాగంలో మెరుగ్గా ఆడటంతో టైటాన్స్ 19-15తో నిలిచింది. ఆ తర్వాత 27-18తో పూర్తి ఆధిక్యంలో నిలిచింది. ఈ దశలో టైటాన్స్ సారథి రాహుల్ అనవసరంగా డూఆర్‌డై రైడ్‌కు పోయి చిక్కడంతో ముంబా చెలరేగింది. 27-27తో స్కోరు సమం చేసింది. టైటాన్స్ ఆలౌట్ ప్రమాదంలో చిక్కుకున్నా డిఫెండర్లు, రైడర్లు తెలివిగా ఆడటంతో 37-32తో విజయం లభించింది.

యూపీ యోధా ఓటమి

సొంత వేదికలో యూపీ యోధాను 36-29 తేడాతో హరియాణా స్టీలర్స్ ఓడించింది. ఇంటర్‌జోన్‌లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్ చివరి నిమిషం వరకు హోరాహోరీగా సాగింది. అటు రైడింగ్.. ఇటు ట్యాకిల్స్‌లో నువ్వానేనా అన్నట్టు తలపడ్డారు. హరియాణాలో వికాస్ 9 రైడ్, సురేందర్ నాడా 7 ట్యాకిల్ పాయింట్లు సాధించారు. యూపీలో రిషాంక్ దేవడిగా 6 రైడ్ పాయింట్లు చేశాడు.



ప్రపంచస్థాయి పోలీసు క్రీడల్లో తెలుగు వెలుగు

- విజయవాడ కానిస్టేబుల్‌కు 8 పతకాలు
- విజయవాడ సీపీ అభినందనలు

విజయవాడ, మేజర్‌న్యూస్ : అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లో ఈ నెల 6 నుంచి 17 వరకు జరిగిన ప్రపంచ స్థాయి పోలీసు క్రీడలు-2017లో విజయవాడ హెడ్ కానిస్టేబుల్ మోతుకూరి తులసీ చెతన్య (హెచ్‌సీ 2410) సత్తాచాటారు. ఈత పోటీల్లో ఒక బంగారు పతకం, 6 వెండి పతకాలు, ఓ కాంస్య పతకం సాధించి అంతర్జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు విజయవాడ పోలీస్‌శాఖ గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడింపచేశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన చెతన్యను విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ అభినందించారు. లాస్‌ఏంజెల్స్‌లో జరిగిన ఈ పోటీల్లో 76 దేశాల నుంచి దాదాపు 10 వేల మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో తులసీచెతన్య మొత్తం 8 పతకాలు సాధించారు. శనివారం విజయవాడ చేరుకున్న తులసీ చెతన్యకు విజయవాడ పోలీసు యంత్రాంగం గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికింది. 2012లో విజయవాడ పోలీస్‌శాఖలో తులసీ చెతన్య కానిస్టేబుల్‌గా చేరారు. ఆయన తండ్రి రామకృష్ణారావు విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో స్పెషల్‌బ్రాంచి హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పతకాలు సాధించిన తులసీ చెతన్యను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. విజయవాడ పోలీస్‌శాఖతో పాటు రాష్ట్ర పోలీసుశాఖ గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింపచేసేలా ఈత పోటీల్లో పతకాలు సాధించిన తులసీ చెతన్యను విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ ప్రత్యేకంగా అభినందించారు. మున్ముందు ఇదే స్ఫూర్తిని ప్రదర్శించి మరిన్ని పతకాలు సాధించి నగరానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.

ద్రవిడ్ స్థానంలో ఆసీస్ కోచ్

న్యూఢిల్లీ : రాబోయే ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ కోచ్ జాసన్ గిలెస్పీనా? ఐతే కావొచ్చని సమాచారం. అండర్-19, భారత్-ఏ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ బీసీసీఐతో రెండేళ్ల కాంట్రాక్టు కుదుర్చుకోవడంతో ఢిల్లీ కోచ్ పదవి ఖాళీ అయింది. దీంతో అతడి స్థానంలో అనుభవజ్ఞుడైన గిలెస్పీని తీసుకోవాలని డెవిల్స్ యాజమాన్యం భావిస్తోంది. అతడితో చర్చలు జరుపుతోంది. ప్రస్తుతం గిలెస్పీ బిగ్‌బాష్ లీగ్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. ఇంగ్లిష్ కౌంటీ యార్క్‌షైర్ కూడా కోచ్‌గా పని చేయాలని డిమాండ్ చేస్తోంది. అతడి శిక్షణలోనే ఆ జట్టు వరుసగా రెండుసార్లు కౌంటీ ఛాంపియన్‌షిప్ టైటిళ్లు సాధించింది. ఈ నేపథ్యంలో గిలెస్పీ అనుభవం తమ జట్టుకు లాభిస్తుందని ఢిల్లీ డేర్ డెవిల్స్ భావిస్తోంది. అతనితో చర్చలు జరుపుతున్నట్టు సూచనప్రాయంగా వెల్లడించింది. ఈ కంగారూ దిగ్గజం 2011లో కింగ్స్ ఎలెవన్ బౌలింగ్ కోచ్‌గా పనిచేశాడు.

హెచ్‌సీఏపై అజహరుద్దీన్ గుస్సా



హైదరాబాద్ : జస్టిస్ ఆర్‌ఎం లోధా కమిటీ సిఫార్సుల్ని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) పాటించడం లేదని మాజీ క్రికెటర్ అజహరుద్దీన్ ఆరోపించారు. సంఘం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని నిబంధనలు సక్రమంగా పాటించడం లేదని విమర్శించారు. జనవరిలో నిర్వహించిన హెచ్‌సీఏ ఎన్నికలప్పుడు అధ్యక్ష పదవికి అజహర్ వేసిన నామినేషన్ తిరస్కరించిన సంగతి తెలిసిందే. అర్హత కలిగిన క్రికెటర్లను మొయినుద్దౌలా క్రికెట్ టోర్నీకి ఎంపిక చేయలేదని అజహర్ ఆరోపించారు. ఇప్పటికే ఎంపిక చేసిన రెండు జట్లలో రెండు రోజుల లీగుల్లో త్రిశతకాలు, ఐదు వికెట్లు తీసిన ఆటగాళ్లను ఎంపిక చేయకపోవడం అన్యాయమన్నారు. లోధా కమిటీ ప్రకారం క్రికెటర్లను ఎంపిక చేసే అధికారం హెచ్‌సీఏ సెలక్టర్లకు లేదన్నారు. నిబంధనల ప్రకారం వారు 25 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి ఉండాలన్నా రు. ఈ విషయం చెప్పాలనే మీడియా సమావేశం ఏర్పాటు చేశానన్నారు. ఐతే అజహర్ వ్యాఖ్యలను హెచ్‌సీఏ అధ్యక్షుడు జి.వివేకానంద్ ఖండించారు. లోధా సిఫార్సులు అమలు చేసేందుకు అధికారులు ఉన్నారని నిబంధనలు పాటించకుంటే కోర్టుకు వెళ్లొచ్చని సూచించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-